అనుదినం... జనస్వరం
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 30-03-2023

సంపుటి : 9 | సంచిక : 88 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు | వెల : 6.50



హిందువులంటే

అదానీ-అంబానీలేనా?

బీజేపీకి పేదలు కనిపించరా... !

1 శాతం సంపన్నుల వద్దే 40 శాతం సంపద. అదానీ ఆస్తులు రూ.50 వేల కోట్ల నుంచి రూ.10 లక్షల కోట్లకు ఎలా పెరిగాయి.. విచారణకు ఎందుకు భయపడుతున్నారు?. తెలంగాణలో బీజేపీ కుట్రలను వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులు తిప్పికొట్టాలి. మతతత్వ, కార్పొ రేట్ అనుకూల విధానాలను ఎండగట్టాలి. దేశానికి దారి చూపే యాత్ర ఇది

- జనచైతన్య యాత్ర ముగింపు సభలో ప్రకాశ్ కరత్

CPIM జన చైతన్య యాత్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హిందువులంటే అదానీ, అంబానీలేనా?అని బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్ ప్రశ్నించారు. వారి సంక్షేమం కోసమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు. హిందువుల్లో భాగమైన పేదలు, ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలు బీజేపీకి కనిపించరా?అని అడిగారు. నిరుద్యోగం, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పేదలు సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు కల్పిస్తూ సామాన్యులపై భారాలు మోపుతున్నదని చెప్పారు. ప్రజల మధ్య మతచిచ్చును రెచ్చగొడుతున్నదని అన్నారు. మతతత్వం, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ, ఈ అదానీ, అంబానీ ప్రభుత్వాన్ని కూల్చాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ ప్రమాదం పట్ల ప్రజలను మేల్కొల్పేందుకు చేపట్టిన ఈ యాత్ర దేశానికే దారి చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న వరంగల్‌లో ప్రారంభమైన జనచైతన్య యాత్ర ముగింపు సభ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బుధవారం జరిగింది. వేలాది మంది ప్రజలు హాజరై ఈ సభను విజయవంతం చేశారు.

ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశ్‌కరత్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక అనేక ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని చెప్పారు. కానీ బీజేపీ ప్రభుత్వం హిందూత్వ పేరుతో మతతత్వాన్ని రెచ్చగొడుతూ, కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తున్నదని విమర్శించారు. తొమ్మిదేండ్లలో ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి దేశాన్ని లూటీ చేసిందన్నారు. గతంలో టాటా, బిర్లా ప్రభుత్వం అనే వాళ్లమనీ, ఇప్పుడు అదానీ, అంబానీ ప్రభుత్వంగా మారిపోయిందని చెప్పారు. దేశంలోని సహజ వనరులను కేంద్రం అదానీ, అంబానీలకే కట్టబెడుతున్నదని విమర్శించారు. అదానీ అక్రమ సంపాదనపై సమాధానం చెప్పలేక పార్లమెంట్‌ను పదేపదే వాయిదా వేస్తున్నారని వివరించారు. 2014లో అదానీ ఆస్తులు రూ.50 వేల కోట్లుండేవనీ, మోడీ ప్రధాని అయ్యాక ఇప్పుడు రూ.10.3 లక్షల కోట్లకు పెరిగాయని చెప్పారు. ఇంత తక్కువ కాలంలో అంత సంపద ఎలా పెరిగిందని ప్రశ్నించారు. 2014లో అదానీ ప్రపంచ కుబేరుల్లో 609వ స్థానంలో ఉంటే ఇప్పుడు రెండో స్థానానికి ఎలా చేరుకున్నారని అడిగారు. మోడీ అండగా ఉండడం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ఈ అక్రమ సంపాదనపై దర్యాప్తు సంస్థలు పట్టించుకోవడం లేదనీ, పార్లమెంటులో చర్చకు కేంద్రం అంగీకరించడం లేదని చెప్పారు. దేశంలో అసమానతలు పెరుగుతు న్నాయని అన్నారు. ఒక శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద కేంద్రీకృతమై ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం మోడీ ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. ఉద్యోగాలు కల్పించడం లేదనీ, కార్మికులకు కనీస వేతనాలివ్వడం లేదనీ, అందరికీ విద్యావైద్యం కల్పించడం లేదని చెప్పారు. కానీ కార్పొరేట్లకు మాత్రం అనేక రాయితీలు కల్పిస్తున్నదని

...5లో



ప్రతిపక్ష ముక్త భారత్‌ను మోడీ కోరుకుంటున్నారని విమర్శించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని అన్నారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ఈడీ, సీబీఐ దాడులు చేస్తూ కేసులు బనాయిస్తున్నదని చెప్పారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ నేత కవితను విచారిస్తున్నారనీ, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాను అరెస్టు చేశారనీ కరత్ వివరించారు.

బీజేపీ హిందువుల మేలు కోరే పార్టీ కాదు

- రాజ్యాంగం స్థానంలో మనుధర్మం అమలుకు కుట్ర : తమ్మినేని

బీజేపీ ఏ మాత్రం హిందువుల మేలు కోరే పార్టీ కాదనీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల వ్యతిరేకమైనదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఆ పార్టీ రిజర్వేషన్లు ఉండొద్దని కోరుకుంటున్నదని విమర్శించారు. ప్రజలపై బీజేపీ రుద్దాలని చూస్తున్న భావజాలం ఎంత నష్టదాయకమో జనచైతన్య యాత్రల ద్వారా ప్రజలకు వివరించామన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రజల ఖాతాల్లో నల్లధనం డబ్బులు వేయటం, 2022 కల్లా అందరికీ ఇండ్లు, రైతుల ఆదాయం రెట్టింపు, పారిశ్రామిక అభివృద్ధి, తదితర హామీలేమయ్యాయని ప్రశ్నించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు ప్రతిపాదించిన మనుధర్మశాస్త్రాన్ని అమలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. కుల వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిన ఈ గడ్డపై మధ్యయుగాల

...5లో

కమ్యూనిస్టులు ఎప్పటికీ పేదల పక్షమే : చాడ



నైజాం సర్కార్ మీద పోరాటం చేసి పేదలకు 10 లక్షల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కమ్యూనిస్టులు ఎప్పటికీ పేదల పక్షపాతమేనని నొక్కి చెప్పారు. యూపీఏ-1 ప్రభుత్వానికి మద్దతిచ్చి ఒత్తిడి పెట్టి మరీ అటవీ హక్కులు, ఉపాధి హామీ, సమాచార హక్కు, తదితర చట్టాలను కమ్యూనిస్టులు సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. బీజేపీపై చేస్తున్న పోరాటంలో టీఆర్ఎస్‌కు మద్దతిచ్చినప్పటికీ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు పల్లె పల్లెకు సీపీఐ పాదయాత్రలను చేపట్టనున్నట్టు తెలిపారు. రానున్న కాలంలో సీపీఐ, సీపీఐ(ఎం) ఐక్యపోరాటాలతో ముందుకుసాగుతాయన్నారు.

కాషాయ పార్టీ ఆటలు సాగవ్ : పోతినేని



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిచిన గడ్డ ఇదనీ, ఇక్కడ బీజేపీ ఆటలు సాగవని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు, వరంగల్ నుంచి బయలు దేరిన యాత్ర బృందం నాయకులు పోతినేని సుదర్శన్ హెచ్చరించారు. ఈ యాత్ర 42 భారీ సభలు, 103 కార్నర్ మీటింగుల ద్వారా ప్రజలతో మమేకమైందని వివరించారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటుతో ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు బీజేపీ పాతరేసిందని విమర్శించారు. రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన కోచ్‌ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఇవ్వలేదన్నారు.

బీజేపీవన్నీ..అబద్ధాలే : ఎస్ వీరయ్య



బీజేపీవన్నీ పచ్చి అబద్ధాలేనని ప్రజలు భావిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆదిలాబాద్ నుంచి బయలు దేరిన యాత్ర బృందం నాయకులు ఎస్ వీరయ్య చెప్పారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ ఎంపీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని తెలిపారు. బండి సంజయ్ మాట్లాడుతున్న తీరు ఆర్ఎస్ఎస్ లక్షణమని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక హక్కులు కాలరాయబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

పేదల గుండెల్లో ఎర్రజెండా పదిలం : జాన్‌వెస్లీ



పేదల గుండెల్లో ఎర్రజెండా పదిలంగానే ఉందని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు, నిజామాబాద్‌నుంచి బయలు దేరిన యాత్ర బృందం నాయకులు జాన్ వెస్లీ చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక న్యాయాన్ని, మహిళల హక్కుల్ని హరించి వేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ ఎవరిని భయపెట్టినా..ఎర్రజెండాను భయపెట్టలేదని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ కాదు కదా..ఏ ఇంజన్లనయినా ఆపే శక్తి ఎర్రజెండాకే ఉందన్నారు.

ఏప్రిల్ 17 నుంచి కరెంటోళ్ల సమ్మె

- పీఆర్సీపై యాజమాన్యంతో చర్చలు విఫలం
- 31న సమ్మె నోటీసు ఇవ్వాలని జేఏసీ నిర్ణయం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


విద్యుత్ ఉద్యోగులు ఏప్రిల్ 17 నుంచి సమ్మె బాట పట్టనున్నారు. ఈ మేరకు ఈనెల 31న యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. వేతన సవరణతో పాటు ఇతర సమస్యల

...5లో

రైల్వే కోచ్,,పసుపు బోర్డు పెట్టే ప్రతిపాదన లేదు

- తెలంగాణకు కేంద్రం మొండిచేయి

వివరాలు 2లో..



కర్నాటక అసెంబ్లీ నగారా



- మే 10న పోలింగ్.. 13న ఓట్ల లెక్కింపు
- షెడ్యూల్‌ను విడుదల చేసిన ఈసీఐ

వివరాలు 5లో..

లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత వేటు ఉపసంహరణ

- నోటిఫికేషన్ విడుదల చేసిన లోక్‌సభ సెక్రెటేరియట్

వివరాలు 5లో..



ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశద్రోహులు కాదు

కేంద్ర న్యాయమంత్రికి 323 మంది సుప్రీం, హైకోర్టు న్యాయవాదుల లేఖ



న్యూఢిల్లీ : ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కొందరు రిటైర్డ్ జడ్జిలను 'దేశ వ్యతిరేకులు'గా అభివర్ణిస్తూ కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు, హైకోర్టులకు చెందిన పలువురు న్యాయవాదులు స్పందించారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి సుప్రీంకోర్టుతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ హైకోర్టుల నుంచి 323 మంది సీనియర్ అడ్వొకేట్లు, లాయర్లు లేఖ రాశారు. ప్రభుత్వాన్ని విమర్శించినంత మాత్రాన దేశానికి వ్యతిరేకమనో, దేశభక్తి లేనివారనో కాదని వివరించారు. కొందరు రిటైర్డ్ జడ్జిలు 'ప్రతిపక్ష పార్టీ పాత్రను పోషించడానికి యత్నిస్తున్నారు' అని ఇటీవల మీడియా కాంక్లేవ్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై అభ్యంతరం తెలుపుతూ న్యాయవాదులు తమ సంతకాలతో కూడిన లేఖను ఆయనకు రాశారు. వీరిలో సీనియర్ న్యాయవాదులైన ఇక్బాల్ చాగ్లే, రాజు రామచంద్రన్, కపిల్ సిబల్, దుశ్యంత్ దవే, చందర్ ఉదయ్ సింగ్, ఇందిరా జైసింగ్,

...5లో

చరిత్ర ఉన్నంతవరకు టీడీపీ ఉంటుంది

సంక్షేమానికి నాంది పలికింది మేమే

- ఆవిర్భావ సభలో చంద్రబాబు
- కాసానికి అభినందన
- బీసీలకు న్యాయం చేసింది టీడీపీనే:జ్ఞానేశ్వర్
- టీడీపీతోనే అభివృద్ధి : అచ్చెన్నాయుడు
- ఘనంగా వేడుకలు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సంక్షేమానికి నాంది పలికిన తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని వ్యాఖ్యానించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని అనాడే యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారని గుర్తు చేశారు. బుధవారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 41వ టీడీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రబాబు మాట్లాడుతూ 41 సంవత్సరాల క్రితంచరిత్రను తిరగరాసిన రోజు

...2లో

చరిత్ర ఉన్నంతవరకు టీడీపీ ఉంటుంది



(మొదటిపేజీ తరువాయి)

మార్చి 29. అధికారం కావాలని ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదు.తెలుగు ప్రజల రుణం తీర్చుకోవాలని పార్టీ పెట్టారు.తెలుగుజాతి కోసం స్థాపించిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుజాతి వసుధైక కుటుంబంగా ఉండటం మనందరి అదృష్టం. మానవత్వమే తన సిద్ధాంతమని ఆనాడు ఎన్టీఆర్ చాటి చెప్పారని వివరించారు. ఎన్టీఆర్ తెచ్చిన పరిపాలనా సంస్కరణలు చరిత్రలో ఎక్కడా లేవు.సంక్షేమానికి నాంది పలికి పార్టీ టీడీపీ. సంస్కరణలకు మారుపేరు ఎన్టీఆర్ అని అన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతి నిర్మాణం చేపట్టాం.అమరావతి రైతులు 33 వేల ఎకాల భూమి స్వచ్ఛందంగా ఇచ్చారు. విభజన కంటే జగన్ వల్ల ఎక్కువ నష్టం జరిగింది.సైకో అనాలా ? దద్దమ్మ అనాలా ? చేతకాని వ్యక్తి అనాలా ? రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పుట్టాడు అనాలో అర్థం కావడం లేదు. ఏపీలో పరిస్థితి చూస్తే బాధేస్తున్నది. 30 ఏండ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లింది. పులివెందులలో తుపాకీ సంస్కృతి వచ్చింది. మొన్న గొడ్డలి..ఇప్పుడు తుపాకీ..గంజాయి. తెలుగుదేశం చారిత్రక అవసరం తెలుగువారందరికి ఉంది. రాష్ట్రంలో తిరుగుబాటు ప్రారంభమైంది. గ్రాడ్యుయేట్స్‌లో తిరుగుబాటుకు మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. మళ్లీ ఏపీలో అధికారంలోకి వస్తాం.రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తెస్తాం.

తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలి. తెలంగాణకు తెలుగుదేశం అవసరం. తెలుగుజాతికి గ్లోబల్ లీడర్స్‌గా తయారుచేయాలన్న సంకల్పం తీసుకుంటున్నా. 2047 నాటికి ప్రపంచం లోనే పవర్‌ఫుల్ కమ్యూనిటీగా తెలుగుజాతి ఉండా లనీ, అందుకోసం కృషిచేయాలనేది నా సంకల్పం. 12 శాతం జనాభా రోజుకు రూ.150 ఆర్జిస్తుండటం బాధగా ఉంది. ఒకశాతం జనాభా 62 శాతం సంపద అనుభవించే పరిస్థితి వచ్చింది. అందరూ కలిసి నిరుపేదలకు అండగా ఉండాలి. ప్రతిఒక్కరూ మరొకరికి సహకరించాలి. పేదలను దత్తత తీసు కోవాలి. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి నాంది పలుకుతాం. సంపద సృష్టించడమే కాదు పేదలకు పంచడం కూడా టీడీపీకి తెలుసు. పేదవాడిని కోటీశ్వరుడిని చేసే బాధ్యత సమాజానిది. అందుకోసం ప్రణాళిక తయారుచేస్తా. ఉక్కు సంకల్పంతో చేసి చూపిస్తాం. జగన్ మాదిరి దొంగలు వస్తే రాష్ట్రానికి ఏం చేస్తారు ? సుపరిపాలనకు నాంది పలికిన పార్టీకి సహకరించాలి. ప్రజలతో పార్టీ నడపాలనేది నా సం కల్పం. మంచివారిని ప్రోత్సహిస్తే సమాజానికి మంచి జరుగుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

బీసీలకు ప్రాధాన్యత:కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్ నడిబొడ్డున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుదేశం తెలంగాణ శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. కేవలం తొమ్మి ది నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది అని అభిప్రాయపడ్డారు. పేదలకు న్యాయం చేసేది టీడీపీనేనని వ్యాఖ్యానించారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది టీడీపీనే అని చెప్పారు. ప్రజలకు వద్దకు పాలన, జన్మభూమి వంటి పథకాలతో సుపరిపాలన అందించినట్టు చెప్పారు. పేదలకు లక్షలాది ఇండ్లు కట్టించిన చరిత్ర టీడీపీది అని గుర్తు చేశారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలన ప్రజల ముంగిటకు తెచ్చిన చరిత్ర ఎన్టీఆర్‌దేనని వ్యాఖ్యా నించారు. కడుపునిండా అన్నంపెట్టేందుకు కిలో రూ. 2 బియ్యం అందుబాటులో తెచ్చారని చెప్పారు. చంద్రబాబు చేసిన అభివృద్ధితోనే నేడు హైదరాబాద్ ప్రపంచపటంలో చేరిందని అభినందించారు.అనాడు నాటిన విత్తనాలు, నేడు ఫలితాలు ఇస్తున్నాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళుతున్నామనీ, గతంలో టీడీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రజల దృష్టికి తీసుకెళుతున్నామని చెప్పారు. విజన్ 2050 ప్రణాళిక రూపొందించాలని కోరా రు. చంద్రబాబు మరసారి సీఎం కావాలని ఆకాంక్షించారు. బీసీలు, యువత, మహిళలు కదలడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలుగుజాతికి పండుగ రోజు:అచ్చెన్నాయుడు

యావత్ తెలుగుజాతికి ఈరోజు పండుగరోజని తెలుగుదేశం ఏపీ అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగింది. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత తెలుగు జాతి చరిత్ర మారింది. పసుపు జెండా అంటే ఆత్మగౌరవమని గుర్తించాలి. ఎన్టీఆర్ వచ్చాక తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చింది. హైదరాబాద్ నగరం విదేశాలతో పోటీ పడటానికి కారణం చంద్రబాబు. ఏపీకి ఒక మూర్ఖుడు ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రుల దురదృష్టకరం. చంద్రబాబును మళ్లీ సీఎం చేయడానికి ఏపీలో ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో జగన్ పిచ్చెక్కి మాట్లాడుతున్నారు. రాష్ట్రం విడిపోయినా తెలుగువారు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు అభిమతని అన్నారు.

కాసానికి అభినందన

తెలంగాణలో పార్టీని వేగంగా ప్రజల్లోకి తీసుకెళుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను చంద్రబాబును అభినందించారు. పార్టీని ఐక్యంగా నడిపించడం శుభపరిణామమని చెప్పారు.

ఎన్టీఆర్‌కు మరణంలేదు....బాలకృష్ణ

టీడీపీని స్థాపించి ఒక రాజకీయ విప్లవం తెచ్చారనీ, అందరిలోనూ చైతన్యం తీసుకువచ్చారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సాహసోపేతమైన పతకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. పేదల ఆకలి తెలిసిన వ్యక్తి ఎన్టీఆర్. ప్రతి తెలుగుబిడ్డ సగర్వంగా తలెత్తుకునేలా చేశారు. ప్రజల భవితకు భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ నవజాతికి మార్గదర్శకం. యువతకు ఆదర్శం. ఎన్టీఆర్‌కు మరణం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, నిమ్మల రామనాయుడు, అర్వింద్‌కుమార్‌గౌడ్, టి.జ్యోత్స్న, కాసాని వీరేశ్, బియ్యని సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా ఏర్పాట్లు

ఆవిర్భావ దినోత్సవం కోసం టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ భారీ ఏర్పాట్లు చేశారు. నగరంలోని ముఖ్యమైన కూడళ్లలో కటౌట్లు కనిపించాయి. ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, జెండాలు, బ్యానర్లూ ఉన్నాయి. వేలాది మంది ఆవిర్భావ సభకు హాజరయ్యారు. తెలంగాణ నుంచేగాక ఏపీ నుంచి కూడా సభకు వచ్చారు. వేదికపైనే దాదాపు రెండు వందల మంది కూర్చున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భారీ వేదికను ఏర్పాటు చేశారు. చంద్రబాబుకు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఘనస్వాగతం పలికారు.

డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం కోసం సొంత జిల్లాల్లో కేటాయించాలి:టీజూడా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2021 బ్యాచ్ కోసం అమలు చేస్తున్న డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం కోసం పీజీలను వారి సొంత జిల్లాలు లేదా చదువుకుంటున్న కాలేజీ సమీపంలో 30 కిలోమీటర్ల లోపు కేటాయించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజూడా) సూచించింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కౌశిక్ కుమార్ పింజరాల, డాక్టర్ ఆర్.కె.అఖిల్ కుమార్ వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీని కలిసి వినతిపత్రం సమర్పించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు కోరిన మేరకు తాము సూచనలు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఆస్పత్రుల కేటాయింపు, కౌన్సిలింగ్ విషయంలో ఆంధ్రప్రదేశ్ మోడల్‌ను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించి వెంటనే ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని కోరారు.

రైల్వే కోచ్, పసుపు బోర్డు పెట్టే ప్రతిపాదన లేదు

- తెలంగాణకు కేంద్రం మొండిచేయి

న్యూఢిల్లీ: తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టే ప్రతిపాదన ఏం లేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. బీఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. సమీప భవిష్యత్తుకు అవసరమైనంత కోచ్ తయారీకి అవసరమైన ఫ్యాక్టరీలు ఇప్పటికే మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు అలాగే పసుపుబోర్డు పెట్టే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ పార్లమెంట్ లో వెల్లడించారు..

సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వైరల్

ప్రముఖుల ఫొటోల మార్ఫింగ్

- 20 మందిపై కేసులు నమోదు
- 8 మందికి నోటీసులు జారీ చేసిన సైబర్‌క్రైమ్ పోలీసులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖులను టార్గెట్ చేసుకుని వారిని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న 20 మందిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మరో 8 మందికి నోటీసులు జారీ చేశారు. బుధవారం సీపీ దక్షు, ఏసీపీ కేవీఎం ప్రసాద్‌తో కలిసి సైబర్ క్రైమ్ డీసీపీ స్నేహా మెహ్రా మీడియాతో వివరాలు వెల్లడించారు. రాజకీయ నాయకులు, సినీ పరిశ్రమలకు చెందిన వారితోపాటు పేరు ప్రతిష్టలు కలిగిన ప్రముఖులను, మహిళలను కించపరిచే విధంగా కొందరు సోషల్‌మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని, మరికొందరు మార్ఫింగ్ చేసిన వీడియోలను పోస్టు చేస్తున్నారని చెప్పారు. టీఆర్‌పీ రేట్లను పెంచుకోవడంతోపాటు వ్యూస్ పెంచుకునే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రూపుల్లో వచ్చిన వీడియోలు, కథనాల్లో వాస్తవాలను పరిశీలించుకోకుండానే గ్రూప్ సభ్యులు వాటిని ఇతరులకు షేర్ చేస్తున్నారని, లైక్ కొడుతున్నారని తెలిపారు. కొన్ని యూట్యూబ్ చానళ్లు, మరికొన్ని టీవీ చానళ్లు సైతం సెలబ్రెటీల వీడియోలను మార్ఫింగ్ చేస్తున్నాయని చెప్పారు. ఫొటో, వీడియోల మార్ఫింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, వాట్సాప్, యూట్యూబ్, టీవీ చానళ్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్టు తెలిపారు.

మహిళలను కించపరిచేలా ప్రచారం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు 20 మందిపై కేసులు నమోదు చేయగా, మరో 8 మందికి 41 (ఏ) నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు.

విద్యార్థులకు పిఎన్‌బి మద్దతు



హైదరాబాద్: కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్)లో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) హైదరాబాద్ సర్కిల్ ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు మద్దతును అందిం చింది. నగరంలోని అమీర్‌పేట్ ధరమ్ కరన్ రోడ్‌లోని ప్రభుత్వ పాఠ శాలలోని 500 పైగా విద్యార్థినీ, విద్యా ర్థులకు 1600 నోట్ బుక్‌లను అందించారు. కార్యక్రమంలో పిఎన్‌బి సర్కిల్ హెడ్ ఎన్‌విఎస్‌పి రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి యూనియన్ బ్యాంక్ సాయం



హైదరాబాద్: మియాపూర్‌లోని ఆశ్రేయా వృద్ధాశ్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాయం చేసింది. హైదరాబాద్ జిల్లా మహిళా మండళ్ల సమాఖ్య నిర్వహిస్తున్న ఈ ఆశ్రమానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్‌ఆర్)లో భాగంగా యుబిఐ రీజినల్ ఆఫీసు 6 డైనింగ్ టేబుళ్లు, 40 కుర్చీలు, 10 ఫ్యాన్లు, ఒక పెద్ద స్టవ్‌ను సమకూర్చింది. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ రీజినల్ హెడ్ కె దుండేశ్వర రావు, ఆశ్రేయా ఓల్డేజ్ హోమ్ ప్రెసిడెంట్ సుశీల రెడ్డి, జనరల్ సెక్రటరీ షాహీన్ అఫ్రోజ్ పాల్గొన్నారు.



బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) కూకట్‌పల్లిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సిబ్బంది, కక్షిదారుల కోసం నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో బిఒఎం సివిఐ అమిత్ శ్రీవాస్తవా, జిఎం సూర్యకాంత్ సావంత్, జోనల్ మేనేజర్ ఆర్ జగన్మోహన్, సబ్ రిజిస్ట్రార్ సంధ్యా రాణి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

రూ. 6 కోట్లు స్వాహా చేసి పరారైన మోసగాడు అరెస్టు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పదేండ్ల క్రితం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి పరారైన మోసగాడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేశారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన వి. చెన్నయ్య పదేండ్ల క్రితం వరంగల్ జిల్లాలో కొందరు పాస్టర్ల సహకారంతో ట్రస్టును తెరిచాడు. అందులో పదిన్నర వేల రూపాయలు కట్టి సభ్యులైన వారికి నెలకు రెండున్నర వేల రూపాయల చొప్పున పెన్షన్‌ను చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. ఆ విధంగా వరంగల్‌తో పాటు హైదరాబాద్‌లోని ఘట్కేసర్, ఉప్పల్, మొయినాబాద్‌తో పాటు మొత్తం 14 పోలీసు స్టేషన్ల పరిధులలో అమాయక ప్రజల నుంచి రూ. 6 కోట్లను సేకరించాడు. తర్వాత సభ్యులకు పెన్షన్ చెల్లించకపోవడంతో 2012లో పోలీసులు చెన్నయ్యను అరెస్టు చేశారు. తర్వాత బెయిల్‌పై విడుదలైన చెన్నయ్య అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన సీఐడీకి చెందిన సంపత్ ఆధ్వర్యంలోని ప్రత్యేక టీం చెన్నయ్యను అరెస్టు చేశారు. ఈ కేసును దర్యాప్తు జరిపిన అధికారులను సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్ అభినందించారు.

నేడే సీతారాముల కల్యాణం

వేడుకకు సిద్ధమైన భద్రాచలం

- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- రెండు రాష్ట్రాల గవర్నర్ల రాక



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం సీతారామచంద్రస్వామి కల్యాణానికి ముస్తాబయింది. మిథుల ప్రాంగణంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల పరిణయ వేడుక జరగనుంది. ఈ అపురూప సన్నివేశం వీక్షించడానికి దేశనలుమూలల నుంచి లక్షలాది మంది సందర్శకులు భద్రాద్రికి చేరుకుంటున్నారు. దీని కోసం కల్యాణం జరిగే ప్రాంగణంలో ప్రతి సెక్టార్‌లో ఎల్‌ఈడీలు ఏర్పాటు చేశారు. సేవలు పర్యవేక్షణకు ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక అధికారులను కేటాయించారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా, కరోనా నేపథ్యంలో మూడేండ్లుగా భక్తులకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు భక్తుల సమక్షంలో వేడుక నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తిరు కళ్యాణ మహోత్సవం, పుష్కర పట్టాభిషేకానికి నిధుల కొరత లేకుండా ఉండేందుకు సీఎం ప్రత్యేక నిధి నుంచి సీఎం కేసీఆర్ రూ.కోటి విడుదల చేశారు. సందర్శలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సీఎంఓ కార్యాలయం నుంచి అధికారులను ఆదేశించారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో సేవలు

రామయ్య కల్యాణానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వివిధ శాఖలు సమన్వయంతో సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పోలీసు అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే ప్రథమ చికిత్స నిర్వహించి ఆదుకునేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటుచేసింది. తాగునీటి కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద చలివేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులు తలంబ్రాల కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రధాన కూడళ్ళ వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగానే భక్తులకి ప్యాకెట్లను అందించేందుకు సిద్ధమయ్యారు. ఏదేని అత్యవసర సేవలకు భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో 08743-232444 కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు.

ఉత్సవాలకు ప్రముఖుల రాక

రామయ్య కల్యాణం, పట్టాభిషేక ఉత్సవాలకు తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందరరాజన్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు ఎంపీలు మాలోత్ కవిత, నామా నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తదితర ప్రముఖులు రానున్నారు. శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమర్పించనున్నారు. ప్రముఖులకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు రానున్న నేపథ్యంలో దానికి అనుగుణంగానే అధికారులు ఏర్పాట్లు చేశారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై భగ్గుమన్న కేయూ విద్యార్థి సంఘాలు

- విద్యార్థి నిరుద్యోగుల భరోసాకై జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా
- లైబ్రరీ నుంచి కేయూ రెండో గేట్ వరకు భారీ ర్యాలీ
- వీసీ భవనం ముట్టడికి యత్నం
- వీసీ దిష్టిబొమ్మ దహనానికి యత్నం.. అడ్డుకున్న పోలీసులు
- పలువురు నాయకుల అరెస్టు



నవతెలంగాణ-హసన్‌పర్తి

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై విద్యార్థి, నిరుద్యోగ లోకం భగ్గుమన్నది. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి నిరుద్యోగుల భరోసాకై బుధవారం కేయూలో మహాధర్నా నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన విద్యార్థులతో కేయూ లైబ్రరీ నుంచి రెండో గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి వీసీ భవనం చేరుకొని ధర్నా చేశారు. వీసీ బయటకు రావాలంటూ నినాదాలు చేశారు. వీసీ స్పందించకపోవడంతో విద్యార్థులు భవనం లోపలికి చొచ్చుకొనిపోయేందుకు యత్నించారు. విద్యార్థులు ఆగ్రహంతో భవనం కిటికీ అద్దాలు, పూల కుండీలను ధ్వంసం చేశారు. ఇద్దరు విద్యార్థులు భవనంపైకి ఎక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న కేయూ పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని విద్యార్థులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభకు కేయూ వీసీ అనుమతిస్తానని చెప్పి తీరా ఇవ్వకపోవడంతో విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు భారీ సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకొని 12 మంది విద్యార్థి జేఏసీ నాయకులతో పాటు విద్యార్థులను బలవంతంగా అదుపులోకి తీసుకొని ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సభకు అనుమతి ఇస్తానని మాటతప్పిన వీసీ తాటికొండ రమేష్ తీరును నాయకులు తీవ్రంగా ఖండించారు. 30లక్షల మంది విద్యార్థి నిరుద్యోగుల భరోసాకై సంఘర్షణ సభను ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుతంగా నిర్వహించుకుంటామంటే నిర్బంధాలకు గురిచేయడం దుర్మార్గమని విద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాల నియామకాలపై నమ్మకం కలగాలంటే టీఎస్‌పీఎస్సీ కమిటీని రద్దు చేసి, చైర్మెన్, సభ్యులను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కోరారు. నిరుద్యోగులకు ఉచిత మెటీరియల్, శిక్షణ, భోజన వసతి కల్పించాలన్నారు. 30లక్షల నిరుద్యోగులకు ఒక్కో నిరుద్యోగికి రూ.50వేలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ వ్యవస్థ మీద నమ్మకంతో హైకోర్టును ఆశ్రయించి అనుమతి పొంది సభ నిర్వహించి తీరుతామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కేయూ జేఏసీ చైర్మెన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్ ఖన్నా, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ రాజు నాయక్, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి మొగిలి వెంకట్ రెడ్డి, బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి బొట్ల మనోహర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు రాకేష్ కృష్ణన్, బీసీ విద్యార్థి సంఘం కె.యూ ఇంచార్జి అరెగంటి నాగరాజు, పీడీఎస్‌యూ కేయూ ఇన్‌చార్జి కామగోని శ్రవణ్ కుమార్, బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి కళ్లెపెల్లి ప్రశాంత్, జాక్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి 25మంది కూలీలకు అస్వస్థత

- ముగ్గురి పరిస్థితి విషమం



నవతెలంగాణ - వెంకటాపురం

కలుషిత నీరు తాగి 25మంది కూలీలు అస్వస్థతకు గురవ్వగా, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు, గొల్లగూడెం గ్రామాల్లో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పెడు, గొల్లగూడెం గ్రామాలకు చెందిన 25మంది కూలీలు సమీపంలో ఉన్న శాంతమూర్తికి చెందిన మిర్చి తోట వద్దకు పనికి వెళ్లారు. భోజన సమయంలో సమీపంలోని మరో రైతు పొలం వద్దకు వెళ్లి నీరు సేకరించి తాగారు. దాంతో పలువురు వాంతులు చేసుకోవడంతోపాటు అస్వస్థతకు గురయ్యారు. మిగిలిన రైతులు ఆరా తీయగా డ్రిప్ పైపులను శుభ్రం చేసేందుకు పాస్ఫరిక్ యాసిడ్ అనే రసాయనమందు ఉపయోగించారని, ఆపైపుల గుండానే నీరు వదిలినట్టు తేలింది. అదే నీటిని కూలీలు తాగడంతో అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కళ్లు తిరగడం వంటి లక్షణాలు రావడంతో భయాందోళనకు గురైన 25 మంది కూలీలు దొరికిన వాహనాల్లో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు. వారికి వైద్యులు వెంటనే చికిత్స అందించారు. ఇందులో ఎం. రమణ, కె. రమణతోపాటు మరొకరికి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వారిని మెరుగైన వైద్యం కోసం ములుగు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు కుటుంబాన్ని.. పరామర్శించిన తమ్మినేని



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు కుటుంబాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శించారు. బుధవారం ఆయన సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో జయరాజు, ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. జయరాజు కుమారుడు ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న తమ్మినేని అదే రోజు జయరాజుకు ఫోన్ చేసి ఓదార్చారు. జన చైతన్య యాత్రలో ఉన్న తమ్మినేని హైదరాబాద్‌లో జరిగిన ముగింపు సభ అనంతరం నేరుగా సంగారెడ్డికి వచ్చారు. ప్రశాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. జయరాజు కుమారుడు అకాల మరణం కుటుంబానికి తీరని లోటన్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. జయరాజును పరామర్శించిన వారిలో తమ్మినేని వీరభద్రంతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, టి. జ్యోతి, టి.సాగర్, మల్లు లక్ష్మీ అబ్బాస్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాంబాబు, సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, ఎ.మాణిక్, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి ఉన్నారు.

దేశంలో అంబానీ, అదానీ ఆదాయం పెంచిన బీజేపీ

- రాష్ట్రంలో రైతుల ఆదాయం పెంచిన సీఎం కేసీఆర్
- దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ ను బలపర్చాలి
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు




నవతెలంగాణ-నంగునూరు

బీజేపీ అంబానీ, అదానీ ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తే, సీఎం కేసీఆర్ రైతుల ఆదాయం పెంచుతున్నారని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మోడీ నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ప్రతి అకౌంట్‌లో వేస్తామని చెప్పారని ఆరోపించారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం బీజేపీ చేస్తుందన్నారు. కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచితే.. బీజేపీ వాళ్లు పేదల వద్ద పన్నులు గుంజి అదానీకి పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ బావుల వద్ద మీటర్లు పెట్టాలంటే తాము పెట్టమని సీఎం తెగేసి చెప్పారని గుర్తు చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని దేశ వ్యాప్తంగా బలపరచడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ గులాబీ జెండా నంగునూరు నుండే ప్రారంభించారని, ఈ మండలం నుంచి కేసీఆర్ సైకిల్ తొక్కారని, ఇక్కడి ప్రజల దీవెనలతో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. కాంగ్రెస్, తెలుగుదేశం పాలనలో లంచాలు ఇస్తేనే ట్రాన్స్‌ఫార్మర్లు బిగించేవారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. నీళ్లగోస లేకుండా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇస్తున్నామన్నారు. కాళేశ్వరం ద్వారా 18 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నామని తెలిపారు.

ఇంకెంత మందికి 'లీక్' ?

ముగ్గురు నిందితుల ఐదు రోజుల కస్టడీ

- ముగ్గురితోపాటు గ్రూప్-1 అభ్యర్థులను ప్రశ్నించిన అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బుధవారం ముగ్గురు నిందితులతోపాటు గ్రూప్-1 అభ్యర్థుల వివరాలను సిట్ సేకరించింది. నాంపల్లి కోర్టు ముగ్గురు నిందితులకు ఐదురోజుల పోలీస్ కస్టడీకి అనుమతివ్వడంతో షమీమ్, సురేష్, రమేశ్‌ను సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ముగ్గురు నిందితుల్లో ఇద్దరు టీఎస్‌పీఎస్సీ ఉద్యోగులు కావడంతో వీరి పాత్ర కీలకంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. మొదటి రోజు విచారణలో భాగంగా పేపర్ లీకేజ్ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ప్రవీణ్, రాజశేఖర్, డాక్యానాయక్, రేణుకతో వీరికి ఉన్న సంబంధాలపై ఆరా తీసినట్టు తెలిసింది. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో షమీమ్‌కు 126 మార్కులు రాగా, రమేశ్‌కు 122, సురేశ్‌కు 100కుపైగా మార్కులు వచ్చిన విషయం తెలిసిందే. రాజశేఖర్, ప్రవీణ్ నుంచి ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాన్ని తీసుకున్న ముగ్గురు నిందితులు ఇంకెవరికైనా ఇచ్చారా అనే కోణంలో విచారించినట్టు తెలిసింది. ముగ్గురు నిందితులను వేర్వేరుగా ప్రశ్నించిన అధికారులు కీలక సమాచారం రాబట్టినట్టు తెలుస్తోంది.

టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి వెళ్లారా...

గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 100 కంటే అధిక మార్కులు సాధించిన అభ్యర్థుల లిస్ట్ తయారు చేసిన సిట్ అధికారులు వారికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం దాదాపు 40 మంది అభ్యర్థులు సిట్ కార్యాలయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దాదాపు 20 అంశాలతో కూడిన ప్రశ్నలపై వారి నుంచి సమాధానాలు సేకరించినట్టు తెలిసింది. మరింత లోతుగా విచారించిన అధికారులు మొత్తం విచారణను రికార్డు చేశారు. కొన్ని పత్రాలను సైతం నింపించినట్టు తెలుస్తోంది. టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి వెళ్లారా, వెళ్తే ఎన్నిసార్లు వెళ్లారు, ఎప్పుడు వెళ్లారు, ఎవరిని కలిశారు, ఎందుకు కలిశారు.. అనే కోణంలో దర్యాప్తు కొనసాగినట్టు తెలుస్తోంది. వీరిని ప్రశ్నించిన అధికారులు టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలోని ఎంట్రీ రిజిస్టర్‌ను పరిశీలించినట్టు సమాచారం.

84మందిని ప్రశ్నించిన అధికారులు

సిట్ అధికారులు 9మంది నిందితులతోపాటు మరో ఆరుగురిని ఇప్పటి వరకు విచారించారు. అంతేకాకుండా గ్రూప్ ప్రిలిమ్స్ రాసిన మరో 84 మందిని ప్రశ్నించిన అధికారులు వారి నుంచి పూర్తి వివరాలు సేకరించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఏఈ ప్రశ్నాపత్రం దాదాపు 12మందికి, గ్రూప్-1ప్రిలిమ్స్ పేపర్ ప్రవీణ్‌తోపాటు రాజశేఖర్, షమీమ్, రమేష్, సురేశ్ ఐదుగురికి చేరినట్టు సిట్ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. కస్టడీకి తీసుకున్న ముగ్గురు నిందితులను నాలుగు రోజులపాటు విచారిస్తే మరింత సమాచారం వస్తుందని ఓ సీనియర్ పోలీస్ అధికారి అభిప్రాయపడ్డారు.

'ఆరోగ్య మహిళ'కు విశేష ఆదరణ

- మూడు మంగళవారాల్లో 19 వేల మందికిపైగా స్క్రీనింగ్
- ఈ నెల 28న రికార్డు స్థాయిలో 7,965 మందికి పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు అమలు చేస్తున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి మంగళవారం మహిళలకు మాత్రమే వైద్య పరీక్షలు జరిపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 100 'ఉమెన్ స్పెషల్ క్లినిక్స్'ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. మూడు మంగళవారాల్లో మొత్తం 19వేల మందికిపైగా మహిళలకు వైద్య పరీక్షలు జరిగాయి. 'మహిళ ఆరోగ్యం-ఇంటి సౌభాగ్యం' అనే లక్ష్యంతో ఈ వైద్య కేంద్రాల్లో మహిళలు ఎదుర్కొంటున్న 8 ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరీక్షలు చేసి, చికిత్సను అందిస్తున్నారు. మహిళలు తీరిక లేకనో, భయం కారణంగానో, సరైన అవగాహన లేకనో, సొంతంగా ఆస్పత్రికి వెళ్లలేకనో, ఇతర కారణాలతోనో తమ అనారోగ్య సమస్యలను బయటపెట్టుకోరు. దీంతో వారి ఆరోగ్య సమస్యలు ముదిరి, పెద్ద వ్యాధులకు దారి తీస్తున్నట్టు గుర్తించారు. ఇలాంటివారికి 'ఆరోగ్య మహిళ' కార్యక్రమం కొండంత భరోసా ఇస్తున్నది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల ఎనిమిదిన ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కరీంనగర్‌లో ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత 14వ తేదీ నుంచి ఆరోగ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి వారం 4,793 మంది మహిళలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ నెల 21న 6,328 మంది వచ్చారు. ఓపీ 32 శాతం పెరిగింది. 28వ తేదీన మరింత పెరిగి 7,965 మందికి స్క్రీనింగ్ నిర్వహించారు. అంతకుముందు వారంతో పోల్చితే 26 శాతం పెరిగింది. మూడు మంగళవారాల్లో కలిపి 10 వేలకుపైగా నమూనాలను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. మొదటివారం 2,723 నమూనాలను సేకరించగా, రెండో వారం 2,792 నమూనాలను, మూడోవారం 4,727 నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నోస్టిక్స్‌కు పంపించారు. ఈ ఫలితాలు 24 గంటల్లోనే వారికి అందుతున్నాయి. ఈనెల 28న 7,965 మంది



మహిళలు రాగా వారికి పలు రకాల పరీక్షలు నిర్వహించి, 603 మందిని చికిత్స నిమిత్తం పెద్దాస్పత్రులకు రెఫర్ చేశారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి - వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు అమలు చేస్తున్న 'ఆరోగ్య మహిళ'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సూచించారు. మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న 8 రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. అక్రిడేటెడ్ మహిళా జర్నలిస్టులకు కూడా ప్రత్యేక వైద్య శిబిరాన్ని హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్‌లో సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

ఆటలు

భారత్‌లో పాక్ ఆడదు!

భారత్, పాకిస్థాన్ క్రికెట్ సంబంధాల చర్చ ఇప్పుడు ఐసీసీకి చేరింది!. ఆసియా కప్ కోసం పాకిస్థాన్‌లో అడుగుపెట్టమని బీసీసీఐ స్పష్టం చేయగా.. ఇటీవల ఏసీసీ సమావేశంలో తటస్థ వేదికపై భారత జట్టు మ్యాచుల ప్రతిపాదనతో ఇరు దేశాల క్రికెట్ బోర్డులు రాజీకి వచ్చాయి. అయితే, ఆసియా కప్‌లో భారత్ మ్యాచులు తటస్థ వేదికపై నిర్వహిస్తున్నట్టే.. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ మ్యాచులనూ తటస్థ వేదికపై ఆడించాలనే కొత్త ప్రతిపాదన తెరపైకి వస్తోంది.

తెరపైకి హైబ్రిడ్ మోడల్ ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్



న్యూఢిల్లీ : 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ మ్యాచులను బంగ్లాదేశ్ వేదికగా నిర్వహించేందుకు రంగం సిద్ధమవుతుంది!. ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తున్నా.. ఇరు దేశాల మధ్య ఇటీవల కాలం ద్వైపాక్షిక, రాజకీయ సంబంధాలు క్షీణ దశకు చేరుకోవటంతో పాకిస్థాన్ మ్యాచులను తటస్థ వేదికపై నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందుతుంది. గత వారం దుబాయ్‌లో ఐసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలోనే 'ఆసియా కప్ హైబ్రిడ్ మోడల్' గురించి చర్చించినట్టు తెలుస్తుంది.



బంగ్లాదేశ్‌లో పాక్ మ్యాచులు? : దుబాయ్‌లో జరిగిన ఐసీసీ సమావేశానికి సమాంతరంగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సైతం భేటీ అయ్యింది. అందులో ఆసియా కప్‌లో భారత్ ప్రాతినిథ్యంపై ఓ రాజీ ఫార్ములా రూపొందించారు. ఆసియా కప్ పాకిస్థాన్‌లోనే జరుగుతుంది, కానీ భారత జట్టు ఆడాల్సిన మ్యాచులు తటస్థ వేదికపై నిర్వహిస్తారు. యుఏఈ, ఒమన్, శ్రీలంక సహా ఇంగ్లాండ్‌లను భారత మ్యాచుల వేదిక కోసం పరిశీలిస్తున్నారు. సెప్టెంబర్‌లో భారత్ వేదికగా నిర్వహించే వన్డే వరల్డ్‌కప్‌కు సైతం పాకిస్థాన్ జట్టు భారత్‌లో పర్యటించేందుకు నిరాకరిస్తుంది. ఆసియా కప్‌లో అనుసరిస్తున్న తరహాలోనే హైబ్రిడ్ మోడల్‌ను వన్డే వరల్డ్‌కప్‌కు సైతం వర్తింపచేయాలని పీసీబీ వాదించింది. దీంతో ఈ అంశాన్ని సైతం తాజా సమావేశంలోనే చర్చించినట్టు తెలుస్తోంది. ప్రసారదారు, ఇతర లాజిస్టికల్ సమస్యలను గమనంలో ఉంచుకుని బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్ మ్యాచులు నిర్వహించటం మేలని ఐసీసీ ఓ అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. ఇక తాజా హైబ్రిడ్ మోడల్ ప్రతిపాదనపై ఐసీసీ సమావేశానికి హాజరైన బీసీసీఐ కార్యదర్శి జై షా స్పందన ఏంటనేది తెలియాల్సి ఉంది. దీనిపై బీసీసీఐ నుంచి ఎటువంటి స్పందన లేదు.

పాక్ ఆడదేమో! : ఓవైపు పాకిస్థాన్ వరల్డ్‌కప్ మ్యాచులను తటస్థ వేదికలో నిర్వహిస్తారనే వార్తలకు బలం చేకూర్చుతూ.. ఐసీసీ జనరల్ మేనేజర్ (క్రికెట్) వసీం ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ' భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచులను ఆడేందుకు పాకిస్థాన్ అక్కడికి వెళ్తుందని అనుకోవటం లేదు. ఆసియా కప్‌లో భారత జట్టు మ్యాచుల తరహాలోనే వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ ఆడాల్సిన మ్యాచులను వేరే దేశంలో, తటస్థ వేదికపై జరుగవచ్చు' అని పాకిస్థాన్‌కు చెందిన ఓ న్యూస్ చానల్‌తో వసీం ఖాన్ అన్నారు. వసీం ఖాన్ గతంలో పీసీబీ సీఈవోగా సైతం పని చేశారు.

సాత్విక్‌కు గాయం?

- మోకాలి నొప్పితో వాకోవర్
- శ్రీకాంత్, సాయిప్రణిత్ ముందంజ
- స్పెయిన్ మాస్టర్స్ 300



మాడ్రిడ్ : భారత డబుల్స్ స్టార్, స్విస్ ఓపెన్ చాంపియన్ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి గాయానికి గురయ్యాడు!. స్విస్ ఓపెన్ విజయం అనంతరం మూడు రోజుల వ్యవధిలోనే స్పెయిన్ మాస్టర్స్ 300 టోర్నీలో బరిలోకి దిగిన సాత్విక్, చిరాగ్ జోడీ.. పురుషుల డబుల్స్ తొలి రౌండ్ పోరులో మధ్యలోనే వాకోవర్ ఇచ్చింది. 9-11తో తొలి గేమ్‌లో వెనుకంజ వేసిన సాత్విక్, చిరాగ్ జంట.. విరామ సమయంలో చైర్ అంపైర్‌కు మోకాలి గాయం గురించి ఫిర్యాదు చేశారు. కోచ్ మథియస్ బోయె సైతం సాత్విక్‌తో చేరాడు. విరామం లేకుండా వరుస మ్యాచులతో అలసట, గతంలో వేధించిన మోకాలి గాయం సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి వాకోవర్ ఇచ్చేందుకు దోహదం చేస్తుంది. సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి ఫిట్‌నెస్‌పై బాయ్ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు.

ఇక మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ టోర్నీలో కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. పురుషుల సింగిల్స్ విభాగంలో 21-11, 25-27, 23-21తో థాయ్‌లాండ్ షట్లర్‌పై వరుస టైబ్రేకర్లలో అదరగొట్టే విజయం సాధించాడు. బి. సాయిప్రణిత్ 21-16, 18-21, 21-12తో మూడు సెట్ల పోరులో పైచేయి సాధించి ముందంజ వేశాడు. కిరణ్ జార్జ్ 21-16, 21-14తో సహచర భారత షట్లర్ మిథున్ మంజునాథ్‌పై పైచేయి సాధించాడు. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 12-21, 21-15, 21-18తో ఆరో సీడ్ మిచెలీ లీ (కెనడా)పై మెరుపు విజయం సాధించింది. తొలి గేమ్‌లో వెనుకంజ వేసినా.. వరుస గేముల్లో గెలుపొంది స్టార్ షట్లర్‌కు షాక్ ఇచ్చింది. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి, ట్రెసా జాలీ జంట తొలి రౌండ్లోనే పరాజయం పాలైంది. ఆల్ ఇంగ్లాండ్‌లో సెమీస్‌కు చేరుకున్న ఈ జోడీ.. వరుసగా స్విస్, స్పెయిన్‌లో ఆరంభంలోనే నిష్క్రమించింది. జపాన్ జోడీ 21-18, 21-16తో గాయత్రి, ట్రెసాలపై వరుస గేముల్లో గెలుపొందింది.

మనల్ని మనం శత్రువుకంటే ఎక్కువ నిశితంగా పరిశీలించుకోవాలి. ఎందుకంటే మనలో మనకు కనిపించే మిత్రుడికంటే గొప్ప మిత్రుడు ఇంకెక్కడా లేడు. - ఐన్‌స్టీన్

సంపాదకీయం

గ్రామ స్వరాజ్యం విలసిల్లేదెలా?

గ్రామ పంచాయతీలకు, ఇతర గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, ఇతర స్టేక్‌హోల్డర్ల సామర్థ్యం పెంపుదల, శిక్షణ కోసం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) కింద రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయకపోవడం దారుణం. ఈ విషయంపై కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖను

> రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా బదలాయించవలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం బిగబట్టడం ఫెడరల్ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించడమే. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఇటువంటి చర్యలు అంతకంతకూ పెరుగుతుండడం ఆందోళనకరం. గ్రామ సీమల నుండి నాయకత్వం పైస్థాయికి ఎదిగి రావాలంటే వారికి చట్ట, రాజ్యాంగపరమైన అంశాలపై శిక్షణనివ్వడం, ఉపన్యాసం చేయడం మొదలు నచ్చజెప్పడంతో సహా తమ వాదనాపటిమతో ప్రజలందరినీ ఏకతాటిపై నడిపే విధంగా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తప్పుబట్టడం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరానికి (2022 డిసెంబర్ 31 నాటికి) ఈ పథకం కింద 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు ఇవ్వలేదని పేర్కొంది. అంటే సగానికిపైగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులివ్వలేదన్నమాట. అదేవిధంగా, 2021-22కి సంబంధించి ఇప్పటికీ తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు విడుదల కాలేదంటే గ్రామీణ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల శిక్షణ, నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాలపై కేంద్రానికి ఎంత శ్రద్ధ ఉందో తేటతెల్లం చేస్తోంది. పైపెచ్చు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించకపోవడం, ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్దేశించిన సూచనలను పాటించక పోవడమే నిధులు విడుదల కాకపోవడానికి కారణమని తెలపడం మరీ అన్యాయం. అనేక రాష్ట్రాలకు ఈ విధంగా నిధులను నిలిపివేయడం పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఈ ముఖ్యమైన ఆర్‌జీఎస్‌ఏ పథకం పురోగతిని అడ్డుకుంటుందన్న పార్లమెంటరీ స్థాయీసంఘం ఆవేదన సహజమైనది, సహేతుకమైనదీను. కమిటీ సిఫార్సు చేసిన విధంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఏకరీతిలో నిధులు విడుదలయ్యేలా ఆర్థిక మంత్రిత్వశాఖ నిబంధనలు, అవసరమైన పత్రాల సమర్పణలో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ క్రియాశీలకంగా ఉండాలి. అటువంటి విషయాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో అత్యున్నత స్థాయిలో చేపట్టి ఆర్‌జీఎస్‌ఏ నిధులు జాప్యం లేకుండా విడుదలయ్యేలా చూడాలి.



రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా బదలాయించవలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం బిగబట్టడం ఫెడరల్ స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించడమే. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఇటువంటి చర్యలు అంతకంతకూ పెరుగుతుండడం ఆందోళనకరం. గ్రామ సీమల నుండి నాయకత్వం పైస్థాయికి ఎదిగి రావాలంటే వారికి చట్ట, రాజ్యాంగపరమైన అంశాలపై శిక్షణనివ్వడం, ఉపన్యాసం చేయడం మొదలు నచ్చజెప్పడంతో సహా తమ వాదనాపటిమతో ప్రజలందరినీ ఏకతాటిపై నడిపే విధంగా వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి. అటువంటి కృషికి ఆర్‌జీఎస్‌ఏ వంటివి ఎంతో అవసరం. ఐఏఎస్, ఐపీఎస్ అధికార్లకూ విధాన నిర్ణేతలకూ ఎప్పటికప్పుడు శిక్షణనివ్వడానికి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వంటి అనేక ప్రముఖ సంస్థలున్నాయి. మరి అలాంటిది గ్రామీణ ప్రజాప్రతినిధుల శిక్షణ సంస్థల పట్ల కేంద్రం ఇలా వ్యవహరించడం తగునా? నిధులివ్వాలంటేనే ఏదో ఒక కొర్రీ వేసే వైఖరిని ఆర్థిక శాఖ విడనాడి ఆచరణాత్మకంగా వ్యవహరించడం అవసరం.

కేంద్రం తీరు అలా ఉండగా రాష్ట్రాల్లో గ్రామ పంచాయతీలకు వచ్చిన ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను విద్యుత్ బిల్లులకు మళ్లించడం వంటి చర్యలకు అక్కడక్కడ పాల్పడుతుండటం సరికాదు. సర్పంచ్‌ల చెక్ పవర్‌పై సైతం వేటు వేయడానికి పూనుకోవడం మరీ దారుణం. బాపూజీ ప్రవచించిన గ్రామస్వరాజ్యాన్ని సాధించాలంటే ఆయా గ్రామసీమల అభివృద్ధికి, పౌర అవసరాలు తీర్చడానికి అవసరమైన నిధులు లేకుండా సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఏం చేయగలరు? ఎన్నికైన ఆ ప్రజా ప్రతినిధులు కేవలం ఉత్సవ విగ్రహాల మాదిరి మిగిలిపోవాలా? అంతకంటే ముఖ్యంగా ఆయా గ్రామాల దుస్థితికి బాధ్యత నిధులు మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవలసి ఉంటుంది. గ్రామాలు బాగుంటేనే మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు, యావత్ దేశం బాగుంటుందన్న విషయం అందరికీ తెలిసిందే! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్థానిక సంస్థలకు అందజేయాల్సిన నిధులను వాటికి వెంటనే జమ చేయాలి. లేకపోతే గ్రామీణాభివృద్ధికి నిధుల సాధన కోసం ఇప్పటికే ఆందోళనాబాట పట్టిన ప్రజా ప్రతినిధులు మరింతగా ఉద్యమించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితికి బాధ్యత ముమ్మాటికీ ప్రభుత్వాలదే.

గొంతు నొక్కుతున్న గోడీ మీడియా...

వి.బి. పరమేశ్వరన్

కార్పొరేట్ మీడియా సంస్థలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య మంచి సామరస్యం ఉందన్న వాస్తవాన్ని ఇటీవలి పరిణామాలు వెల్లడిస్తున్నాయి. అదానీ అవినీతి బాగోతానికి సంబంధించిన కొన్ని విషయాలను అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ జనవరి చివరివారంలో బయటపెట్టింది. ప్రపంచంలోకెల్లా అత్యంత ధనిక కార్పొరేట్‌గా అవతరించేందుకు అదానీ కంపెనీలు షేర్ ధరలు పెంచాయన్నది అందులో కీలకమైన అంశం. దీంతో అదానీ పతనం మొదలైంది. ఇది ప్రపంచ మీడియాలో పతాక శీర్షికలకెక్కగా, భారత మీడియా మాత్రం సాధారణ వార్తకు మించిన ప్రాధాన్యత ఇవ్వలేదు. మరోవైపు అదానీ ఒక్కరోజులో రెండు పూర్తిపేజీ ప్రకటనలు ప్రచురించి మీడియాను ప్రభావితం చేశాడు. కొన్ని జాతీయ వార్తాపత్రికలైతే హిండెన్‌బర్గ్ కథనాన్ని మొదటి పేజీలో ఇవ్వనేలేదు. ఇలాంటి వార్త బయటికి వచ్చినప్పుడు దీనికి కొనసాగింపుగా మరిన్ని పరిశోధనలు, బ్రేకింగ్ స్టోరీలు వస్తాయని నాలాంటి పాఠకులు భావించారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసిన దేశంలోని అత్యంత సంపన్నుడు కుప్పకూలడం అనేది జాతీయ మీడియాకు పెద్ద వార్తగా కనిపించలేదు.

దీన్ని కేవలం ఒక వ్యాపార సామ్రాజ్య పతనంగా మాత్రమే చూడలేం. భారత ప్రధాని నరేంద్ర మోడీ నీడలో ఎదిగిన వ్యాపారవేత్త అదానీ. అందువల్ల ఆ తర్వాత కూడా ఈ వార్తల తదుపరి అంశాలను ఇవ్వడానికి, అసలు

> ది వైర్ ఎడిటర్, కారవాన్ మాజీ ఎడిటర్ సిద్ధార్థ్ వరదరాజన్, మలయాళీ జర్నలిస్టు వినోద్ కె జోస్, రాణా ఆయూబ్‌తో పాటు పలువురిపై దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. దీంతో చాలా మంది మీడియా వారు మౌనంగా ఉండిపోవాల్సి వచ్చింది. బీజేపీకి, మోడీ ప్రభుత్వానికి అనుకూలంగాలేని వార్తలు, కథనాలు, విశ్లేషణలను న్యూస్ డెస్క్ నుంచి మినహాయించే పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా తమంతట తాము సెన్సార్ విధించుకోవడం జర్నలిజానికి అతి పెద్ద ముప్పు.

నిజానిజాలను బయటకు తీసుకురావడానికి ఏ మీడియా సంస్థా ఇష్టపడలేదు. ఈనాడు భారతీయ మీడియా అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల పనిని విచారించడానికి భయపడుతోంది. అధికారులను ఇబ్బంది పెట్టే ప్రశ్నలు అడగకుండా మీడియా అనేక జాగ్రత్తలు తీసుకుంటోంది. మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ అన్నట్టు ఇండియాలో పరిశోధనాత్మక జర్నలిజానికి తెరపడిందా అన్న అనుమానం వచ్చే పరిస్థితి ఏర్పడింది. మీడియా మౌనానికి కారణం ఏమిటి?

అదానీ కంపెనీలకు, మీడియాకు మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలే ఈ వార్తను కప్పిపెట్టడానికి ప్రధాన కారణమని 'న్యూస్ లాండ్రీ' ప్రచురించిన నివేదిక వెల్లడిస్తోంది. అర్థబలాన్ని ఉపయోగించి అదానీ కంపెనీకి వ్యతిరేకమైన వార్తలను అడ్డుకోవడంలో విజయం సాధించారు. (అదానీ కంపెనీల గురించి ఇంతకు ముందు చెప్పినట్లు భారీ ప్రకటనలు ఇస్తున్నారు). ఇప్పుడు మీడియా మునుపటిలా అదానీ, ఇతర అనేక కార్పొరేట్లకు వ్యతిరేకంగా వార్తలు ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. దీనికి రకరకాల కారణాలున్నాయి. అందులో ఒకటి నేడు మీడియా ఎక్కువగా కార్పొరేట్ల చేతిలో ఉంది. నయా ఉదారవాద యుగంలో, వార్తా ప్రయోజనాల కంటే యజమానుల ప్రయోజనాలే ప్రధానంగా తయారైనాయి. భారతదేశంలో కార్పొరేట్లు, అతివాద హిందూత్వ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేతులు కలిపి ముందుకు సాగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే అదానీ కుంభకోణం గురించిన వార్తలను ఈ మీడియా ప్రచురించదు. రెండవది, మీడియా కార్పొరేట్ల మధ్య 'రహస్య ఒప్పందం' కూడా కార్పొరేట్ వ్యతిరేక వార్తలను అందించకుండా మీడియాను నిరుత్సాహపరుస్తున్నది. ప్రధాన జాతీయ వార్తాపత్రికలకు అనేక కంపెనీలలో వాటాలున్నాయి. అలాంటి కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఈ మీడియా ఎలాంటి వార్తలను ప్రచురించదనేది గ్యారెంటీగా చెప్పవచ్చు.

'మోడీస్ ఇండియా-హిందూ నేషనలిజం అండ్ ది రైజ్ ఆఫ్ ఎత్నిక్ డెమోక్రసీ' అనే పుస్తకంలో... ప్రజాస్వామ్యం నాల్గవ స్తంభం కార్యనిర్వాహక వ్యవస్థకు సహ స్తంభంగా ఎలా మారిందో క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ వివరించారు. ప్రధాన స్రవంతి మీడియా 2002 గుజరాత్ అల్లర్లలో మోడీ పాత్ర గురించి చెప్పడానికి కొంత సుముఖంగా ఉంది. ప్రధానిగా తాను ఏం చెబితే అది వినడం, ప్రశ్నలు వేయకపోవడం మోడీ విధానం. తాను చెప్పాలనుకున్నది 'మన్ కీ బాత్' ద్వారా, ట్విట్టర్ ద్వారా చెప్పే విధానం మోడీది. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు కూడా ఎన్‌డీఏ సమావేశం ముగిసిన తర్వాత, ముఖ్యమైన క్యాబినెట్ సమావేశాల తర్వాత మీడియాను కలుస్తుండేవారు. అయితే ఇప్పుడు ఢిల్లీ జర్నలిస్టులకు ప్రధాని మోడీ విలేకరుల సమావేశానికి హాజరైన అనుభవం లేదు. అలాగే మాజీ ప్రధానులందరూ విదేశాలకు వెళ్లేటప్పుడు జర్నలిస్టులను తమ వెంట తీసుకెళ్లేవారు. విమానంలో ప్రధాని మీడియా సమావేశం ఏర్పాటు చేసేవారు. కానీ మోడీ ప్రధాని అయ్యాక ఇవేవీ జరగడంలేదు.

కోవిడ్ రాకతో పార్లమెంట్‌లోకి మీడియా ప్రవేశంపై ఆంక్షలు విధించారు. మీడియాను లొంగదీసుకునేందుకు మోడీ ప్రభుత్వం ప్రధానంగా ఐదు పనులు చేస్తోందని క్రిస్టోఫ్ జాఫ్రెలాట్ అంటున్నారు. ప్రభుత్వాన్ని, అధికార పార్టీని విమర్శించే మీడియాకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలను తిరస్కరించడం అందులో ఒకటి. మీడియాకు సంబంధించి ప్రకటనలు లేకపోతే మనుగడలేదు. ప్రభుత్వ ప్రకటనలే మీడియాకు ప్రధాన ఆర్థిక వనరు. అది పూర్తిగా ఆగిపోతే మీడియా ప్రభుత్వాన్ని పొగడడం మినహా మరో మార్గం ఉండదన్నది మోడీ సర్కార్ లెక్క.

మీడియాను లొంగదీసుకోడానికి మరొక మార్గం ఏమిటంటే సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించి దాడులు నిర్వహించడం. కోవిడ్-19 రెండవ వేవ్ సమయంలో ప్రముఖ హిందీ వార్తాపత్రిక దైనిక్ భాస్కర్ ఒక ఫొటోను ప్రచురించిన మరుసటి రోజే ఈడీ ఆ సంస్థ కార్యాలయాన్ని సందర్శించింది. దీంతో ప్రభుత్వ వ్యతిరేక వార్తలు తగ్గుముఖం పట్టాయి. ఇక చివరగా తమిళనాడులో బీహారీలను వేటాడుతున్నారని నకిలీ వార్తలు ఇచ్చి బీజేపీకి సహకరించిన ప్రధాన మీడియా సంస్థల్లో ఇదీ ఒకటి. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్న 'న్యూస్ క్లిక్' అనే వెబ్ పోర్టల్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ ఇల్లు, కార్యాలయంపై ఈడీ దాడులు చేసింది. 114 గంటల పాటు ఇంటిని సోదా చేశారు. ఒక రోజుకు పైగా కార్యాలయాన్ని ముట్టడించగా, ఐదు రోజులు ఇంటిని ముట్టడించారు. అప్పుడు ఏమీ దొరకలేదు. ఇతర మీడియాలకు భిన్నంగా 'న్యూస్ క్లిక్' ఇప్పటికీ బీజేపీ వ్యతిరేక వేదికగానే నిలుస్తోంది. ఎన్‌డీ టీవీ కార్యాలయంపై కూడా దాడి చేశారు.

ప్రచురించడానికి, ప్రసారం చేయడానికి తాత్కాలికంగా అనుమతిని నిరాకరించడం ద్వారా మీడియాను కట్టడి చేయడం మరొక పద్ధతి. ఒకానొక సమయంలో, ఢిల్లీ అల్లర్లను నివేదించిన విధానాన్ని విమర్శించినందుకు ఏషియా నెట్, మీడియా వన్ ప్రసార అనుమతి నిరాకరించబడింది. ఏషియా నెట్ క్షమాపణ చెప్పిన తర్వాతే ప్రచురించడానికి అనుమతి లభించింది. ఆ తర్వాత మీడియా వాణికి కూడా అదే అనుభవం ఎదురైంది. ఆఖరికి మీడియా వాణిని ప్రజల ముందుకు తీసుకొచ్చేందుకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పుల్వామా దాడిలో ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడిన ఎన్‌డీ టీవీకి ప్రసార అనుమతి కూడా నిరాకరించబడింది. జర్నలిజాన్ని సీరియస్‌గా తీసుకునే జర్నలిస్టులను బహిష్కరించేలా వార్తాపత్రిక యాజమాన్యాలను ప్రభావితం చేయడం మోడీ ప్రభుత్వం అనుసరించిన మరో పద్ధతి. అందుకు అనేక ఉదాహరణలు చెప్పవచ్చు. 'ఔట్ లుక్' వారపత్రిక సంపాదకుడు రూబెన్ బెనర్జీని తొలగించడం అందులో ఒకటి.



కోవిడ్ రెండవ వేవ్ సమయంలో ఔట్ లుక్ వీక్లీలో 'మిస్సింగ్' పేరుతో కథనం విడుదలైంది. మే 2021లో ప్రచురించబడిన ఈ కవర్ స్టోరీ, వ్యాధి వ్యాప్తిని నిరోధించడంలో, వ్యాధి ప్రబలిన వారికి చికిత్స చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చాటి చెప్పింది. మోడీ ప్రభుత్వ వాదనలు బూటకమని ఈ కథనం రుజువు చేసింది. సహజంగానే ఈ కవర్ స్టోరీ మోడీ ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. రూబెన్ బెనర్జీ ఎడిటర్ పదవిని కోల్పోయారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో బాలికపై సామూహిక లైంగికదాడి చేసి హత్యచేసి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని దాచిపెట్టిన పైశాచిక చర్యను ప్రపంచానికి బట్టబయలు చేసిన ఇండియా టుడే టెలివిజన్ తనుశ్రీ పాండే కూడా ఉద్యోగం కోల్పోయారు.

మీడియాను భయపెట్టడానికి, లొంగదీసు కోవడానికి ప్రభుత్వం... విమర్శనాత్మక జర్నలిస్టులను అరెస్టు చేయడం,

> మీడియాను భయపెట్టడానికి, లొంగదీసు కోవడానికి ప్రభుత్వం... విమర్శనాత్మక జర్నలిస్టులను అరెస్టు చేయడం, చిత్రహింసలు పెట్టడం కూడా చూస్తున్నాం. ఆల్ట్ న్యూస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మలయాళీ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్, కమ్యూనలిజం కంబాట్ ఎడిటర్ మహమ్మద్ జుబేర్, తీస్తా సెతల్వాడ్, హత్రాస్‌లో జరిగిన ఘటనను నివేదించేందుకు వెళ్లిన మనన్ గుల్జార్‌తో సహా కాశ్మీర్‌లోని కొందరు జర్నలిస్టులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఏడాదిన్నర తర్వాత సిద్ధిక్ కప్పన్ జైలు నుంచి విడుదలయ్యారు.

చిత్రహింసలు పెట్టడం కూడా చూస్తున్నాం. ఆల్ట్ న్యూస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మలయాళీ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్, కమ్యూనలిజం కంబాట్ ఎడిటర్ మహమ్మద్ జుబేర్, తీస్తా సెతల్వాడ్, హత్రాస్‌లో జరిగిన ఘటనను నివేదించేందుకు వెళ్లిన మనన్ గుల్జార్‌తో సహా కాశ్మీర్‌లోని కొందరు జర్నలిస్టులను అరెస్టు చేసి జైలులో పెట్టారు. ఏడాదిన్నర తర్వాత సిద్ధిక్ కప్పన్ జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు జుబేర్ మూడు వారాలకు పైగా జైలు జీవితం గడిపారు. తీస్తా జైలు నుంచి బయటకు రావడానికి కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. 2014 నుంచి ఇప్పటి వరకు 100 మందికి పైగా జర్నలిస్టులను అరెస్టు చేశారు. దాదాపు 40 మంది జైలులో ఉన్నారు.

ది వైర్ ఎడిటర్, కారవాన్ మాజీ ఎడిటర్ సిద్ధార్థ్ వరదరాజన్, మలయాళీ జర్నలిస్టు వినోద్ కె జోస్, రాణా ఆయూబ్‌తో పాటు పలువురిపై దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. దీంతో చాలా మంది మీడియా వారు మౌనంగా ఉండిపోవాల్సి వచ్చింది. బీజేపీకి, మోడీ ప్రభుత్వానికి అనుకూలంగాలేని వార్తలు, కథనాలు, విశ్లేషణలను న్యూస్ డెస్క్ నుంచి మినహాయించే పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా తమంతట తాము సెన్సార్ విధించుకోవడం జర్నలిజానికి అతి పెద్ద ముప్పు.

ఈ నేపథ్యంలో ప్రతిపక్షాల వాణిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ఇందుకు కొన్ని పరిమితులు ఉన్నాయన్నది తెల్సిన విషయమే. అదే సమయంలో కొన్ని అతిశయోక్తులు, తప్పుడు సమాచారం ప్రచారం చేయబడుతోంది. అయితే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా అనేవి ప్రతిపక్ష పాత్రలో సానుకూల పాత్ర పోషిస్తున్నాయి. అధికార పార్టీ, ప్రభుత్వం సృష్టించిన అనేక నకిలీ వార్తలను అవి బహిర్గతం చేస్తుంటాయి. మోడీ ప్రభుత్వం వాటి నోరు మూయించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఐటీ రూల్ 2021ని సవరించడం అందులో భాగమే. పిఐబి నకిలీ వార్తలుగా నిర్ధారించినవి పూర్తిగా తొలగించబడతాయి. ఆకాశవాణి, దూరదర్శన్ అందించే వార్తలను పూర్తిగా సెన్సార్ చేయడంలో భాగంగా పిటిఐ ఏజెన్సీని మినహాయించి ఆర్‌ఎస్‌ఎస్ వార్తా సంస్థ హిందుస్థాన్ సమాచార్‌తో ఒప్పందం కుదిరింది. భారతీయ మీడియా అక్షరాలా గోడీ మీడియాగా మారిపోయింది. ఈ మీడియా కాషాయీకరణ భారత ప్రజాస్వామ్యాన్ని కూడా నాశనం చేస్తుందనడంలో సందేహం లేదు.



పెరుగుతున్న ఔషధాల ధరలు.. పేదలపై ప్రభావం

దేశంలో మందుల ధరలు పెరుగుతున్నాయి.ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి పేద,మధ్యతరగతి ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం ప్రజలపై విపరీతంగా భారాలు మోపుతూనే ఉన్నది. ఏప్రిల్ 1 నుంచి మందుల ధరలు ఏకంగా 12.12శాతం పెరుగుతుండటం, నియంత్రించలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం బాధాకరం. ఇక పేదోడికి రోగమొస్తే చౌకైన ధరకు మందుగోలి దొరకవా? వారికి చావే గతా! అని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ధరలు పెరిగే వాటిలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బీపీ, చర్మ వ్యాధులు, అనీ మియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్, యాంటీఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి. తాజా పెంపు ప్రభావం జాతీయ నిత్యావసర మందుల జాబితాలోని 800కుపైగా మందులపై పడనుంది. 27 చికిత్సలకు సంబంధించిన సుమారు 900 మిశ్రమాలలో వినియోగించే 384 పదార్థాల ధరలు 12శాతం పెరిగినట్టు జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి (ఎన్‌పీపీఏ) వెల్లడించింది. కాగా, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడి పదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని తెలుస్తోంది. ఔషధాల్లో విని యోగించే ముడిపదార్థాలు, ఏపీఐ(యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియంట్స్) ధరలు బాగా పెరిగాయని, దీంతోపాటు సరకు రవాణా, ప్యాకింగ్ ధరలు కూడా పెరిగాయని సమాచారం. డ్రగ్స్ (ప్రైస్ కంట్రోల్) ఆర్డర్, 2013 ప్రకారం.. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్(డబ్ల్యూపీఐ) సరళిని బట్టి ఈ ధరలు నిర్ణయించినట్టు ప్రభుత్వవర్గాలు తెలిపాయి. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి గానీ ప్రజలకు అత్యవసరమైన మందుల మీద దీని ప్రభావం పడుతుంటే పట్టించుకోకపోవడం సరికాదని ప్రజల అభిప్రాయం.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు మందుల ధరలు దాదాపు 60 శాతం వరకు పెరిగాయి. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్, ఇతరత్రా కారణాల పేరిట కేంద్రం మందుల ధరలను ఏటేటా పెంచుకుంటూ వస్తుంది. కరోనా సమయంలో మందులకు డిమాండ్ పెరిగిందని,ఉచిత వ్యాక్సినేషన్ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చయ్యాయన్న సాకు చెప్పి కిందటేడాది మందుల ధరలను 10.76 శాతం పెంచిన కేంద్రం.. ఈసారి ఏకంగా 12.12 శాతం వడ్డించింది. జాతీయ ఔషధ ధరల నిర్ణాయక మండలి చరిత్రలో ఔషధ ధరలపై ఈ స్థాయిలో పెంపుదల ఇదే మొదటిసారి.జ్వరం మందులు (పారాసిటమాల్ వంటివి), యాంటి బయోటిక్స్ (అజిత్రోమైసిన్ వంటివి), అంటువ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు,రక్తపోటు (బీపీ),డయాబెటిస్ (షుగర్), చర్మవ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు,రక్తహీనత (ఫోలిక్ యాసిడ్ వంటి ఔషధాలు),రక్తప్రసరణ సంబంధిత జబ్బులు, క్షయ (టీబీ), వివిధ రకాల క్యాన్సర్లు, మినరల్, విటమిన్ తదితర గోళీలు మరో 800 రకాల అత్యవసర ఔషధాలు, మెడికల్ డివైజ్‌లు దేశ జనాభాలో 90శాతం మంది ఏదోవిధంగా వీటిని వాడుతున్నారు. కుటుంబానికి ఐదుగురుచొప్పున లెక్కే సుకున్నా కుటుంబాలు 25కోట్లవరకు ఉంటాయి. అంటే ఒక్కో కుటుంబం సగటున నెలకు మందుల కోసం వెచ్చి స్తున్న మొత్తం రూ.4వేల వరకు వెచ్చిస్తోంది. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల రుణాలను ఎడాపెడా రద్దు చేస్తోంది.. ప్రజల సొమ్మును దోచుకొనే వారికి అండగా ఉంటోంది. సామాన్యుడి జీవితాన్ని ప్రభావితం చేసే దైనందిన అవసరాలైన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసరాలు, మందుల ధరలను పెంచుతోంది. అసలు సామాన్యుల బతుకు దేశంలో దుర్భరంగా తయారైంది. ఇలాంటి దారుణమైన పరిస్థితుల్లో దేశ ప్రజలు ఉండటం బాధాకరం.

- ముచ్చుకోట సురేష్‌బాబు

అమెరికా ఆ యుద్ధాన్ని ఆగనివ్వదు

అమెరికా తన "పొడుగు చేతుల అధికార పరిధి"ని ఇతర దేశాలపై అనేక రంగాల్లో విస్తరిస్తోంది. ఇది దాని పోటీ విధానం. తన సామర్థ్యం, ఆర్థిక ఆధిపత్యం, దేశీయ చట్టాలను ఇతర దేశాలపై దుర్వినియోగంచేసి తన ఆక్రమణ విధానాలను అమలుచేస్తోంది. ఆ ప్రయోజనం కోసం, అమెరికా సంక్లిష్ట చట్టాల వ్యవస్థను రూపొందించింది. గరిష్టపరిమితులను తగ్గిస్తోంది. తన విచక్షణాశక్తిని విపరీతంగా పెంచింది.



సంగిరెడ్డి హనుమంతరెడ్డి
9490204545

ట్రంప్ 3,900 ఆంక్షలు విధించారు. సగటున రోజుకు 3 ఆంక్షలు. 2021 ఆర్థిక సంవత్సరంలో అమెరికా 9,400 ఆంక్షలు విధించింది. తన "పొడుగు చేతుల అధికార పరిధి" అమెరికాతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. క్యూబా నుండి రష్యా వరకు, ఇరాన్ నుండి లిబియా వరకు, తన ఇష్టాన్ని, ప్రమాణాలను ఇతరులపై రుద్దింది. అమెరికా మిత్ర బృంద మని భావించే యూరోపియన్ యూనియన్ కూడా దాని ఎత్తుగడలపై అసంతృప్తిగా ఉంది. అమెరికా "పొడుగు చేతుల అధికార పరిధి" విధానాన్ని అరికట్టడానికి పలుమార్లు ప్రయత్నించింది. అనేక ఎత్తుగడలను వేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థ వివాదాలను పరిష్కార ప్రక్రియలుగా ప్రవేశపెట్టింది.

అమెరికా చర్యలు అంతర్జాతీయ పాలనా యంత్రాంగాల పనితీరును కూడా నాశనం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి వెలుపల తన ఏకపక్ష ఆంక్షలను లెక్కలేనన్ని సార్లు విధించింది. దేశాలకు, సంస్థలకు చట్టబద్ధ సదుపాయాల కల్పనలో ఐక్యరాజ్యసమితి పాత్రను బలహీనపరిచింది. దాని సూపర్ 301 నిబంధన అంతర్జాతీయ చట్టానికి విరుద్ధమని ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్ధారించి నప్పటికీ, చైనా, ఇతర దేశాల నుండి దిగుమతిచేసుకున్న వస్తువులపై దాని 301 నిబంధన కింద విచారణలను కొనసాగి స్తోంది. బహుపాక్షిక వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తోంది. ఆ విధానంతో, వాణిజ్య పోటీదారులను దెబ్బకొట్టడానికి, అంతర్జాతీయ వ్యాపార కార్యకలాపాలలో జోక్యం చేసుకోవడానికి అమెరికా తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తోంది. జపాన్‌లోని తోషిబా, జర్మనీలోని సీమెన్స్, ఫ్రాన్స్‌లోని ఆల్‌స్టోమ్‌లు అమెరికా సముద్ర దొంగల వంటి పనుల వల్ల నష్టపోయాయి.

అమెరికా చర్యలు ఇతర దేశాలలో ప్రాథమిక మానవ హక్కులను కూడా ఉల్లంఘిస్తాయి. ఇతర దేశాలపై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలు విధించింది. మానవ విపత్తులకు కారణమయింది. ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సిరియా, యెమెన్‌లపై విధించిన ఆర్థిక ఆంక్షలు కోవిడ్-19 విశ్వ మహమ్మారిపై పోరాడే వారి సామర్థ్యాలను బలహీనపరిచాయి. అమెరికా ఆంక్షల కారణంగా ఒక్క ఇరాన్‌లోనే కోవిడ్-19 కారణంగా 13,000 మంది మరణించినట్లు అమెరికాలో పనిచేసే బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ అంచనావేసింది.

ఉక్రెయిన్ సంఘర్షణకు రష్యా పట్ల అమెరికా శత్రుత్వమే మూలకారణం. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి 23 ఫిబ్రవరి 2023న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, వివాదానికి మూలకారణాన్ని పరిష్కరించని ఏ ప్రతిపాదన అయినా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించలేదు. న్యాయమైన సమగ్ర శాశ్వత శాంతిని సాధించలేదు. ఈ యుద్ధం 400రోజులకు చేరబోతోంది. గతేడాది ఘటనల ముందు అంతర్జాతీయ సమాజం మరువరాని వాస్తవం ఒకటుంది. ఉత్తర అట్లాంటిక్ ట్రీటి ఆర్గనైజేషన్ (నాటొ) నిరంతర తూర్పు విస్తరణకు రష్యా పట్ల అమెరికా శత్రుత్వమే కారణమనేదే ఆ అంశం. ఇది పాశ్చాత్య దేశాలపై రష్యా దక్పథాన్ని మార్చింది. దూరపు భాగస్వామిగా ఉండవలసిన అమెరికా రష్యాకు వాకిటి వద్ద శత్రువుగా మారింది. సోవియట్ యూనియన్ పతనం తర్వాతి పరిణామాలతో రష్యా ఇంకా బాధపడుతుండగా ప్రచ్ఛన్న యుద్ధ కూటమి తూర్పు వైపు (రష్యా దిశగా) తన శిబిరాలను నెట్టడం రష్యా అభద్రతాభావాన్ని తీవ్రతరం చేసింది. ఉక్రెయిన్ పై రష్యా "ప్రత్యేక సైనిక చర్య" కంటే, తన చర్యలతో రష్యాకు అనూహ్య ముప్పు కలగాలని అమెరికా కోరిక. అందుకే సంఘర్షణ ముగింపునకు అమెరికా తొందరపడటం లేదు. రష్యాను కిందికి లాగి, యూరప్‌పై తన అధికారాన్ని పునరుద్ఘాటించాలని కోరుకుంటోంది. ఆయుధాల, ఇంధనశక్తి అమ్మకాలతో విపరీతమైన లాభాలు పొందుతోంది.

పశ్చిమ దేశాల చర్యలు రష్యాకు భద్రతా సంక్షోభాన్ని సూచిస్తాయి. నిరంకుశత్వానికి, ప్రజాస్వామ్యానికి మధ్య పోరాటంగా అమెరికా చిత్రీకరించిన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, రష్యాను నిర్వీర్యం చేయడానికి ఏళ్లతరబడి చేస్తున్న దాని



సుదీర్ఘ ప్రచారానికి పరాకాష్ట. రష్యాపై తన ఏకపక్ష ఆంక్షలలో చేరడానికి నిరాకరించిన దేశాలను విమర్శిస్తోంది. తద్వారా నైతిక ఉన్నత స్థాయికి దావావేసింది. అమెరికా తమపై మోపడానికి ప్రయత్నిస్తున్న నైతిక భారం వల్ల ఊగిసలాడకుండా ప్రపంచ దేశాలు ఈ విషయంలో తప్పొప్పులను నిష్పక్షపాతంగా పరిశీలించాలి.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఇతర శాశ్వత సభ్యులలో, రష్యాపై ఆంక్షలు విధించడంలో, ఉక్రెయిన్‌కు ఆయుధాలను అందించడంలో చైనా మాత్రమే అమెరికాతో చేరలేదు. రష్యాకు దాని "ప్రత్యేక సైనిక చర్య"లో చైనా మద్దతు ఇవ్వలేదు. ఉక్రెయిన్ సంక్షోభంపై దాని వైఖరి తటస్థం. కాల్పుల విరమణపై మాట్లాడాలని, యుద్ధాన్ని విరమించాలని ఇరుపక్షాలను కోరుతోంది. రష్యాతో చైనా సంబంధాలు ఏ పార్టీ ఆమోదానికి గాని ఉక్రెయిన్‌తో సంబంధాలకు గాని లోబడి లేవు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభంలో చైనా ప్రయోజనాలు లేవు. "సైనిక సమూహాలను బలోపేతం చేయడం లేదా విస్తరించడం ద్వారా ఒక ప్రాంతపు భద్రత సాధించబడదు. ఒక దేశ భద్రతను ఇతరుల ఖర్చుతో కొనసాగించకూడదు" అని 24 ఫిబ్రవరి 2023న చైనా విడుదలచేసిన పరిస్థితి పత్రం తెలిపింది.

ఐక్యరాజ్యసమితి అధికార పూర్వకంగా ఆమోదించని, అంతర్జాతీయ చట్టంలో చట్టబద్ధతలేని ఆంక్షలను అమెరికా రష్యాపై విధించింది. ఉక్రెయిన్‌కు అత్యంత అధునాతన ఆయుధాలను సరఫరా చేస్తూనే ఉంది. దాని నాటొ మిత్రదేశాలను అదేవిధంగా చేయమని ప్రోత్సహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా తాను ఉన్నత నైతిక స్థాయిలో ఉన్నానని చెప్పడం

> ఐక్యరాజ్యసమితి అధికార పూర్వకంగా ఆమోదించని, అంతర్జాతీయ చట్టంలో చట్టబద్ధతలేని ఆంక్షలను అమెరికా రష్యాపై విధించింది. ఉక్రెయిన్‌కు అత్యంత అధునాతన ఆయుధాలను సరఫరా చేస్తూనే ఉంది. దాని నాటొ మిత్రదేశాలను అదేవిధంగా చేయమని ప్రోత్సహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా తాను ఉన్నత నైతిక స్థాయిలో ఉన్నానని చెప్పడం హాస్యాస్పదం, అసంబద్ధం. రష్యాకు వ్యతిరేకంగా పరోక్ష ప్రాతినిధ్య యుద్ధం చేయించడంలో అమెరికా ప్రాథమిక దురాక్రమణదారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం అవసరమైన అనుకూల పరిస్థితులను సృష్టించేందుకు ఆ పరోక్ష ప్రాతినిధ్య యుద్ధాలను ఆపడం మొదటి అడుగు కాగలదు.

హాస్యాస్పదం, అసంబద్ధం. రష్యాకు వ్యతిరేకంగా పరోక్ష ప్రాతినిధ్య యుద్ధం చేయించడంలో అమెరికా ప్రాథమిక దురాక్రమణదారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం అవసరమైన అనుకూల పరిస్థితులను సృష్టించేందుకు ఆ పరోక్ష ప్రాతినిధ్య యుద్ధాలను ఆపడం మొదటి అడుగు కాగలదు.

రష్యా-ఉక్రెయిన్ సంక్షోభానికి పరస్పరం మాట్లాడుకోవడం, చర్చలు జరపడం మాత్రమే ఆచరణీయ పరిష్కారం. ఉక్రెయిన్ సార్వభౌమ రాజ్యమైనప్పటికీ, అమెరికా కూటమి దానికి నిధులు, మద్దతు ఇస్తోంది. ఉక్రెయిన్ ఈ సహాయాల భ్రమలో చిక్కుకుంది. అది రష్యాతో మాట్లాడాలనుకున్నా, అమెరికా దానికి అనుమతించనంత కాలం, ఉక్రెయిన్ కు వేరే మార్గం లేదు. పోరాడుతూనే ఉంటుంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది. అమెరికా తన అధికార దుర్వినియోగాన్ని విడిచిపెట్టి ప్రపంచ సమాజంలో చేరాలి.

గ్యాడ్జెట్స్‌కి సెలవివ్వండి

వృత్తిరీత్యా మనకు వారాంతాల్లో ఒకటి లేదా రెండు రోజులు సెలవులుంటాయి.. కానీ గ్యాడ్జెట్స్‌కు మాత్రం మనం ఒక్క పూటైనా సెలవివ్వం. ఇలా నిర్విరామంగా పనిచేయడం వల్ల అవి అలసిపోతాయో లేదో గానీ.. మనమైతే విపరీతంగా అలసిపోవడం ఖాయం. ఎందుకంటే వారంలో ఐదారు రోజులు పనిలో భాగంగా గ్యాడ్జెట్స్‌తోనే గడుపుతాం. డిజిటల్ లోకంలోనే విహరిస్తాం.. తద్వారా ఎదురయ్యే ఒత్తిడి నుంచి రిలాక్సవడానికే వారాంతాల్లో వచ్చే సెలవులు ఉపయోగపడతాయి. అలాంటిది అప్పుడు కూడా గ్యాడ్జెట్స్‌తోనే గడుపుతామంటే ఎలా చెప్పండి? ఇలా అయితే మానసిక ప్రశాంతత ఎప్పుడు దొరుకుతుంది?



➤ వారాంతాల్లో మీరు కూడా మీ గ్యాడ్జెట్స్‌కి సెలవిచ్చేయండి. మరీ రోజంతా అంటే కష్టమనుకుంటే కనీసం ఓ పూటైనా వాటిని కనికరించండి! ఆ సమయంలో హాయిగా నిద్రపోండి.. కాసేపు వ్యాయామం చేయండి.. కుటుంబసభ్యులతో కబుర్లు చెప్పండి.. ఇలా కనీసం వారానికొకసారైనా అలవాటు చేసుకున్నారంటే మీలోని ఒత్తిళ్లు, ఆందోళనలు అన్నీ హుష్‌కాకి అయిపోవా ల్సిందే! శరీరానికైనా, మనసుకైనా ఇంతకు మించిన రిలాక్సేషన్ ఏముంటుంది చెప్పండి!

➤ సోషల్ మీడియా ఉపయోగిం చడం ఇప్పుడు అందరికీ కామనైపోయింది. అయితే వాటిని అవసరం కోసం వినియోగించుకొనే వారు కొందరైతే.. టైంపాస్ అంటూ వాటి వెంట పడే వారు మరికొందరు. దేన్నైనా అతిగా వాడితే మొదటికే మోసమొస్తుంది. అవసరం లేకపోయినా కొంతమంది ప్రతి ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. దీనికి తోడు చిన్న పిల్లల ఫొటోలు, సమాచారం కూడా అందులో షేర్ చేస్తుంటారు. అసలే ఆన్‌లైన్ మోసాలు, ఫొటో మార్ఫింగ్స్, ఖాతాల్ని హ్యాక్ చేసి వాటిని దుర్వినియోగపరచడం.. వంటివి ఎక్కువగా జరుగుతోన్న ఈ రోజుల్లో సోషల్ మీడియాను వీలైనంత తక్కువగా వాడుకోవడం ఉత్తమం.

➤ ఫోన్, ల్యాపీ.. ఇలా వీటిని మన ఖాళీ సమయాల్లో కూడా వెంటే ఉంచుకోవడం వల్ల పదే పదే వాటిపైకే మన దృష్టి మళ్లుతుంది. అందుకే డిజిటల్ డీటాక్స్‌లో భాగంగా వాటిని మన కంటికి కనిపించనంత దూరంగా పెట్టేయడం మంచిది. తద్వారా మనం చేసే ఇతర పనులపై పూర్తి శ్రద్ధ పెట్టచ్చు.

➤ డిజిటల్ డీటాక్స్‌ని ఇంట్లో మీరొక్కరే పాటిస్తూ.. ఇతరులు విచ్చలవిడిగా గ్యాడ్జెట్స్‌తోనే గడుపుతున్నారనుకోండి.. మీకూ వాటిపైకే మనసు మళ్లు తుంది. కాబట్టి ఈ పద్ధతిని ఇంట్లో అందరూ పాటించేలా ఒక నియమం పెట్టుకోండి.. కావాలంటే 'ఈ పద్ధతిని ఎవరు ఎక్కువ సేపు పాటిస్తారో చూద్దాం..!' అంటూ ఓ ఛాలెంజ్ విసురుకోండి.. ఈ సమయంలో అందరూ కలిసి ఏదో ఒక గేమ్ ఆడడం, వంటలో ఒకరికొకరు సహాయపడడం.. వంటివి చేయచ్చు. ఇలా చేయడం వల్ల మనసుకు ప్రశాంతంగా ఉంటుంది.. అనుబంధాలూ దృఢమవుతాయి. ❄

వేసవిలో చల్లచల్లగా...

వేసవిలో దాహార్తి ఓ పట్టాన తీరదు. ఎన్ని నీళ్లు తాగినా దాహం తీరినట్టు అనిపించదు. వేసవిలో కొన్ని జ్యూస్‌లు మన దాహాన్ని తీర్చి ఈ మండు వేసవిలో మనల్ని చల్లచల్లగా ఉంచుతాయి. అలాంటి కొన్ని జ్యూస్‌లు ఈ రోజు మీకోసం... ఓ సారి ట్రై చేయండి...



కీర జ్యూస్

వేసవి తాపం తీరటం కోసం సాధారణంగా కీర తింటాం. ఇది అందరూ చేసే పనే. కానీ దీనికి ఇంకొన్ని పదార్థాలు చేర్చి జ్యూస్ చేసి తాగితే మరింత చలువ చేస్తుంది. పైగా పిల్లలు కూడా ఇష్టంగా తాగుతారు. మరి అలాంటి కీరా జ్యూస్ ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.

కావల్సిన పదార్థాలు : కీరా – రెండు (తొక్క తీసి ముక్కలు చేయాలి), నీళ్లు – అర లీటరు, చక్కెర – రెండు టేబుల్ స్పూన్లు, తేనె – రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు – రుచికి సరిపడా.

తయారు చేసే విధానం : కీరా ముక్కలు బ్లెండర్‌లో వేసి రసం తీయాలి. ఈ రసాన్ని వడగట్టాలి. ఈ రసంలో నీళ్లు, ఉప్పు, చక్కెర, తేనె కలపాలి. గ్లాసులో పోసి ఐస్‌క్యూబ్స్(ఇష్టం వుంటే) వేసి తాగేయాలి.



జింజర్ జ్యూస్

అల్లం రసం రోజూ తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ బీ6 లాంటి ఎన్నో పోషకాలుండే అల్లం రసం రోజూ తాగితే వడదెబ్బ తగలకుండా ఉంటుంది.

కావల్సిన పదార్థాలు : అల్లం – వంద గ్రాములు, నిమ్మరంస – నాలుగు టేబుల్ స్పూన్లు, చక్కెర – వంద గ్రాములు, నీళ్లు – లీటరు.

తయారు చేసే విధానం : బ్లెండర్‌లో అల్లం ముక్కలు వేసి రసం తీసుకోవాలి. నీళ్లలో చక్కెర వేసి కలిపి, అందులో అల్లం రసం వేసి బాగా కలపాలి. చివర్లో నిమ్మరసం వేసి కలపాలి. గ్లాసులో పోసి ఐస్‌క్యూబ్స్ వేసుకుని తాగేయాలి.

యాపిల్, బీట్‌రూట్‌తో...

విటమిన్ సి, ఐరన్, పొటాషియం, కాపర్ ఉండే బీట్‌రూట్ జ్యూస్ తాగితే వేసవి బడలిక తీరుతుంది. ఈ జ్యూస్ శరీరంలోని టాక్సిన్లను బయటికి వెళ్లగొట్టి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ జ్యూస్ ఎలా తయారు చేయాలో చూద్దాం...



కావల్సిన పదార్థాలు : యాపిల్స్ – రెండు (తొక్క తీసి ముక్కలు కోయాలి), బీట్ రూట్ – ఒకటి (తొక్క తీసి ముక్కలు కోయాలి), చక్కెర – టేబుల్ స్పూను.

తయారు చేసే విధానం : బ్లెండర్‌లో యాపిల్ ముక్కలు, బీట్‌రూట్ ముక్కలు వేసి తిప్పాలి. ఈ జ్యూస్‌ను గ్లాసులో పోసి చక్కెర వేసి కలపాలి. ఐస్‌క్యూబ్స్ వేసి తాగేయాలి.

గోల్డెన్ డ్రింక్



వేసవిలో చెమట ద్వారా ఖనిజ లవణాలను కోల్పోతాం. కాబట్టి ఎండాకాలం అలసట, నీరసం మనల్ని వేధిస్తాయి. ఈ బాధ నుంచి ఉపశమనం పొందాలంటే కోల్పోయిన మినరల్స్‌ను భర్తీ చేయాలి. అందుకే ఈ గొల్డెన్ డ్రింగ్ తాగాలి.

కావల్సిన పదార్థాలు : పైనాపిల్ ముక్కలు – కప్పు, బొప్పాయి ముక్కలు – కప్పు, తేనె – టీస్పూను, నీళ్లు – గ్లాసు, నిమ్మరసం – అర టీస్పూను, ఉప్పు – చిటికెడు.

తయారు చేసే విధానం : పైనాపిల్, బొప్పాయి ముక్కలు, నీళ్లు జ్యూసర్‌లో వేసి రసం తీయాలి. ఈ రసాన్ని వడగట్టి తేనె, నిమ్మరసం, ఉప్పు కలుపుకోవాలి. గ్లాసులో పోసి ఐస్‌క్యూబ్స్ వేసి తాగేయాలి.

క్యారెట్‌తో...

క్యారెట్స్‌లో ఎక్కువ మొత్తంలో బీటా కెరోటిన్స్ ఉంటాయి. బీటా కెరోటిన్ అంటే విటమిన్ ఎ. ఈ విటమిన్ వల్ల చర్మం, కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



కావల్సిన పదార్థాలు : క్యారెట్లు – పావు కిలో (కడిగి తొక్క తీసి ముక్కలుగా కోయాలి), నీళ్లు – అర లీటరు, పంచదారా – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం : బ్లెండర్‌లో క్యారెట్ ముక్కలు, నీళ్లు, చక్కెర వేసి తిప్పాలి. ఈ జ్యూస్‌ను గ్లాసులో వడగట్టాలి. ఐస్‌క్యూబ్స్ వేసి తాగేయాలి. ❄❄

అలసిపోకుండా...

మామూలుగానే ఈ కాలంలో త్వరగా అలసిపోతుంటాం. అదనంగా డైటింగ్ కూడా చేస్తోంటే నీరసం ఆవరించేయదూ? మరెలాగంటారా! ఈ చిట్కాలు పాటించేయండి. అలసిపోరు.. బరువుపై బెంగా ఉండదంటున్నారు నిపుణులు.



➤ మూడు పూటలా భోజనం తినే విధానాన్ని అనుసరించొద్దు. చాలా తక్కువ మొత్తంలో 5–6 సార్లు ఆహారం తీసుకునేలా ప్లాన్ చేసుకోండి. రక్తంలో చక్కెర స్థాయులు పడిపోవు.. నీరసమూ దరిచేరదు.

➤ ప్రోటీన్ ఎక్కువగా అందే నట్స్, పాలు, పెరుగు, పనీర్ వంటివి స్నాక్స్‌లో భాగం చేసుకోండి. శక్తి తరిగిపోతుందన్న బెంగ ఉండదు. పైగా రోజంతా ఉల్లాసంగా ఉండేలా చేస్తాయివి. నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు.. ఏదో రూపంలో తగినంత నీరు శరీరానికి అందేలా చూసుకోవడమూ తప్పనిసరే! తగినన్ని నీరు తీసుకోకపోయినా కళ్లు తిరగడం, నీరసం వంటివి కనిపిస్తాయి.

➤ వేయించిన, నూనెతో చేసిన పదార్థాలకు దూరంగా ఉండండి. ఇవి అరగడానికి ఎక్కువ సమయం తీసుకొంటాయి. శరీరానికీ బద్ధకపు భావన తెచ్చిపెడతాయి. తీపి తినాలనిపిస్తే బెల్లం, తేనెతో చేసినవాటిని ఎంచుకుంటే మేలు.

➤ మిగతా కాలాలతో పోలిస్తే వేసవిలో ఎక్కువ పోషకాలూ అవసరమవుతాయి. తాజా కూరగాయలు, పండ్లు భర్తీ చేయగలవు. కాబట్టి, వీటికి ఆహారంలో ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. ❄

జిడ్డు వదలాలంటే..?

కాలమేదైనా చర్మం జిడ్డుగానే కనిపించడం కొందరికి పెద్ద సమస్య. వేసవి వచ్చిందంటే ఈ పరిస్థితి మరింత ఎక్కువవుతుంది. ఇలాంటప్పుడు జిడ్డు తగ్గి... ముఖం తాజాగా మెరవాలంటే ఈ చిట్కాలు పాటించి చూడండి. అందులో ఉండే ఈ పదార్థాలు మీ సమస్యను సులువుగా తగ్గించేయగలవు.



➤ ముఖం జిడ్డుకారుతుంటే మొటిమలూ ఇబ్బంది పెడతాయి. అలాంటప్పుడు తేనెలో రెండు చుక్కల తులసిరసం కొద్దిగా పాలు కలిపి ముఖానికి రాసి ఆరనివ్వండి. అర్ధగంట తర్వాత చల్లటి నీళ్లతో కడిగేయండి. ఇలా తరచూ చేస్తుంటే సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

➤ జిడ్డు చర్మతత్వం ఉన్నవారికి నిమ్మరసం చక్కగా పనిచేస్తుంది. ఇందులో కొద్దిగా నీళ్లు కలిపి అందులో దూదిని ఉండలుగా చేసి వేయాలి. కాసేపు ఆ ఉండల్ని ఫ్రిజ్‌లో ఉంచి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై మురికి తొలగిపోయి శుభ్రపడుతుంది. తేమ అందుతుంది జిడ్డు పేరుకోకుండా ఉంటుంది.

➤ విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ అధికంగా లభించే వాటిల్లో టమాటో ఒకటి. జిడ్డు చర్మం కలవారు టమాటో ముక్కపై కాస్త పంచదార చల్లి ముఖంపై మృదువుగా రుద్దాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో కడిగేస్తే చర్మం తాజాగా మారుతుంది. జిడ్డు తొలగిపోతుంది.

➤ బొప్పాయిలో అధికంగా లభించే విటమిన్ ఎ, ఇతర పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా కాంతిమంతంగా మారుస్తాయి. బొప్పాయి గుజ్జులో కొద్దిగా తేనె కలిపి ముఖానికి పూతలా వేసుకుని అరగంటయ్యాక కడిగేస్తే చాలు. జిడ్డు మాయమవుతుంది. ఇలా తరచూ చేస్తుంటే సులువుగానే జిడ్డుకి అడ్డుకట్టవేయొచ్చు. ❄

కర్నాటక అసెంబ్లీ నగారా

న్యూఢిల్లీ : కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. మే 10న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనున్నది. మే 13న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ మేరకు విజ్ఞాన్ భవన్‌లోని ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 80 ఏండ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులకు మొట్టమొదటిసారి ఇంటి నుంచే ఓటు వేసేలా (ఓట్ ఫ్రం హోం) వెసులుబాటు కల్పించనున్నట్టు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్ద నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో 1,200 క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు రాజీవ్ కుమార్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 29,141 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు.

ఎస్సీలకు 36.. ఎస్టీలకు 15 స్థానాలు రిజర్వ్

కర్నాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాల్లో 36 ఎస్సీ, 15 ఎస్టీ, 173 జనరల్ కేటగిరి స్థానాలు ఉన్నాయి. కర్నాటక అసెంబ్లీ పదవీ కాలం మే 24తో ముగియనున్నది. దీంతో అక్కడ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఎన్నికలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 13న ఇవ్వనున్నది. ఏప్రిల్ 20 నామినేషన్ల దాఖలుకు తుది గడువు. ఏప్రిల్ 21న నామినేషన్ల పరిశీలన.. ఏప్రిల్ 24తో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనున్నది. మే 10న ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరుగనుండగా.. మే 13న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.

5.24 కోట్ల మందికి పైగా ఓటర్లు

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఓటర్లు 5,24,11,557 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 5,23,63,948 మంది జనరల్ ఓటర్లు కాగా, 47,609 మంది సర్వీస్ ఓటర్లు (ఉద్యోగులు) ఉన్నారు. అందులో పురుషులు 2,62,42,561 మంది, మహిళలు 2,59,26,319 మంది, థర్డ్ జండర్ 4,751 మంది ఉన్నారు. యువ ఓటర్లు 9,58,806 మంది, 12,15,142 మంది 80 ఏండ్లు దాటిన వద్ధులు, 5,60,908 దివ్యాంగులైన ఓటర్లున్నారు. మొత్తం 58,282 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఇందులో పట్టణాల్లో 24,063, గ్రామీణ ప్రాంతాల్లో 34,219 ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశ ద్రోహులు కాదు

(మొదటి పేజీ తరువాయి)

రెబెక్క జాన్, నిత్య రామకృష్ణన్‌లు ఉన్నారు. విమర్శకుల పేరెత్తకుండా వారిని 'భారత వ్యతిరేక ముఠా'గా అభివర్ణించిన కేంద్ర మంత్రి తన వ్యాఖ్యలతో రాజ్యాంగ పరిమితులను అతిక్రమించారని న్యాయవాదులు పేర్కొన్నారు. 'ఎవరూ తప్పించుకోలేరు', 'దేశానికి వ్యతిరేకంగా పని చేసిన వారు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది' వంటి వ్యాఖ్యలతో కేంద్ర మంత్రి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిలను బెదిరించారని వివరించారు. కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రభుత్వమంటే దేశమని కాదనీ.. దేశమంటే ప్రభుత్వమనీ కాదని వివరించారు. కేంద్ర మంత్రి తన వ్యాఖ్యలను బహిరంగంగా వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. తన పదవిని బట్టి, దేశంలో కార్యనిర్వాహక, న్యాయ విభాగాల మధ్య వారధి కాబట్టి కేంద్రమంత్రి గౌరవప్రదమైన బహిరంగ ప్రసంగాన్ని నిర్వహించాలని లేఖలో న్యాయవాదులు పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో ఏఈఈ పరీక్ష

- **మే 8, 9, 21 తేదీల్లో నిర్వహణ : టీఎస్‌పీఎస్సీ**

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ శాఖల పరిధిలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల (ఏఈఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్ణయించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ సబ్జెక్టులకు మే 8న, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్‌కు మే 9న కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్‌కు ఓఎంఆర్ ఆధారిత పరీక్షను మే 21న నిర్వహిస్తామని వెల్లడించారు. 1,540 ఏఈఈ పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబర్ మూడో తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరి 22వ తేదీన ఏఈఈ రాతపరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

హిందువులంటే అదానీ-అంబానీలేనా?

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. అమెరికా సహా అనేక అభివృద్ధి చెందిన దేశాలు సంపన్నులపై పన్నులు వేస్తున్నాయనీ, కానీ భారత్‌లో మాత్రం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్యులపై భారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధుల కేటాయింపులో కేంద్రం 33 శాతం కోత విధించిందని వివరించారు. సమాజంలో అంతరాలు తొలగిపోవాలంటే విధానాలు మారాలన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూత్వ ఎజెండా పేరుతో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని చెప్పారు. ప్రతిపక్ష ముక్త భారత్‌ను మోడీ కోరుకుంటున్నారని విమర్శించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని అన్నారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని ఈడీ, సీబీఐ దాడులు చేస్తూ కేసులు బనాయిస్తున్నదని చెప్పారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ నేత కవితను విచారిస్తున్నారనీ, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను అరెస్టు చేశారనీ వివరించారు. రాజ్యాంగమంటే గౌరవం లేకుండా ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. న్యాయవ్యవస్థను కూడా కేంద్రం చెప్పుచేతుల్లో పెట్టుకునేందుకు కుట్రలు చేస్తున్నదని చెప్పారు. ప్రతిపక్షాల్లోనే అవినీతిపరులున్నారంటున్న బీజేపీ వారంతా ఆ పార్టీలో చేరితే నీతిమంతులుగా మారిపోతారా?అని ప్రశ్నించారు. అసోం సీఎం హేమంత బిశ్వశర్మ కాంగ్రెస్‌లో ఉన్నపుడు సీబీఐ కేసు పెట్టిందనీ, బీజేపీలో చేరాక ఆ కేసుల్లేవని గుర్తు చేశారు. బీజేపీ భారతీయ జనతా వాషింగ్ మెషీన్‌లాగా మారిపోయిందన్నారు. ఎంతటి అవినీతిపరులైనా ఈ వాషింగ్ మెషీన్‌లోకి వెళ్తే నీతిపరులైపోతారని చమత్కరించారు. బీజేపీ తెలంగాణపై



కన్నేసిందని, ప్రలోభాలు, డబ్బు, పదవులను ఆశ చూపి ఆ పార్టీ ఇక్కడ అధికారంలోకి రావాలని భావిస్తున్నదనీ, అది వస్తే ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు నాశనమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓబీసీలు, ఎస్సీ,ఎస్టీలు, మైనార్టీలు ఎక్కువుండే ఈ ప్రాంతంలో బీజేపీని అధికారంలోకి రాకుండా నిరోధించాలనీ, దాని కుట్రలను వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఐక్యమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

బీజేపీ గారడీ మాటల్ని నమ్మి ఇంకా మోసపోదామా?: టి.జ్యోతి



బీజేపీ గారడీ మాటలతో మోసపోకుండా ప్రజలంతా తిరగడబడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి పిలుపునిచ్చారు. మోడీ సర్కారు నిత్యావసరాల ధరలు పెంచి ప్రజల నడ్డివిరుస్తోందన్నారు. వరకట్నం, సతీసహగమనం వంటి రుగ్మతలు పోవాలని ప్రజలు కోరుకుంటుంటే..అవి సనాతన సంప్రదాయాల్లో భాగమేనని బీజేపీ ఎంపీలు నిస్సిగ్గుగా మాట్లాడటం బాధాకరమన్నారు. లైంగికదాడి కేసులో శిక్ష అనుభవిస్తున్నవారిని సత్ప్రవర్తన పేరుతో విడుదల చేయడం, బీజేపీ బహిరంగ సభల్లో కూర్చోబెట్టడం దుర్మార్గమన్నారు. కుల దురంహకార హత్యల నివారణ కోసం సమగ్ర చట్టం తేవాలనే డిమాండ్‌ను అటకెక్కించిందన్నారు. చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఏమైందని ప్రశ్నించారు.

మోడీ దేవుడు కాదు...రాక్షసుడు : జూలకంటి రంగారెడ్డి



మోడీ ప్రజలకు దేవుడు కాదనీ, అంబానీ, అదానీలకు మాత్రమే దేవుడని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రజలపై భారాలు మోపుతున్న నవరూప రాక్షసుడని విమర్శించారు. ఇతర పార్టీల యాత్రలకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్రలకు చాలా తేడా ఉందని చెప్పారు.

దేశంలో ట్రిబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో అనేక తగాదాలను సృష్టిస్తూ, భావోద్వేగాలను రెచ్చగొడుతూ బీజేపీ బలపడేందుకు యత్నిస్తున్నదని విమర్శించారు. కార్మికులు, రైతుల పొట్టగొట్టే విధంగా చట్టాలు తీసుకొచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, చుక్క రాములు, మల్లులక్ష్మి, టి సాగర్, పాలడుగు భాస్కర్, ఎండీ అబ్బాస్, బృంద సభ్యులు ఎంవి రమణ, ఎస్ రమ, టి స్కైలాబ్‌బాబు, పి జయలక్ష్మి, పి ఆశయ్య, జగదీశ్, అడివయ్య, ఆర్ వెంకట్రాములు, లెల్లెల బాలకృష్ణ, అరుణజ్యోతి, బెల్లంకొండ వెంకటేష్, ఆనగంటి వెంకటేష్, కోట రమేష్, ధర్మానాయక్, విజయ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ హిందువుల మేలు కోరే పార్టీ కాదు

(మొదటిపేజీ తరువాయి)

సంస్కృతిని అడుగుపెట్టనివ్వబోమన్నారు. ఏప్రిల్ 9న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీపీఐ–సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంయుక్త సభ నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు. పోడు భూములకు పట్టాలివ్వకుంటే ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇప్పటికే తమకు వచ్చిన వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత వేటు ఉపసంహరణ

న్యూఢిల్లీ : లక్షద్వీప్‌కు చెందిన ఎన్సీపీ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత వేటును లోక్‌సభ ఉపసంహరించుకుంది. ఈ మేరకు బుధవారం లోక్‌సభ సెక్రెటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. తన అనర్హతకు వ్యతిరేకంగా ఫైజల్ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగా లోక్‌సభ సెక్రెటేరియట్ అత్యవసర సర్క్యులర్ జారీ చేసింది. 2009లో జరిగిన దాడి కేసులో మహ్మద్ ఫైజల్‌ను దోషిగా తేల్చుతూ కావరత్తి సెషన్స్ కోర్టు ఈ ఏడాది జనవరి 11న తీర్పునిచ్చింది. పదేండ్ల కఠిన కారాగార శిక్షను విధించింది. తీర్పు వెలువడిన మూడ్రోజుల తర్వాత జనవరి 13న లోక్‌సభ సెక్రెటేరియట్.. ఫైజల్ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం జనవరి 18న లక్షద్వీప్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేసింది.

అయితే సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఫైజల్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కేరళ హైకోర్టు జస్టిస్ కురియన్ థామస్ ధర్మాసనం.. సెషన్స్‌కోర్టు తీర్పు అమలును నిలిపివేస్తూ జనవరి 25న ఆదేశాలు జారీ చేసింది. అయితే కేరళ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో లక్షద్వీప్ అడ్మినిస్ట్రేషన్ సవాల్ చేసింది. ఫిబ్రవరి 20న జస్టిస్ కె.ఎం జోసెఫ్, జస్టిస్ బి.వి నాగరత్నలతో కూడిన ధర్మాసనం హైకోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.

అయినప్పటికీ ఫైజల్‌ను పార్లమెంట్‌కు అనుమతించలేదు. బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యేందుకు ప్రతిరోజూ ఆయన పార్లమెంట్‌కు వెళ్తున్నారు. కానీ భద్రతా సిబ్బంది ఆయనను సభ లోపలకి అనుమతించలేదు.

ఈ చర్య ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొంటూ ఫైజల్ లోక్‌సభ కార్యదర్శిపై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో బుధవారం లోక్‌సభ సెక్రెటేరియట్ ఫైజల్‌పై అనర్హత వేటును ఉపసంహరించుకుంటున్నట్టు ఉత్తర్వులు జారీ చేసింది. "కేరళ హైకోర్టు ఉత్తర్వులను దృష్టిలో పెట్టుకొని, ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్8, రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1) సి నిబంధనలకు లోబడి మహ్మద్ ఫైజల్‌పై అనర్హత వేటును నిలిపివేస్తున్నాం" అని నోటిఫికేషన్‌లో పేర్కొన్నది.

ఏప్రిల్ 17 నుంచి కరెంటోళ్ల సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కారంలో యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీఈజేఏసీ) ప్రకటించింది. విద్యుత్ ఉద్యోగుల జేఏసీలను బుధవారం యాజమాన్యం చర్చలకు ఆహ్వానించింది. ఆరు శాతానికి మించి ఫిట్‌మెంట్ ఇవ్వలేమని తేల్చిచెప్పడంతో చర్చలు ముందుకు సాగలేదు. యాజమాన్య చర్చల్లో పీఆర్సీపై స్పష్టమైన హామీ రానందున, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌తో పాటు ఇతర అంశాలు ఏవీ ప్రస్తావనకు రాలేదని జేఏసీ నేతలు ప్రకటించారు. బుధవారం యాజమాన్యంతో జరిగిన చర్చల్లో జేఏసీ చైర్మెన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకరరావు, కో కన్వీనర్లు శ్రీధర్, బీసీ రెడ్డి, వైస్ చైర్మెన్లు అనిల్‌కుమార్, వజీర్, జాయింట్ సెక్రటరీ గోవర్థన్ తదితరులు పాల్గొన్నారు. ఆ చర్చల్లో స్పష్టత రాకపోవడంతో విద్యుత్ ఇంజినీర్స్ భవన్‌లో జేఏసీ నేతలు అత్యవసరంగా భేటీ అయ్యి, సమ్మె నిర్ణయాన్ని ప్రకటించారు. విద్యుత్ ఉద్యోగులకు 2022 ఏప్రిల్ 1 నుంచి నూతన వేతన సవరణ అమల్లోకి రావాల్సి ఉందనీ, యాజమాన్యం, ప్రభుత్వం విజ్ఞప్తుల మేరకు ఏడాదిపాటు తాము సహనం పాటించామని జేఏసీ నేతలు తెలిపారు. సమ్మె నిర్ణయానికి యాజమాన్యం, ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ అత్యవసర సమావేశంలో జాయింట్ సెక్రటరీలు శ్యామ్ మనోహర్, వెంకన్న గౌడ్, సుధాకర్‌గౌడ్, తులసి నాగరాణి, ఫైనాన్స్ సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సదానందం, నారాయణనాయక్, నెహ్రూ, నాగరాజు, సత్యనారాయణరావు, మోజెస్, గిరిధర్, చంద్రుడు, ఖాజామొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసించాలి

భవిష్యపూర్ సర్పంచ్ ఏనుగు కావేరి మచందర్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్
విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా శ్రద్ధతో విద్యను అభ్యసించినప్పుడే తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని భవిష్యపూర్ సర్పంచ్ ఏనుగు కావేరి మచందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఔషపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు అధైర్య పడకుండా చదివి 10వ తరగతి పరీక్షలు ఉత్తమ ఫలితాలను తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర బైక్ ర్యాలీ

నవతెలంగాణ-వనస్థలిపురం
జనచైతన్య యాత్ర జయప్రదం చేయాలని ఎల్బీనగర్ సర్కిల్ బైక్ ర్యాలీ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సర్కిల్ నాయకులు దుర్గారావు, లక్ష్మణ్, శంకర్, సుగుణ, ప్రభాకర్, నగేష్, ఏసు, శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం

- **ఒక విజన్‌తో పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్**
- **ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



నవతెలంగాణ-సంతోష్‌నగర్
తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక విజన్‌తో పనిచేస్తున్నారని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి అధ్యక్షతన చంపాపేట డివిజన్ పరిధిలోని శుభం ప్యాలస్‌లో పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులచే మరియు బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. చంపాపేట అంతా గులాబీమయంగా మారింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ప్రజల అండదండలు ఉన్నంత కాలం సీఎంను ఎవరూఏం చేయలేరన్నారు. స్విస్ బ్యాంక్‌లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రజల అకౌంట్లలో వేస్తామని చెప్పి ఇంత వరకు ఎందుకు వేయలేదో ప్రధాని చెప్పాలని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అలాగే ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గతంలో నీటి కోసం యుద్ధాలు చేసిన సందర్భాలు కోకొల్లలుగా చూశామని తెలిపారు. బిందెలతో రోడ్లపై క్యూలు కట్టిన రోజులు చూశామని, మహిళల నీటి కష్టాలు చూసిన సీఎం కేసీఆర్ ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రతి ఇంటికి తాగునీళ్లు అందిస్తున్నది వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా నీటి సమస్యను పరిష్కరించామన్నారు. నగరంలో ఎలా అయితే నీళ్లు ఇస్తున్నామో గ్రామీణ ప్రాంతాల్లోనూ మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికీ మంచినీళ్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, కార్పొరేషన్ చైర్మెన్ అమరవాది లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్ర టూరిజం చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు గజ్జెల మధుసూదన్ రెడ్డి, నల్ల రఘుమరెడ్డి, ఒరుగంటి వెంకటేశం గౌడ్, సుంకోజు కృష్ణమాచారి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, మాజీ అధ్యక్షులు చీర శ్రీనివాస్, శ్రీకాంత్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్తలు యాదిరెడ్డి, జంగయ్య, జంగారెడ్డి, మల్లేష్‌గౌడ్, రంగారెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, ప్రభాకర్, గోపాల్, వెంకటేష్, అంజిరెడ్డి, బొంబాయి, దుర్గారెడ్డి, ఉమమహేశ్వర్, కట్ట వెంకటేష్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాను ప్రకాష్, జంగయ్య, అనసూయ, రమాదేవి, రజని, ఉషా, వసంత, పుష్ప, లక్ష్మీ, నర్మద, విజయలక్ష్మి శ్రీనాథ్, కళ్యాణ్, కిరణ్ మరియు పలువురు నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, పలు విభాగాల అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరూ ఇండ్ల స్థలాల పట్టాలు పొందాలి

ఎమ్మెల్యే కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్
జీవో నెం.58 కింద అర్హులైన వారందరూ ఇళ్ల స్థలాలకు సంబం ధించి పట్టాలు పొందాలని, ఇంకా ఏదైనా కారణం వల్ల దరఖాస్తు చేసుకోలేని వారు ఏప్రిల్ 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కేంద్రంలో వివిధ గ్రామాల పరిధిలోని జీవో నెం.58 కింద అర్హులైన 483 మంది లబ్దిదారులకు ఇబ్రహీంపట్నం ఆర్డీవో వెంకటాచారి అధ్యక్షత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇండ్లకు ఇంటి పట్టాలు లేకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని,వారి అందరి దృష్ట్యా సీఎం కేసీఆర్ జీవో నెం.58 తీసుకువచ్చి పేదలకు ఇళ్ల స్థలాల క్రమ బద్దీకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకంతో ప్రతి ఇంటిలో జ్యోతి వెలుగుతుందన్నారు. ఇప్పటికీ ప్రభుత్వ స్థలములో ఉంటూ ఆర్థిక స్తోమత లేక గోడల వరకే ఇల్లు నిర్మించుకున్న వారు గృహ లక్ష్మీ పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలన్నారు. నియోజక వర్గంలో మూడు వేలమంది ఇంటి నిర్మాణం చేపట్టు కోవచ్చని తెలిపారు. లేదంటే రెవెన్యూ అధికారులు వచ్చి కూల్చివేస్తారని, అందుకే గృహ లక్ష్మీ పథకంను వినియోగించుకోవాలన్నారు. ప్రతి లబ్దిదారునికి మూడు లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. పేదింటి ఆడపిల్లల కోసం కళ్యాణ, లక్ష్మి షాదీ ముబారక్ పథకంను సీఎం కేసీఆర్ తీసుకొచ్చి ఎంతోమంది పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుం దన్నారు. అలాగే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమంలతో అనేకమందికి కంటి పరీక్షలు పరీక్షించుకొనే అవకాశం తీసుకొ చ్చారని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చి ప్రజల్లో మన్ననలు పొందుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ విజయ్‌శేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, తహసీల్దార్ అనిత రెడ్డి, ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్, జెడ్పీటీసీ బింగ్ దాస్ గౌడ్, సర్పంచులు చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, పోచంపల్లి సుధాకర్ రెడ్డి, వెంకటేష్, తుడుము మల్లేష్, లతశ్రీ గౌరీశంకర్ చారి, కొర్ర లావణ్య, ఏసురి పారిజాత శేఖర్, ఎంపిటిసిలు సీక సాయికుమార్ గౌడ్, బాల లింగస్వామి, కె.వెంకటేష్, రాచపాక లావణ్య, కౌన్సిలర్స్ విద్యావతి, రోహిణిరెడ్డి, రెవెన్యూ అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

శ్రేయాస్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్
పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో 11వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్, రెస్పాన్స్ మరియు అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డి హాజరై ప్రసంగించారు. దేశ భవిత విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందుకు విద్యార్థులు నాణ్యతతో కూడిన విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. సాంకేతిక పురోగమన అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. దృఢ సంకల్పంతో విద్యార్థులు విద్యను అభ్యసించడంలో ముందుండాలన్నారు. శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల ఆవిర్భవించి 11వసంతాలు అవుతుందని, అనతి కాలంలోనే ఎంతోమంది ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత శ్రేయాస్ కళాశాలకు దక్కిందని కళాశాల చైర్మెన్ వినయ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన అందించడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రవీంద్రనాథ్ యాదవ్, ట్రెజరర్ ఎన్.శరత్ రెడ్డి, వైస్ చైర్మెన్ హృదయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాయి సత్యనారాయణ రెడ్డి, ఏవో రాజు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్‌లో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ర్యాలీతో ఇందిరాపార్క్ సభకు తరలి వెళుతున్న దృశ్యం

సత్తా చాటిన కర్మన్‌ఘాట్ శ్రీ చైతన్య విద్యార్థులు



నవతెలంగాణ-సంతోష్‌నగర్
ఇటీవల విడుదలైన పి.ఎస్.టి.ఎస్.ఓ. ఫలితాల్లో లింగోజిగూడ డివిజన్ పరిధిలోని కర్మన్ఘట్ శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు 386 మందికి గాను అందరూ మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని ప్రిన్సిపల్ సయ్యద్ ఖాసీం అలీ హర్షం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి దోహదం చేస్తుందని ఏ.జీ.ఎం. టి.సతీష్ అభినందనలు తెలిపారు. బుధవారం తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషిలోనే ఈ విజయం సాధ్యమైందని ఎగ్జిక్యూటివ్ డీన్ కె.ప్రవీణ్ అన్నారు. ఐదవ తరగతి విద్యార్థిని ఎస్.లౌక్యారెడ్డి ల్యాప్‌టాప్ గ్రాండ్ ప్రైజ్ సాధించగా, మేఘన, శ్రీహిత, సాయికార్తీక్, శ్రీ సాయిచరిత, వర్షితెడ్డి, తాహెర్ అహ్మన్లు మొదటి ఐదు బహుమతులు అందుకున్నారని అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ తెలిపారు. మొత్తం 29మంది కన్సోలేషన్, 107మంది గోల్డ్ మెడల్స్, ఐదుమంది ప్రత్యేక బహుమతులు అందుకున్నారని ఇన్‌చార్జులు లక్ష్మి, సతీష్, పి.మానస తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, అకాడమిక్ ఎన్.వెంకట రమణ, ప్రైమరీ ఇన్‌చార్జి లక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే,కార్పొరేటర్ శంకుస్థాపనలు



నవతెలంగాణ-హయత్‌నగర్
నియోజకవర్గ పరిధిలో సుమారు80శాతం మేర అభివృద్ధి చేశామని ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుదీర్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ ల్లో అభివృద్ది పనులకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపనలు చేశారు. డివిజన్లోని వరదయ్య కాలనీలో సుమారు 20 లక్షల రూపాయల వ్యాయంతో నూతన సిసి రోడ్.శంకర్ నగర్ మెగాసిటీ స్కూల్ సమీపంలో దాదాపు 60 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు.హయత్ నగర్ గ్రామంలోని గుడాల బస్తి, రజక బస్తి, కాస్పాగ్ బస్తీల్లో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ శంకుస్థాపనలు వెంకటాద్రి నగర్ లో నిర్మించనున్న నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ సదుపాయం.

ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, కార్యదర్శి గోవిందచారి, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, జనార్ధన్, మధు సూదన్, లక్ష్మణ్, అరుణ్, బాలు నాయక్, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, ఆయా కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లాను మర్యాద పూర్వకంగా కలిసిన ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ - నవతెలంగాణ,ఎల్బీనగర్

అధికారుల తీరుతో బోడుప్పల్ అధోగతి పాలు

- **అవగాహన లేని పనులతో కుంటుపడిన అభివృద్ధి**
- **ప్రారంభోత్సవాలే కానీ పనులెక్కడ?**
- **కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ ఆగ్రహం**



నవతెలంగాణ-బోడుప్పల్
ఒకప్పుడు బోడుప్పల్ దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడించింది కానీ నేడు అదే బోడుప్పల్ కనీసం అవార్డుల లిస్టులో స్థానం దక్కించుకోవడం కూడా కష్టంగా మారింది అధికారుల తీరుతో బోడుప్పల్ అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడి పోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నాడు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ ఏర్పాటు సమయంలో అధికారుల కృషి కారణంగా బోడుప్పల్ దేశ వ్యాప్తంగా ఖ్యాతిని గడించిందని అదే బోడుప్పల్ నేడు అధికారుల అవగాహన లేనికారణంగా నేడు ఎక్కడ కూడా బోడుప్పల్ ప్రస్తావనే కరువైందని వాపోయారు.పాలక వర్గం ఏర్పాటైన నాటి నుండి ఇప్పటి వరకు రూపాయలు 43 కోట్లతో 258 తీర్మానాలు ఆమోదించినప్పటికి బోడుప్పల్ ప్రధాన రహదారుల దుస్థితి ఎందుకు మారటం లేదో అధికారులు సలహా ఇస్తే బాగుంటుందని ప్రశ్నించారు. బోడుప్పల్ కార్పొరేషన్ లోని ఏ ఒక్క ప్రధాన మార్గం కూడా సరిగ్గా లేదని పై సమస్యలకు ప్రధాన కారణం అధికారుల అలసత్వమేనని అన్నారు.

పై సమస్యల పరిష్కారానికి గాను ఈ నెల 31 శుక్రవారం నాడు కార్పొరేషన్ కార్యక్రమం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పడతం లోకేష్, కె.నరసింహ, బద్దుల సత్యనారాయణ యాదవ్, పులకండ్ల వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు తరలిన నగర నాయకులు

- **పి.సాయిబాబా నేతృత్వంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్ళు**



నవతెలంగాణ-సిటీబ్యూరో
టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ స్థాపించి 41 వసంతాలు పూరైన నేపథ్యంలో బుధవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నగర నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ముందుగా జిల్లా పార్టీ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా నేతృత్వంలో పార్టీ పతాక ఆవిష్కరణ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉందని అభిప్రాయపడ్డారు. టీడీపీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు ప్రజల కోసమే, ప్రజలతో మమేకమై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, భాస్కర్, కట్ట రాములు, పరుశు రామ్, నాగు నగేష్, జి.మధుసూధన్, రాంచందర్ గుప్త, పెంటం రాజు, సత్యనారాయణ, యాదగిరి, రవిగౌడ్, కిరణ్, ఎన్.అనిల్, చంద్రమోహన్ గౌడ్, సాయి, బాను ప్రకాష్, బిక్షపతి చారి, శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్
చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కొరకై నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ బన్నాల గీత బుధవారం జోనల్ కమిషనర్ పంకజకి వినతి పత్రాన్ని అందజేశారు. చిలుకనగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ రామాలయం నుండి శ్రీనగర్ కాలనీ వరకు బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్ నుండి శ్రీనగర్ కాలనీ వరకు, చిలుకనగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ టెంపుల్ వరకు, చిల్కానగర్ నాగదేవత టెంపుల్ ప్రాంతంలో, కల్యాణపురి టీచర్స్ కాలనీ నుండి సీతారామ కాలనీ ఎన్‌జీఆర్ఐ కాంపౌండ్ వాల్ వరకు సీసీ రోడ్ల పునర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. సీవరేజ్ లైన్ మరియు వాటర్ పైప్‌లైన్ పూర్తయిన సందర్భంగా వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు సీసీ రోడ్ల పునర్ నిర్మాణం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా 3 కోట్లతో సాంక్షన్ చేసిన హిందూ మోడల్ గ్రేవ్ యార్డ్ వెంటనే ఎస్టిమేట్స్ పంపి టెండర్ అయ్యే విధంగా చూడాలని ఈఈ నాగేందర్‌ని జోనల్ కమిషనర్ పంకజ ఆదేశించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.



ఫ్లోర్ లీడర్‌గా సూర్ణగంటి అర్జున్ రాంరెడ్డి

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిల్







నవతెలంగాణ-బడంగ్‌పేట్
రాష్ట్ర విద్య శాఖ మంత్రి పి.సబిత ఇంద్రా రెడ్డి ఆదేశం మేరకు బడంగ్‌పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన కార్పొరేటర్లు బడంగ్‌పేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్‌గా సూర్ణగంటి అర్జున్, కౌన్సిల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా యాతం పవన్ కుమార్ యాదవ్‌ను నియమించడం జరిగిందని పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి తెలిపారు. బుధవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కలసి నియామకపు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి కృషితో కోట్లాది రూపాయల నిధులతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్ద బావి శోభాఆనంద్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామిడి కవిత, రాంరెడ్డి, బీమిడి స్వప్న జంగారెడ్డి, సంరెడ్డి స్వప్న, వెంకట్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, జెనిగె భారతమ్మ, కొమురయ్య యాదవ్, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, లిక్కి మమత కృష్ణారెడ్డి, బోద్రమోని రోహిణి రమేష్, సుక్క శివకుమార్, కోఆప్షన్ సభ్యులు గుండోజు రఘునందన్ చారి, గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డి, మర్రి జగన్ మోహన్ రెడ్డి, ఈఎల్‌వి. జ్యోతి అశోక్, షేక్ ఖలీల్ పాషా, నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎవరి భూమైన మాకు చెందాల్సిందే'

కాదంటే మీరు కట్టలేరక్కడ

- **తమ భూమిలోకి దౌర్జన్యం చేశారని మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు**



నవతెలంగాణ-బోడుప్పల్
పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో తమకు చెందిన భూమిలో స్థానికంగా ఉన్న కొందరు అధికార పార్టీ నేతలు దౌర్జన్యంగా గుంజుకోవాలని చూస్తున్నారని బాధితులు యాదగిరి, నర్సింహ్మా ఆవేదన వ్యక్తం చేశారు. విష్ణుపురి కాలనీ, శ్రీపాద ఎన్‌క్లేవ్‌లో నడుస్తున్న వివాదంపై మరో వర్గం మంగళ వారం వివరణ ఇచ్చింది. సర్వే నంబర్ 122 పార్టు, 124 పార్టులలో ముస్లింలకు, వంశపారపర్యంగా వచ్చిన భూమని 1979లో లేఅవుట్ చేశారని తెలిపారు. దీనికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 125, 126, 127, 79లలో గల భూమిని పోగుల నర్సింహ్మారెడ్డి తన ల్యాండ్ 9 ఎకరాల 20గుంటలతో పాటుగా జమాల్‌కు తెలియకుండా ఆయన ల్యాండ్‌ను కలుపుకొని మొత్తం 16 ఎకరాల 20 గుంటల ల్యాండ్ 2 లే అవుట్లు చేశారని తెలిపారు. దీనిపై పోగుల నరసింహారెడ్డి దగ్గర కొనుగోలు చేసిన వారు.. కోర్టును ఆశ్రయించగా 1998-2000లో ఎంక్వైరీ కమిషన్ వేయాలని, అలాగే ఏడీ సర్వే చేయాలని కోర్టు తెలిపిందని, ఏడీ సర్వే రిపోర్టు కూడా ఈ భూమి జమాల్‌కు సంబంధించిందని తెలిపిందని తెలిపారు. లే అవుట్ 2016లో జమాల్ దగ్గర నుండి మల్లికార్జున్ రెడ్డి తీసుకున్నారని, వారి నుంచి మహేష్, నారాయణ, ఉషారాణి, రంగారెడ్డిలు తీసుకున్నారని తెలిపారు. వారి నుండి 2019లో గందమల్ల యాదగిరి, నర్సింహ్మా, అయిలయ్య, నాగేష్, సుమన్ గౌడ్, విజయ్ గౌడ్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నామని తెలిపారు. కోర్టు ఇచ్చిన తీర్పుతో పోలీస్ స్టేషన్లో స్థానిక ఎమ్మార్వోకు కాపీ ఇచ్చామని, దీంతో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని చెప్పినా వినకుండా కాలనీలోని ఉమా మహేశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మరికొంత మంది యథేచ్ఛగా క్రయవిక్రయాలు చేస్తూ నిర్మాణాలు కొనసాగిస్తున్నారన్నారు. దీనిపై అనేకమార్లు కమిషనర్ దృష్టికి తీసికెళ్లినా కూడా దృష్టిసారించకపోవడంతో డిప్యూటీ మేయర్, కొంతమంది కార్పొరేటర్ల దృష్టికి తీసుకెళ్లడంతో నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వవద్దని ఆపివేయడం జరిగిందన్నారు. ఇంతటితో ఆగకుండా కార్పొరేటర్లపై, డిప్యూటీ మేయర్‌పై నిందలు మోపుతూ వారిపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది తగదని, ఇటువంటి ల్యాండు సర్వే చేయడానికి సహకరించాలని, సర్వేలో ఎవరి భూమి అని తేలితే వారికి వదిలేద్దామని, దీనికి మీరు సిద్ధమా? అని బహిరంగంగా సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో గందమల్ల యాదగిరి, నర్సింహ్మాగౌడ్, నాగేష్, సుమన్‌గౌడ్, విజయ్‌గౌడ్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

పీఎస్‌లో ఫిర్యాదు...

తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించడమే కాకుండా తమపై దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై మేడిపల్లి సీఐ గోవర్ధన గిరి మాట్లాడుతూ ఇరువర్గాల వారి భూమి పత్రాలను పరిశీలించిన అనంతరం తప్పు ఎవరిది ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

నవతెలంగాణ 7
మల్కాజిగిరి
గురువారం 30 మార్చి 2023

ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే15వరకు సీపీఐ ఇంటింటి పాదయాత్ర

నవతెలంగాణ-కాప్రా



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 14వ తేదీ నుంచి మే15వరకు ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల మల్లేష్ తెలిపారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా బాల మల్లేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయన్నారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డీజీ. సాయిలు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, శంకర్, కె.ధర్మేంద్ర, లక్ష్మీ రచ్చ కిషన్, హరనాథ్ రావు, వెంకట్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్య ప్రసాద్, నాయకులు సల్మాన్, ప్రమీల, మాధవి, ఆర్.గిరిజ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కాప్రా



కుషాయిగూడ డివిజన్ పరిధిలోనిలోని చర్లపల్లి, రాంపల్లి, జవహర్ నగర్, యాప్రాల్‌లో గల ప్రభుత్వ పాఠశాలల్లో కుషాయిగూడ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లో అనవసరమైన యాప్‌లు ఇన్ స్టాల్ చేయవద్దని కోరారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలకు గురికావద్దని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డివిజన్ షిటీం హెడ్ కానిస్టేబుల్ బి శ్రీనివాస్, మహిళ పోలీస్ కానిస్టేబుల్ శిల్ప, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాలో 'పది' పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



జిల్లాలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పదో తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు, నిబంధనల ప్రకారం జిల్లాలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామనీ, ఈ విషయమై ఇప్పటికే సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. జిల్లా నుంచి పదో తరగతి పరీక్షలు రాసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామనీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను ఏప్రిల్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, సూచనలను పాటిస్తూ జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్తు, గాలి కోసం ఫ్యాన్లు, వెలుతురు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామనీ, ఆయా పరీక్ష కేంద్రాల్లో ఇతర మౌలిక సదుపాయాలు కల్పించినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 220 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో మొత్తం 44, 014 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు జిల్లా అధికారులతో ఇప్పటికే ముందస్తు సమీక్ష సమావేశాలు నిర్వహించామనీ, ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ వీసీలో జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఏసీపీ నరేష్ రెడ్డి, డీటీవో నరసింహ, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సేవలు అమోఘం



నవతెలంగాణ-కంటోన్మెంట్

అంగన్వాడీ టీచర్ల సేవలు అమోఘమైనవని అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ ఒకటో వార్డు నేతాజీ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందన్నారు. సికింద్రాబాద్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ సుజన మాట్లాడుతూ చిన్నారులకు పోషక ఆహార లోపం లేకుండా చిరు చిరుధాన్యాలు అలవాటు చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులతోపాటు చిన్నారుల తల్లిదండ్రులకు చిరుధాన్యాల వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. చిరుధ్యానాలను అలవాటు చేసుకోవటం ద్వారా చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చిరుధ్యానాలను తినటం ద్వారా శరీరానికి సరియైన పోషక విలువలు లభిస్తాయనీ, దీంతో పిల్లల శారీరక మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. పోషణ పక్షంలో భాగంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హేమలత, కళ, పావని, మంజుల, వాణి శ్రీలత, ఆశా వర్కర్లు పార్వతి, మల్లీశ్వరి, అంబిక, సరళ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి ఆర్టీసీ కాలనీలో రెండు రోజుల క్రితం చెత్త ఆటో కింద పడి చనిపోయిన బాలుడి కుటుంబ సభ్యులను బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి ఎదుట ఆడుకుంటున్న బాలుడు ప్రమాదవశాత్తు మృతి చెందటం బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి రూ.1,50,000 ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, గుండా నిరంజన్, సయ్యద్ మబ్బు, ఇబ్రహీం, నవాబ్, సంతోష్ గప్తా, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

ఫ్యాన్సీ నెంబర్లు ఈ వేలం..

- ఆర్టీఏకు రూ.22 లక్షల ఆదాయం : జేటీసీ పాండురంగ నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో



రవాణాశాఖకు ఫ్యాన్సీ నంబర్లు కాసులు వర్షం కురిపిస్తున్నాయి. తాజాగా ఖైరతాబాద్‌లోని ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్ల వేలంలో వాహనదారులు పోటిపడటంతో ఆశాఖ ఖజానాకు ఒక్కరోజే రూ.22,07,588 ఆదాయం సమకూరినట్టు జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (జేటీసీ) జె.పాండురంగ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్09 జీఏలో 9999 ఫ్యాన్సీ నంబర్‌ను వేలం పాటలో రూ.3,50,009కి కె.పి.వెంకట సుబ్బయ్య అనే వాహనదారుడు సొంతం చేసుకోగా.. ఎస్09 జీబీ 0006 అనే నంబర్‌కు ఎఎంఆర్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ రూ.2,13,116 వెచ్చించినట్టు తెలిపారు. టీఎస్09 జీబీ 0005 ఫ్యాన్సీ నంబర్‌ను స్టోన్ క్రాఫ్ట్ డెవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థ రూ.1,61,500 చెల్లించగా, టీఎస్09 జీఏ 9909 నెంబర్‌ను ఏఆర్కే మార్కెటింగ్ నిర్వాహకులు రూ.1,15,559 చెల్లించి దక్కించుకున్నారు. టీఎస్ 09 జీబీ 0090 నెంబర్‌ను బెవేగో వెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రూ. 1,0,1000 చెల్లించినట్టు ఆయన తెలిపారు. మొత్తంగా ఈ వేలం ద్వారా ఖైరతాబాద్ ఆర్టీఏకు రూ.22,07,588 ఆదాయం సమకూరినట్టు తెలిపారు.

దమ్మాయిగూడ మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ బహిష్కరణ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ 13, 14, 15 వార్డులకే అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ మిగతా వార్డుల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు, కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు ముగ్గురు కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ నివేదికలో కేవలం 13, 14, 15 వార్డులకే నిధులు కేటాయించారనీ, మూడు వార్డులు అభివృద్ధి చెందినటట్టు, మిగతా వార్డుల్లో అభివృద్ధి జరగడం లేదనీ, ఇది పూర్తిగా అన్యాయమనీ, 14 మంది కౌన్సిలర్లు బడ్జెట్ సమావేశాన్ని బాయ్‌కట్ చేసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసనకు దిగారు. ప్రతి బడ్జెట్లోనూ (బడ్జెట్ నివేదిక, ఇతర బడ్జెట్) కేవలం 13, 14, 15 వార్డులకే నిధులు కేటాయిస్తున్నారని చైర్మన్ ఏకపక్ష నిర్ణయంపై మండిపడ్డారు. ఈ విషయాన్ని మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లి మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి అభివృద్ధికి పాటుపడతామని వారు తెలిపారు. బడ్జెట్‌ను రూపొందించడంలో అవకతవకలు ఉన్నాయని ఆరోపించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



పుట్టిన గ్రామంలోని పేదవారిని ఆదుకుంటూ సేవ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గుర్రం శ్రీధర్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. కీసర మండలం పరిధిలోని కీసర గ్రామానికి చెందిన గుర్రం శ్రీధర్ రెడ్డి కీసర గ్రామంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి రూ.10వేల ఆర్థిక సహాయం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. కీసర గ్రామానికి చెందిన పుట్ట శ్రీనివాస్ గౌడ్, కోమలి మురుగేష్, కీసరగుట్ట ఒంటి పులి శ్రీను, కీసరగుట్ట చిన్నారి పురాణం భువన, ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున నాలుగు కుటుంబాలకు రూ.40వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చినింగని బాల్ రాజు, బీఆర్ఎస్ మండల మీడియా సెల్ అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బీఆర్ ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, మిట్టపల్లి రాఘవేందర్ గౌడ్, నర్సింగ్, రాగుల సాయి, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు సత్యనారాయణ కాలనీ రెడ్డు నెంబర్ 10, 11లో మున్సిపల్ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అభివృద్ధి పనులను చేసేందుకు నిరంతరం పాలకవర్గం కృషి చేస్తుందన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

133 మచ్చ బొల్లారం డివిజన్‌లో కొత్త పార్కుల అభివృద్ధి, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు సమర్పణ తదితర కార్యక్రమాలు చేపట్టాలని కార్పొరేటర్ జితేంద్రనాథ్ కోరారు. బుధవారం ఆయన జెడ్‌సి మమతను కలిసి వినతిపత్రం అందజేశారు. కొన్ని కాలనీల్లో ఆక్యుపెన్సీ పెరిగిన రోడ్లపై ఆయన చర్చించారు. ఐస్ ఫ్యాక్టరీ - సాయి బందావన్ రోడ్డు నిలిచిపోయిందనీ, ఎస్ ఎన డీపీ /బాక్స్ డ్రెయిన్లు, వివిధ లింక్ రోడ్లు వంటి ఇతర పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. దీనికి జెడ్సీ, అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం మూడోట్ ఫైనాన్స్ కంపెనీ ప్రారంభించారు. ఇటీవల తుర్కపల్లిలో నూతనంగా చేపట్టిన యూజీడీ, ఓపెన్ జిమ్, రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, డబ్ల్యూఐ హరి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, శోభన్, వెంకటేష్ యాదవ్, కొండల్ రెడ్డి, రామకృష్ణ, వెంకట్, దేవేందర్, సందీప్, నర హరి, చారి, జితేందర్, అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి కల్యాణంలో పాల్గొనండి

నవతెలంగాణ-కాప్రా



మారుతీ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో జరిగే శ్రీరామనవమి కళ్యాణంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు ధీరావత్ హనుమత్ నాయక్, మారుతీ కాలనీ అధ్యక్షులు పలుగుల మహేందర్, ఆలయ చైర్మన్ భాగోతు మల్లయ్య, సెక్రెటరీ గుగులోతు నర్సింహ నాయక్, ట్రెజరర్ పలుగుల రమణ, కాలనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, కాలనీ ప్రచార కార్యదర్శి గంగుమల్ల మధుసూధన్ రెడ్డి, కాలనీ వాసులురెడ్డి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం అభినందనీయం

నవతెలంగాణ-కాప్రా



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ప్రస్తుత గవర్నర్ చింతల వెంకట నారాయణ రెడ్డి సతీమణి వనజ ఇటీవల బ్రెయిన్ డెడ్ కావడంతో చనిపోయారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు చింతల వనజ అవయవాలను దానం చేశారు. బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి చింతల వెంకట నారాయణ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాటి వారికి పునర్జన్మ నిచ్చేలాగా అవయవదానం చేయడం అభినందనీయమన్నారు.



ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి అవగాహన

నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో సర్వేజనా ఫౌండేషన్, నిర్మాణ్ ఫౌండేషన్ ఆద్వర్యంలో విధుల గురించి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి, బి. ప్రకాష్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కి అవగాహన కల్పించారు. డాక్టర్ వేణు గోపాల్, డాక్టర్ సఫీ ఈ అవగాహన ప్రోగ్రాం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సబ్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, మహేందర్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో స్టార్టప్ కంపెనీల యాక్సిలరేషన్ ప్రోగ్రామ్

నవతెలంగాణ - హైదరాబాద్

గేమింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- కంప్యూటర్ విజన్‌లో భారతదేశం అంతటా ఉన్న అంకుర సంస్థల కోసం ఆరు నెలల యాక్సిలరే షన్ ప్రోగ్రామ్ ఇమేజ్ సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, హైదరాబాద్ క్యాంపస్‌లోని ఈరోజు ప్రారంభమైంది. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, తెలంగాణా ప్రభుత్వం సంయుక్త చొరవ తో ఇమేజ్ సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ ఆరు నెలల యాక్సిలరేషన్ కార్యక్రమంలో 23 అంకుర సంస్థలు ఇమేజ్ సి.ఓ.ఈ. వారికి సంబంధిన హైదరాబాద్ క్యాంపస్‌లో పాల్గొన్నాయి. సానుకూల సామాజిక ప్రభావం- స్థిరమైన వ్యాపార నమూ నాను సృష్టించే వారి సామర్థ్యం ఆధారంగా భారతదేశం అంతటా ఉన్న ఈ అంకుర సంస్థలను ఎంపిక చేయడం జరిగింది.

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE, CUM XII ADDL METROPOLITANMAGISTRATE, CYBERABAD R.R.DISTRICT. AT: RAJENDRA NAGAR
O.S.NO. 97 OF 2023

Between:
Smt. Monala Anjamma W/o Late Monala RamChander Rao Aged about 92 years, Occ: Home Maker,R/o H. No: 4-6-90/2/1, East Woods Apartments,Tejaswini Nagar Colony, Near Trinity ChurchAttapur, Telangana.PIN-500048 ...Plaintiff
AND
1.The Tahsildar,Rajendranagar,Mandal, RangaReddy Dist.
2. All Concerned ....Defendants

To whom so ever it May Concern
Please take Notice that the Petitioner filed the above Original Suit seeking of declare the Smt. Monala Anjamma as the legal heir of Late R.Sakku Bai @ Sakku Bai living behinds Plaintiff herein as his legal heir the above case stands posted to 13 th April 2023. In case anybody has any right or interest to objection in above said Original Petition shall appear before the above Hon'ble Court at 10-30 AM on 13.04.2023 either in person or through counsel with all documentary evidence in support of their claim or objection, failing which the matter will be decided by the Hon'ble Court in accordance with law.

(BY ORDER OF THE COURT)
PALLE RAJASHEKAHR
Advocate.
H.NO:13-6-460/19,MaheshNagar, ShivaBagh, Gudimalkapur, Hyd.

IN THE COURT OF THE HON BLE VII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT , AT :HYDERABAD
I.A. No: 802 of 2022
IN
O.S No.655 OF 2015

Between:
Smi. Jeelani Begum Died per Lrs And Othrs ...Petitioner/Plaintiff
AND
The Telangana N.G.Os Co Operative Housing Building Society and Others ....Respondents/Defendants

To,
1. The Telangana N.G.Os Co Operative House Building Socociety Ltd,Having Office at 13, Bachelors Orts,Jawaharlal Nehru Road, Mozamjahi Market, Hyderabad.
2. Mahboob Ali,S/o not known to the Aged about Major, Oce: Nil R/o H.no. 19-2-125/4/A/1, Indira Nagar, Tadbun, Hyderabad.

Please take notice that the above named Petitioner has filed a Condone delay petition in the above OS to condone the delay of 1845 days in filing the petition allow the Petitioner no 3 to 7 to come on record to the present suit as legal heirs of deceased Plaintiff no 2 and the same is posted for your appearance on 13-04-2023 at 10.30 AM before the aforementioned court. If you failed to appear, the court will proceed to determine the matter on merits

By the order of the Hon'ble court
Mohd Osman Shaheed
Advocate
Off:Ymca Lane,Bogulkunta Abids, Hyd-1,Ph:9390033484

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE -CUM-IV ADDL. METRO POLITAN MAGISTRATE, MEDCHAL - MALKAJGIRI DISTRICT, UPPAL, AT L.B.NAGAR
O.S.NO.197 OF 2023

Between :
Mrs.Khatija Parveen ....Plaintiffs
AND
1. The Tahsildar, Ghatkesar Mandal
2. Whomsoever it my concern ....Defendants

To,
Whomsoever it my concern .....Defendant No.2

It is Inform to the General Public that the above named plaintiffs have filed a suit for declaration to declare the plaintiffs are the legal heirs of Late Mohammed Abdul Khader and Successors of the Property i.e.Open Land in **Plot No.1029 in Survey No.104,105,106,107,137 and 138 admeasuring 300 Sq.yards or 250 Sq. meters situated at Srinidhi Enclave, Kondapur Village and G.P. Ghatkesar Mandal, R.R.District and bounded by NORTH : Plot No.1028, SOUTH : 60ft. Wide Road, EAST: 30ft, wide Road, WEST: Plot No.1010,** and the same is stands posted to 24-04-2023 if anybody having any objection in the above suit shall appear to 10.30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
A.Y.VISHESH KUMAR
Advocate
17-1-380/28, Opp. Indo English School, Santhosh Nagar, Hydrabad-59, T.S
Cell No. 9348241970

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No. 3670 of 2021

Between:
Union Bank of India, [A Govt. of India undertaking] [formerly]Andra Bank rep.by Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. ...Plaintiff.
And
Mrs. Pragnya Muthyal, W/o. Muthalshirish, Aged about 30 years Occ: Business, H.No. 9-5-330. Raja Reddy Nagar, Road No.7A, Champapet, Near Kakatiya Central School, Hyderabad-500 059.
Or
Mrs. Pragnya Muthyal, W/o. Muthalshirish, H.No. 18-8-278/36,Rakshapuram Colony, Chatrinaka, Hyderabad-500002. .....Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 3670 of 2021on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 1,90,394.99 to your credit card no. 6528-6300-1468-3001. You are therefore directed to appear in person or through Advocate on 3.4.2023 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

//AS PER THE COURT ORDER//
M.V.Nagaraj
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18, Chikkadapalli,Hyderabad.
Cell:98496-66587

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. METROPOLITAN MAGISTRATE, AT: HAYATNAGAR
O.S.NO: 674 OF 2021

BETWEEN:
Kunta Savitha ..... Plaintiff
AND
1) Gaddam Babaiah & 6 others .... Defendants

To
Defendant No.5
Smt. Yelamela Rani, W/o. Y. Bikshapathi Yadav, Aged about 39 years, Occ: Household, R/o. H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura, Hyderabad-500023

Whereas the plaintiff filed the above suit against you also for Declaration & Consequential Injunction. The above suit is posted to 18-04-2023 for your appearance by the Hon'ble Court and the Hon'ble Court is summoned you to appear either in person or through your pleader on 18-4-2023 at 10.30 a.m. before the Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
Krishna Murthy Devarakonda, Naraharisetty Mohan Venkata Chalam, ADVOCATES,
Flat No. G-7, Plot No.47, Badam Saroornagar Complex, HUDA Complex, Saroor Nagar, Hyderabad- 500 035, Cell: 9491877864, 9618019869

IN THE COURT OF THE XXV ADDITIONAL CHIEF JUDGE ; CITY CIVIL COURT HYDERABAD
A.O.P.No. 223 OF 2022

Between :
M/s. Maheshwari Square Constructions ...Petitioner
AND
Ms. Mytrae Meliana @ Ms. Mytrae Reddy & others ...Respondents

To
Ms. Mytrae Meliana @ Ms. Mytrae Reddy D/o. Sri B.G.K. Reddy, aged about 58 years Occ: service, R/o. 8-2-287/11/1, Road No.14 Banjara Hills, Hyderabad - 500 034. ...Respondent No.1

Whereas above named petitioner filed petition against the respondents. You are hereby required to appear in this Court on the 11 th day of April, 2023 at 10-30 A.M. forenoon in person or by pleader duly instructed and able to answer all material questions relating to above proceedings. Also take notice that in default of your appearance on the above said day the issue will be settled and that the petition heard and determined in your absence. You shall also bring with you or send by your pleader any document which petitioner desire to inspect on which you intend to reply in support of defence.
You are required to file a written statement in Court.

(BY ORDER OF THE COURT)
M/s. SHYAM S. AGRAWAL
L. Praveen Kumar, L. Pradhan Kumar, advocates
101, R.K. Residency, 3-6-237/1, Street No.15,Himayatnagar, Hyd-29, Telangana.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDL. METROPOLITAN MAGISTRATE AT: HAYATNAGAR
O.S.NO: 675 OF 2021

BETWEEN:
Vuppala Gurunadham ..... Plaintiff
AND
1) Gaddam Babaiah & 6 others .... Defendants

To
Defendant No.5
Smt. Yelamela Rani, W/o. Y. Bikshapathi Yadav, Aged about 39 years, Occ: Household, R/o. H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura, Hyderabad-500023

Whereas the plaintiff filed the above suit against you also for Declaration & Consequential Injunction. The above suit is posted to 18-04-2023 for your appearance by the Hon'ble Court and the Hon'ble Court is summoned you to appear either in person or through your pleader on 18 -4-2023 at 10.30 a.m. before the Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
Krishna Murthy Devarakonda, Naraharisetty Mohan Venkata Chalam, ADVOCATES,
Flat No. G-7, Plot No.47, Badam Saroornagar Complex, HUDA Complex, Saroor Nagar, Hyderabad- 500 035, Cell: 9491877864, 9618019869

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, R.R. DISTRICT AT: L.B. NAGAR
O.S. No. 393 OF 2019

Between:
Govind Ram Agarwal and other ...Plaintiffs
And
M/s FABS ENCLAVE and others ...Defendants

To,
1. M/s FABS ENCLAVE a partnership Firm having its Office at Flat No. 102, First Floor, CETS Complex, Chaitanyapuri, Dilsukhnagar, Hyderabad Rep. by its Managing Partners A.Srikanth and S.Yadagiri
2. A.Srikanth S/o Dr. A.Pentaiah, aged about 39 years, Occ: Business, Resident of H.No. 1-9-6/1, Dwarkapuram, Colony, Dilsukhnagar, Hyderabad

Take notice that the Plaintiff has filed the Suit O.S.No. 393 of 2019 on the file of the I Addl. District Judge, R.R.District, L.B. Nagar for Specific Performance of Contract and other reliefs and you are arrayed as Defendant No.1 and 2 in the said suit. You are required to enter appearance personally or through duly instructed counsel on 20-04-2023 at 10:30 a.m. in the said court. On your failure to appear on the said date you will be set ex-parte and the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT
Manish Kumar Agarwal
Advocate
Counsel for the Plaintiff
Flat No. 107, I Floor, Ratan Vatika, 21-2-442, Mitti Ka Sher, Charkaman, Hyderabad – 500 002
M. 9848027336, E. mka.adv@gmail.com

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDL. METROPOLITAN MAGISTRATE AT : HAYATNAGAR
O.S.NO: 676 OF 2021

BETWEEN:
1. Vuppala Rakesh
2. Vuppala Arun Kumar ..... Plaintiffs
AND
1) Gaddam Babaiah & 6 others .... Defendants

To
Defendant No.5
Smt. Yelamela Rani, W/o. Y. Bikshapathi Yadav, Aged about 39 years, Occ: House hold, R/o. H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura, Hyderabad-500023

Whereas the plaintiff filed the above suit against you also for Declaration & Consequential Injunction. The above suit is posted to18-04-2023 for your appearance by the Hon'ble Court and the Hon'ble Court is summoned you to appear either in person or through your pleader on 18 -4-2023 at 10.30 a.m. before the Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
Krishna Murthy Devarakonda, Naraharisetty Mohan Venkata Chalam, ADVOCATES,
Flat No. G-7, Plot No.47, Badam Saroornagar Complex, HUDA Complex, Saroor Nagar, Hyderabad- 500 035, Cell: 9491877864, 9618019869

IN THE COURT OF THE HON"BLE II ADDL SENIOR CIVIL JUDGE -CUM- IIADDL ASSISTANT SESSIONS JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
I.A. 332 of 2021
in
O.S. No. 723 of 2022

Between:
M. Madhusudan Reddy. ...Plaintiff
And
M. Buchi Reddy & another ... Defendants

To
1. M. Amarendar Reddy,S/o Late M. Prathap Reddy,Age 60 years, Occ: Agriculture,R/o. H.No. 4-3, Pratapa Singaram Village,Ghatkesar Mandal, Medchal Malkajgiri District- 500088.
2. P.Rajesekhar, President,Sri Bhavani Nagar Welfare Association,R/o H.No. 3-4-63/8/E/1, Aravind Nagar,Ramanthapur, Amberpet Hydrabad- 500013
3. M/s K.K. Colony,Rep. by its President, Rajeshwar, S/o Narsimha,R/o H.No. 2-2-646/1/1/3,Doodle House, Bagh Amberpet Hyderabad.- 500013 ... Defendant No' 5, 8, 11.

WHEREAS the above Named Petitioner/ Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2. You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 24 th day of April 2023 at 10:30 O' Clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined exparty.

(BY ORDER OF THE HON'BLE COURT)
V.V.RAMANA &T.SWAMI
Advocates
#Flat No.303, 6-2-969, In-Tech Residency Apts, Khairatabad,Hyderabad – 500004.

బంజారాహిల్స్‌లో దారుణం.. బాలికపై లైంగికదాడికి యత్నం

నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు నాలుగేండ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నించాడు. దాంతో పోలీసులు అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంజారాహిల్స్‌లో నాలుగేండ్ల చిన్నారి బయట ఆడుకుంటుండగా నిందితుడు ఆమె దగ్గరికి వెళ్లాడు. చాకెట్ల ఆశచూపి ఎవరూ లేని ప్రదేశానికి తీసుకెళ్లి ఓ ఆటోలో చిన్నారిపై లైంగికదాడికి చేసేందుకు యత్నించాడు. అయితే బాలిక గట్టిగా ఏడవడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. బంజారాహిల్స్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం



నవతెలంగాణ- సుల్తాన్ బజార్

అన్ని వర్గాలకు సముచితంగా ప్రభుత్వం స్థానం కల్పించడం జరుగుతుందని మంత్రి తలసాని శ్రీ నివాస్ యాదవ్ అన్నారు. చుడీబజార్ హరిజనసేవక్ మండలి భవనం అదనపు అంతస్తు నిర్మాణం కోసం రూ. 40లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్ష, కార్యదర్శితోపాటు కార్యవర్గ సభ్యులతో బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఎం. ఆనంద్ కుమార్ గౌడ్ మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వారికి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్య దర్శి జి. నందు కుమార్, అధ్యక్షులు మిద్దె కష్ణ, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, టి.దేవేందర్,

కదం తొక్కుతూ హైదరాబాద్‌లోకి..

- నగరంలోకి జన చైతన్య యాత్రలు
- ఘన స్వాగతం పలికిన జిల్లా నాయకులు
- ఇందిరాపార్క్ వద్ద ముగింపు సభకు తరలిన మూడు యాత్రుల



నవతెలంగాణ-తుర్కయాంజల్/ఓయూ/సుల్తాన్ బజార్

సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో చేపట్టిన మూడు జనచైతన్య యాత్రలు బుధవారం కదంతొక్కుతూ హైదరాబాద్‌లోకి ప్రవేశించాయి. ఈ యాత్రలకు నగరంలోని పలు చోట్ల పార్టీ జిల్లా నాయకుల నుంచి ఘన స్వాగతం లభించింది. అలాగే పలు చోట్ల బైక్ ర్యాలీలు నిర్వహించారు.

సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు నేతృత్వంలో సాగుతున్న యాత్రలో భాగంగా బుధవారం తుర్కయంజాల్‌లోని రాగన్నగూడలోని రాజీవ్ గృహకల్పలో ఆ పార్టీకి సంబంధించిన నూతన జెండాను యాత్ర రథ సారథి, కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆవిష్కరించారు. అనంతరం తుర్కయంజాల్ చౌరస్తా వద్ద జరిగిన సభలో పార్టీ వారు మాట్లాడారు. మోడీ, అమిత్‌షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ కోట్లాది మందిని పేదలుగా మార్చారన్నారు. దేశమంటే, అదాని, అంబానీ సొత్తుగా మార్చేశారన్నారు. నూనెలు, గ్యాస్ , పెట్రోలు, డీజిల్ తో సహా అన్ని రకాల సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి కాడిగల భాస్కర్, కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, బోడ సామెల్, డి జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్, సీహెచ్ జంగయ్య, శ్యాంసుందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆలంపల్లి నరసింహ, రావుల జంగయ్య, ఏర్పుల నరసింహ, గోరింకల నరసింహ, రామకృష్ణా రెడ్డి, ప్రకాష్ శరత్, కొందిగారి శంకర్, ఎన్ యాద గిరి, లక్ష్మయ్య, సత్యనా రాయణ, శారద, శివప్రసాద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. అనం తరం యాత్ర అబ్దుల్లా పూర్‌మెట్, హయ త్‌నగర్, ఎల్బీనగర్, మలక్‌పేట్ మీదుగా కోఠి చేరుకుంది. కోఠి ఉమెన్స్ కళాశాల వద్ద సీపీఐ(ఎం) సౌత్ జిల్లా నాయకులు శ్రావణ్ కుమార్, కే జంగయ్య, కోటయ్య, అంజయ్య, హనుమం తులు స్వాగతం పలికారు. అనంతరం అబిడ్స్ మీదుగా ఇందిరాపార్క్‌కు ర్యాలీ తరలివెళ్లింది. కోఠి, సుల్తా న్ బజార్, అబిడ్స్, గోషామహల్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) జెండాలతో, తోరణాలతో నిండిపోవడంతో ప్రజలను ఆకర్షించింది







ఇక సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య నేతృత్వంలో సాగుతున్న మరో జనచైతన్య యాత్ర బుధవారం ఈసీఐఎల్‌లో ప్రారంభమై లాలాపేట్‌కు చేరుకుంది. ఈ యాత్రకు సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బృందానికి నాయకత్వం వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైం దన్నారు. 9 సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలం భిస్తూనే ఉందన్నారు. ఇచ్చిన వాగ్దానాలు ఏమాత్రం నెరవేర్చక దేశ ప్రజల ఆదాయాలు దోచుకోవడం, సహజ సంపదను బడా బాబుల కు కట్టబెట్టడం చేస్తోందన్నారు పార్టీ మేడ్చల్ జిల్లా సెక్రెటరీ సత్యం హైదరాబాద్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, రాజన్న, శ్రీనివాస రావు, నగర కమిటీ సభ్యులు, సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ ఎం అజయ్ బాబు, ఏం మారన్న, నరేష్, కిరణ్, జాన్, నాయకులు మహేందర్, ఆర్ మల్లేష్, ప్రవీణ్, కపాకర్ పాల్గొన్నారు.

అలాగే సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ వర్గ సభ్యులు జాన్ వెస్లీ నేతృత్వంలో సాగుతున్న మరో జనచైతన్య యాత్ర బచంద్రాయ ణగుట్టలో ప్రారంభమై చార్మినార్, అఫ్జల్ గంజ్, గాంధీభవన్ మీదుగా ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభకు చేరుకుంది. పాతబస్తీ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో చంద్రాయణ గుట్ట చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరారు. ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్వీ రమ, వై సోమన్న, ఆశన్నలు ప్రారంభించారు.





అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్
- అన్ని నియోజకవర్గాలకు సికింద్రాబాద్ ఆదర్శం : బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ దాసోజు శ్రవణ్



నవతెలంగాణ-ఓయూ

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు.అన్ని నియోజకవర్గాలకు సికింద్రాబాద్ ఆదర్శమని తెలిపారు. సితాఫల్ మండీ డివిజన్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం బుధవారం సితాఫలమండీలో నిర్వహించారు. బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్, సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ఎస్ యువ నేతలు తీగుల్ల కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, నాయకులు కరాటే రాజు, సమన్వ య కర్తలు జలంధర్ రెడ్డి, రాజ సుందర్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రసంగిస్తూ సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిదుతున్నామని తెలిపారు. కార్యకర్తల శ్రమ, కష్టిని విస్మరించబోమని అన్నారు. డాక్టర్ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ దేశానికే రాష్ట్రం తలమానికంగా నిలుస్తోందని అన్నారు. ప్రతిపక్షాలు కేవలం ఎన్నికలు, రాజకీయ ప్రయోజనాలకే పాకులడుతున్నాయన్నారు. రాష్ట్రానికీ మరో సారి కేసీఆర్ నాయకత్వం అవసరమన్నారు. అభివృద్ధిలో, ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించడంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ కృషి ఆదర్శంగా ఉందని ప్రశంసించారు. కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ 50 సంవత్సరాల్లో చేపట్టని ఎన్నో పనులను కేవలం స్వల్ప వ్యవధిలో చేపట్టిన ఘనత సికింద్రాబాద్‌లోనే ఉందని అన్నారు. తలసాని సాయి కిరణ్ యాదవ్ మాట్లా డుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటుకుంటుందని అన్నారు.బీఆర్ఎస్ యువ నేతలు తీగుల్ల కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్ లు మాట్లాడుతూ సికింద్రాబాద్‌కు తమ పార్టీ కంచుకోటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతకాన్ని పద్మారావు గౌడ్, డాక్టర్ దసోజు శ్రవణ్ లు ఆవిష్కరించారు.

ఇండ్ల పట్టాలు అందజేసిన డిప్యూటీ స్పీకర్



మారేడుపల్లి మండలంలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 58 ప్రకారం 60, 120 గజాలలో అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలను బుధవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పంపిణీ చేశారు. సితాఫల్ మండీలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 31 మంది లబ్దిదారులకు కలెక్టర్ కార్యాలయం ద్వారా మంజురైన పట్టా పత్రాలు, క్రమబద్దీకరణ ఉత్తర్వులను అందించారు. కార్పొరేటర్లు లింగాని ప్రసన్న లక్ష్మి, సామల హేమ, కంది శైలజ, నేతలు తీగుల్ల కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, జలంధర్ రెడ్డి పాల్గొన్నారు. పేద ప్రజల ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 58 ద్వారా అర్హులైన వారికి ఇండ్ల పట్టాలివ్వడానికి కృషి చేస్తోందన్నారు.

ముషీరాబాద్‌లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ - అడిక్ మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ బండ మైసమ్మ నగర్‌లో రూ. 22 లక్షల వ్యయంతో వాటర్ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కవాడిగూడ డివిజన్‌లో బండ మైసమ్మ నగర్‌లో గత సంవత్సరాల కాలంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్య పరిష్కారం కోసం నిరంతరం కషి చేయడం వలన ఇప్పుడు సాధ్యమైంది అన్నారు. అతి త్వరలో పనులు ప్రారంభించి పూర్తిచేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ ప్రజల అధైర్యపడవద్దని, ప్రజా సమస్యల పరిష్కారనికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయి క్రిష్ణ, బీఆర్ఎస్ నాయకులు రామచందర్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, ఎస్ యాదగిరి, సంతోష్, లవ్ కుమార్, రాజేష్, శ్రీహరి, మహేష్, హనుమాన్ టెంపుల్ చైర్మెన్ రాజ శేఖర్ గౌడ్, ప్రవీణ్, దుర్గా స్వామి, మాధవి, సుశీల, జలమండలి అధికారులు డీజీఎం కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు 344 కేంద్రాలు ఏర్పాటు



- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఏప్రిల్ 3 నుంచి 13వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 344 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం డైరెక్టర్ స్కూల్ ఎడ్యూకేషన్ నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో మొత్తం 344 కేంద్రాలలో పరీక్షలు జరగనున్నాయని, సుమారు 72,114మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణీ, టాస్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పరీక్ష పత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం,



నవతెలంగాణ-అడిక్‌మెట్

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జి, సీబీఐతో విచారణ జరిపించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యానగర్ బీసీ భవన్‌లో బుధవారం దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతుగా ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్,ప్రొఫెసర్ కోదండరామ్‌లు హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేపర్ లీకేజీ విషయంలో సీఎం కేసీఆర్ ఎందుకు పెదవి విప్పడం లేదని ప్రశ్నించారు. తెలిసిన వాళ్ల ఉన్నారు.. వారందరూ పాస్ కావాలని సీఎం కేసీఆరే ఆదేశాలు ఇచ్చి మరి పేపర్‌ను లీకేజీని చేయించారని అనుమానం వస్తుందన్నారు. పేపర్ లీకేజీ విషయంలో మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా మాట్లాడుతున్నారన్నారు. అమరుల త్యాగం గురించి తెలియకుండా తెలంగాణ విద్యార్థుల పై, పేపర్ లీకేజీ విషయంలో మంత్రులు వ్యంగ్యంగా మాట్లాడడం దారుణమన్నారు. తెలంగాణ ప్రభుత్వం దొడ్డి దారిన ఇదే అధికారులతో మళ్లీ పరీక్ష పెడుతామని అనడం మరో దారుణానికి కుట్ర లేపుతున్నట్టేనని ధ్వజమెత్తారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పేపర్ లీకేజీలో అధికారుల తప్పిదం కనిపిస్తున్నదన్నారు. ప్రభుత్వం స్పందించి పేపర్ లీకేజిపై దర్యాప్తును చేయిం చాలని డిమాండ్ చేశారు. ఎర్ర సత్యనారాయణ మాట్లా డుతూ పేపర్ లీకేజీపై మంత్రి కేటీఆర్.. అయితే అయింది ఇప్పడేంటి అని చాలా సింపుల్ గా అనడం దారుణమన్నారు. పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు నీల వెంకటేష్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, నాయకులు అనంతయ్య, గుజ్జ సత్యం, లాల్ కృష్ణ, రామకృష్ణ, దీపికతో పాటు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

'డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 31న జరిగే దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రథమ మహా సభలను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల కుమార్ కోరారు. బుధవారం రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జేరిపోతుల కుమార్ మాట్లాడుతూ ఈ మహా సభలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 600 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. దళితులకు ప్రధానంగా భూమి, ఉపాధి, ఆహార భద్రత, విద్యా, వైద్యం, మహిళా, సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలు, కులోన్మాదం, మతో న్మాదం వంటి సమస్యలపై ఈ మహా సభల్లో చర్చించ బోతున్నట్టు పేర్కొన్నారు.దళితులపై జరుగుతున్న దాడులు, ఆకత్యాలు, లైంగికదాడులు హత్యలకు నిరసనగా డి. హెచ్. పి.ఎస్ ఇతర దళిత సంఘాలను కలుపుకుని, ఐక్య ఉద్యమాలు చేసేందుకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మహా సభల్లో భవిష్యత్ పోరాటాలు, కార్యాచరణ రూపొందించనున్నట్టు చెప్పారు. డి.హెచ్.పి.ఎస్ నాయ కులు, కార్యకర్తలు మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. సమితి నాయకులు మారుపాక అనిల్ కుమార్, కాంపల్లి శ్రీనివాస్, పంది రమేష్, జోగు రాములు, గడ్డం కుమార్, చందర్, యాదగిరి, తోకల కుమార్, పి.అంజనేయులు, సిహెచ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు భరోసా

- రాష్ట్రంలో 80 వేల కృతిమ అవయవాలు పంపిణీ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. మహవీర్ సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్యాంపులను నిర్వహించి అవసరమైన వారిని గుర్తించి కృతిమ అవయవాలను వారికి సరిపో యేలా కొలతలు తీసుకొని 12 గంటల్లో వారికి సరిపోయే అవయవా లను దివ్యాంగులకు ఉచితంగా అందిస్తున్నారు.అలాగే దివ్యాంగులకు అవసరమయ్యే వారికి విల్‌చైర్లు అందిస్తున్నారు. అందులో భాగంగా కింగ్ కోఠి జిల్లా దవాఖానలో ఆవరణలో గల భగవాన్ మహవీర్ దివ్యాంగ సహాయత సమితి ఆధ్వర్యంలో ఉచి తంగా కృతిమ అవయవాలను దివ్యాంగులకు పంపిణీ చేస్తున్నారు. కృతిమ అవ యవాలు అవసరం ఉన్న వారు కింగ్ కోఠి జిల్లా దవాఖాన ఆవరణలోని మహవీర్ దివ్యాంగ సహాయతా సమితి సభ్యులను సంప్రదించాలని కార్యదర్శి ఇందర్ జైన్ కోరారు. కృతిమ అవయవాలు అవసరమయ్యే దివ్యాంగులు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్ వెంట తీసుకురావాలని సూచించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 80 వేల మందికి ఉచితంగా కృతిమ అవయవాలను పంపిణీ చేశామని చెప్పారు.

సాహిత్యంలో ప్రొ. రామకృష్ణారెడ్డికి పద్మశ్రీ రావడం సంతోషకరం

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక కు చెందిన ప్రొ. బండి రామకృష్ణారెడ్డికి అత్యున్నత పద్మశ్రీ పురస్కారం రావడం మన రాష్ట్రానికి, తార్నాక డివిజన్‌కు ఎంతో గర్వకారణం అని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి అన్నారు. ఉగాది పండుగ రోజు న ప్రొ. బండి రామకృష్ణారెడ్డికి పద్మశ్రీ పురస్కారం వచ్చిన సందర్భంగా బుధవారం తార్నాకలోని ఆయన నివాసానికి వెళ్లిన డిప్యూ టీ మేయర్ దంపతులు రామకృష్ణారెడ్డి ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు మన తార్నాక డివిజన్ ప్రొఫెసర్ డాక్టర్ బండి రామకృష్ణకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నో ఏండ్లుగా కష్టపడిన వారికి ఆలస్యంగా నైనా పద్మశ్రీ అవార్డు వరించడం ఆయన కృషికి దక్కిన ప్రతిఫలం అన్నారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. 16 సంవత్సరాలుగా తాను దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఆదివాసీలను కలిసి వారితోనే ఉండి వారి భాషను తెలుసుకొని తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో డిక్షనరీ రాయడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అంజి, గాయత్రి అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు బండి గణేష్, సెక్రెటరీ రాములు, జాయింట్ సెక్రెటరీ నాయుడు, రాజమోహన్, చారి, మూర్తి, ముఖేష్ ,రమణి, అంజలి, లలిత, పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలంటూ ర్యాలీ



నవతెలంగాణ-ఓయూ

టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జేఏసీ డిమాండ్ చేశాయి. పేపర్ల లీకేజీ కుంభకోణం పై టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడికి ఓయూ జేఏసి, టీఎస్ జాక్, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పేపర్ల లీకేజీ కుంభకోణం పై సిట్ తో కాదు సిట్టింగ్ జడ్జ్‌తో గాని సీబీఐతో గాని విచారణ చేయించాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్స్ జాక్ చైర్మెన్ వేల్పుల సంజయ్, ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతిలు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల గురించి ఎంతో కష్ట పడి చదువుతుంటే ప్రశ్నపత్రాలను అంగట్లో సరుకు లెక్క లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, అందులోని సభ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుని వెంటనే సీబీఐ కి గాని సిట్టింగ్ జడ్జితో గాని విచారణ చేయించాలన్నారు. అప్పుడే నిరుద్యోగులకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. పేపర్ల లీకేజీ కుంభకోణంలో కేసీఆర్, కేటీఆర్, కవిత పాత్ర లేదని నిరూపించుకోవాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు డీబీఎస్ఏ స్టేట్ కో-ఆర్డినేటర్ జంగిలి దర్శన్, కాంపాటి వెంకన్న గౌడ్,పోమాల అంబేద్కర్,శ్రీనివాస్, భాస్కర్, అంజి, సంతోష్, ఈశ్వర్ లాల్,ఆనంద్, యూగేంద్ర ర్,హర్షద్, సందీప్, తగరపు ప్రవీణ్, సత్యం, వికాస్ పాల్గొన్నారు.

'కుల మతోన్మాదంపై సాంస్కృతిక యుద్ధం అనివార్యం'

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రస్తుత పరిస్థితుల్లో నెలకొన్న కుల మతోన్మాదంపై సాంస్కృతిక యుద్ధమే శరణ్యమని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం టీపీఎస్‌కే కార్యదర్శి హిమబిందు అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ప్రపుల్ల మెమోరియల్ ట్రస్టు సహకారంతో సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ దేశంలో ముదురుతున్న పాసింజర్ మతోన్మాదంపై యావత్తు తెలంగాణలోని సాహిత్య సాంస్కృతిక సంస్థలను కలుపుకొని ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మత, కుల రహిత సమాజం నిర్మాణం పై కషి చేస్తామని అన్నారు. టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మే డే సందర్భంగా ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఊరువాడలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్ర సిబ్బందికి చేనేత వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు ప్రపుల్ల మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆత్మీయ నిర్మల, సుజావతి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలి

- పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్



నవతెలంగాణ - అడిక్‌మెట్

రాయితీలు కార్పొరేట్లకు కాకుండా పేదలకు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా పన్నెండు రకాల నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలని పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. ఈ కార్యక్రమ పోస్టర్ ను బుధవారం మార్క్స్ భవన్ లో సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ రేషన్ షాపుల్లో బియ్యం మాత్రం ఇస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పది కేజీలు సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంచినూనె, కందిపప్పు, చింతపండు, పల్లీలు, ఉప్పు, కారం, పసుపు, గోధుమలు, పంచదార, టీ పొడి లాంటి సరుకులు పంపిణీ చేయాలని కోరారు. గ్యాస్ ధరలు విపరీతంగా మోడీ ప్రభుత్వం పెంచిందని, సబ్సిడీ 95 శాతం కోత విధించిందని అన్నారు. ఏప్రిల్ 1 నుండి 15 వరకు గ్రామాల్లో, బస్తీల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు డి. స్వరూప, రాష్ట్ర నాయకులు వరలక్ష్మి, లక్ష్మిభాయి, నాయకులు రవికుమార్, పుష్ప, ఆంజనేయులు, అశోక్ లు పాల్గొన్నారు

దివ్యాంగులకు ఇఫ్తార్

- 15 ఏండ్లుగా ఐఐసీడీ సంస్థ ఔదార్యం..

నవతెలంగాణ - హైదరాబాద్



పవిత్ర రంజాన్ నెల వచ్చిందంటే చాలు ఇఫ్తార్ పార్టీల సందడి అంతా ఇంతా కాదు. మసీదుల్లో, ఫంక్షన్ హాళ్లలో, క్రీడా మైదానాల్లో పెద్ద ఎత్తున ఈ ఇఫ్తార్ విందులు జరుగుతాయి. పొలిటికల్ ఇఫ్తార్ పార్టీల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ ఇఫ్తార్ పార్టీల్లో మాత్రం దివ్యాంగులు మనకు ఎక్కువ కానరారు. అలాంటి వారిని చేరదీసి వారికి ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేస్తే ? సిటీకి చెందిన ఓ సంస్థ వారు ఆ పనే చేస్తున్నారు. దివ్యాంగుల (మూగ, చెవిటి, అంధుల) కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి వారిలో ఆధ్యాత్మిక సంతోషాన్ని నింపి ఆత్మ స్థయిర్యాన్ని కలగజేస్తున్నారు. ఐడియల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఫర్ డిజేబుల్డ్ సంస్థ నగరంలోని బధిరులు, అంధులకోసం స్పెషల్ స్కూల్‌ను నిర్వహిస్తోంది. ఈ సెంటర్లో చదివే పిల్లలకు స్కూల్ చదువులు చెప్పి, కంప్యూటర్ శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఏటా నగరంలో ఉన్న దివ్యాంగుల(మూగ, చెవిటి, అంధుల)కు ఇఫ్తార్ సమావేశం ఏర్పాటు చేస్తున్నది. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపన్యాసం ద్వారా వారిలో అంగవైకల్యాన్ని ఎలా జయించాలో స్ఫూర్తినింపుతుంది. అంగవైకల్యాన్ని జయించిన వారి విజయగాథలు చెప్పి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపుతుంది. సుమారు 300మంది దివ్యాంగులు ఈ ఇఫ్తార్‌కు హాజర వుతారు. ఈ విందుకు గతంలో సినీ కమెడియన్ ఆలీ, సుమన్, పోలీసు ఉన్నతాధికారులు హాజరై సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు ఎంతగానో మెచ్చుకున్నారు.



ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దివ్యాంగులకోసం ఇఫ్తార్ ఏర్పాటు చేశామని ఐఐసీడీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్ రహమాన్ తెలిపారు. శనివారం ఈడెన్ గార్డెన్ లో జరిగే ఈ ఇఫ్తార్‌లో బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్, జమా అతె ఇస్లామీ హింద్ స్టేట్ ప్రెసిడెంట్ మౌలానా హామిద్ ముహమ్మద్ ఖాన్, ఐఐసీడీ ప్రెసిడెంట్ హాఫిజ్ రషాదుద్దీన్ పాల్గొంటారని చెప్పారు. రంజాన్ ప్రేమ సందేశాన్ని ప్రతీ ఒక్కరికీ పంచాలన్న ఉద్దేశంతోనే తాము ఈ ఇఫ్తార్ పార్టీని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా దివ్యాంగులు ఈ ఇఫ్తార్‌కు హాజరవడం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.



జనచైతన్య యాత్ర ముగింపు సభ







నవతెలంగాణ 9
కుత్బుల్లాపూర్
గురువారం 30 మార్చి 2023

రాములగుట్టలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని రాములగుట్టలో సీతారామచంద్ర స్వామి కల్యాణ వసంతోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం ప్రాత్న కాల అర్చనలు, వేద పారాయణం, మాన్యుసూక్త శ్రీ సూక్త, పురుష సూక్త, రుద్రసూక్త పూర్ణాహుతి, గణపతి పూజ, ప్రసాద వితరణ సాయంత్ర భజనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం ఆంజనేయులు, వార్డు సభ్యులు తోట పరమేష్, అప్పాల రామరాజు, వీరేశం గుప్తా, సింగం పవన్ కుమార్, మేర శ్రీశైలం, బండి జగన్నాథం, చెలం సత్తయ్య, హీరాలాల్, మంద స్వామి, కావలి శ్రీనివాస్, మంద రవి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



నీటిని వృదా చేయకుండ పొదుపుగా వాడుకోవాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నెంబర్ 1లో గల గవర్నమెంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన జలసంరక్షణ (నీటి పొదుపు) అవగాహన సదస్సులో ఆయన నీటి పొదుపు పైన అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. పిల్లల్లో చైతన్యం కలిగిస్తే కుటుంబం మొత్తంలో గొప్ప మార్పు సాధ్యమన్నారు. నీటిని పొదుపు చేయడం ద్వారా రానున్న తరానికి నీటి కొరత లేకుండా చేస్తుందన్నారు. నీటి వనరులను సంరక్షించడం మన బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం శంషేర్, మేనేజర్ కుమారి వైష్ణవి, స్కూల్ హెడ్ మాస్టర్ మమత, శ్రీకాంత్, దినేష్, శారద, తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట సొసైటీ రాష్ట్రానికే ఆదర్శం

- రైతు సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- శామీర్‌పేట సొసైటీ నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-శామీర్‌పేట

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట్ మండల కేంద్రంలో వ్యవసాయదారుల సేవా సహకార సంఘం నూతన భవనం, రూ.78లక్షలతో నిర్మాణం చేపట్టిన గోదాంను బుధవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం శామీర్‌పేట సొసైటీ 39వ సర్వ సభ్య సమావేశం సందర్భంగా సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న సొసైటీని లాభాల్లోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ మధుకర్ రెడ్డిని అభినందించారు. సొసైటీలో రైతులకు



మెరుగైన సేవలు అందించాలని రూ.3వేలు ఉన్న అంత్యక్రియల ఆర్థిక సహాయాన్ని రూ.6వేలకు పెంచాలని ఆదేశించారు. నేడు ప్రారంభించిన సొసైటీ కార్యాలయం పాలకవర్గం రాష్ట్రంలోనే మోడల్‌గా ఉందనీ, ఇది జిల్లాకే పెద్ద గర్వంగా ఉందన్నారు. రైతులకు ఏ కష్టం, నష్టం కలిగినా వెన్నంటి ఉంటానని భరోసానిచ్చారు. అతి త్వరలో ఈ ప్రాంత రైతులను కాళేశ్వరం తన స్వంత డబ్బులతో తీసుకువెళ్తాననీ, ప్రణాళికను సిద్ధం చేయాలని మధుకర్ రెడ్డి ని ఆదేశించారు. అభివృద్ధి చేయాలనే తపన, మనస్సు ఉంటే ఎంతైనా చేయవచ్చు అనీ, అందుకు ఈ సొసైటే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపుర్ రాజు, ఎమ్మెల్సీ వాణిదేవి, జిల్లాపరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, రవి కుమార్, డిసిసిపి చైర్మన్ మనోహర్ రెడ్డి., పీఎసీ చైర్మన్ మధుకర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, జెడ్పీటీసీ అనిత, ఎంపీపీ ఎల్లుబాయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు సాయి, నాగరాజు, సర్పంచులు బాలమని, మోహన్ రెడ్డి, సింగం ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, చాంద్ పాషా, విష్ణు గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానందకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో " ప్రగతి యాత్ర " లో భాగంగా 34వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రెడ్డి నగర్ (శివాలయం)లో రూ.12 లక్షలతో భూగర్భ డ్రయినేజీ, రూ.16 లక్షలతో సీసీ రోడ్లు, రూ 12 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులను పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న మరో పార్క్ అభివృద్ధి, ట్రాన్స్‌ఫార్మర్ బదిలీ, మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఎం.ఎస్. రెడ్డి నగర్ ఫేస్ -2 లో భూగర్భ డ్రైనేజ్ పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్‌లో రోడ్లు, పారిశుధ్య నివారణ, కుక్కల బెడద, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఎం.ఎస్.రెడ్డి నగర్ ఫేస్-1 లో రూ.3.30 కోట్లతో దాదాపు అన్ని పనులు పూర్తి చేసినందుకుఎమ్మెల్యేకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన రూ.10 లక్షలతో కమిటీ హాల్, రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ని కోరారు. నూతన వెల్ఫేర్ అసోసియేషన్ లెటర్ ప్యాడ్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. అధ్యక్షులుగా కాలనీవాసులు ఎమ్మెల్యేని ఎన్నుకున్నారు. ఎం ఎస్ రెడ్డి నగర్ వెస్ట్ లో రూ.15 లక్షలతో భూగర్భ డ్రైనేజీ, రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, రూ.12 లక్షలతో మంచినీటి పైప్ లైన్ పనులు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఆయా కాలనీలలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలిచ్చి త్వరలోనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సంపత్ గౌడ్, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు సుధాకర్ గౌడ్, ఇందిరా రెడ్డి, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, నదీం రాయ్, నాగేష్ రెడ్డి విజయ్ హరీష్, శంకర్, భరత్, మోహన్ రావు, సంజీవరావు, శివరాం రెడ్డి, చంద్రారెడ్డి, రఘు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపునకు విశేష స్పందన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ లో గల నెహ్రూ నగర్ లో ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆస్టర్ ప్రైమ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 200 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నట్లు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పున్నారెడ్డి తెలిపారు.ప్రత్యేక స్పెషలిస్టులు పిల్లలకు, పెద్దలకు కంటి పరీక్షలు, గుండెకు సంబంధించిన ఈసీజీ, కీళ్ల నొప్పులకు, జ్వరం, బీపీ, షుగర్ వివిధ రకాల టెస్టులు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలు ఎక్కడైతే ఉంటారో వారికి నిత్యం అందుబాటులో నిత్యం అందుబాటులో ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ తెలియజేశారు.పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఉన్న తృప్తి దేనిలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నంబర్ దండే రాజు, హియరింగ్ సొల్యూషన్స్ డాక్టర్ క్యాథలిక్, నెహ్రూ నగర్ ప్రెసిడెంట్ ప్రశాంత, సాధన హై స్కూల్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ నాగేష్ రాజు పాల్గొన్నారు.

జాబ్ మేళాపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో ఏప్రిల్ 2వ తేదీన కూకట్‌పల్లి ట్రక్ పార్క్ వద్ద జరగనున్న జాబ్ మేళాకుపై కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం యువజన విభాగం, సోషల్ మీడియా విభాగాల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ జాబ్ మేళాకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాలంటీర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ వేడిమి ఉండటం వల్ల మంచినీరు ఏర్పాట్లు, అంబులెన్స్‌లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది కలక్కుండా సూచీ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 100కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మందడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రథమ మహాసభలను హెచ్ఎంటీ శాతావాహననగర్‌లోని ఎఆర్కె చౌదరిన గర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చ రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వి.చెన్న కేశవులు, ప్రధాన కార్యదర్శి పి.నారాయణ రెడ్డి, కోశాధికారిగా ఎ.భగవంత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కె.శంకర్ రావు, కె.వైకుంఠరావు, బి.రామారావు, టీ.వీరన్న, లక్ష్మీ నరసయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

'బలగం' మూవీ పాత్రధారులకు ఎమ్మెల్యే సత్కారం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



బలగం సినిమాలో కొమరయ్య పాత్ర పోషించిన సుధాకర్ రెడ్డిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో సన్మానించి ఆర్థిక సహాయం అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సర్పంచ్ పాత్ర పోషించిన లక్ష్మణ్‌ని కూడా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలపై ఎంతో అద్భుతంగా చిత్రీకరించిన ఈ సినిమా ఇంత ప్రజాదారణ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరూ కలిసిమెలిసి ఉంటేనే ఈ సమాజం బాగుంటుందన్న గొప్ప సందేశంతో దర్శకుడు వేణు ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారన్నారు. తెలంగాణ పల్లెల్లో జీవన విధానాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన బలగం సినిమా టీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ ప్రాంతంలో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రోడ్డు నెంబర్ 9, 10 వీధుల్లో కమ్యూనిటీ వాల్ వెనుక ప్రాంతంలో చిన్న సామర్థ్యం గల పైపులైన్ ఉండడం వల్ల మంచినీరు రాక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని జల మండలి జీఎం. శ్రీధర్ రెడ్డిని ఆయన ఫోన్‌లో ఆదేశించారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ పూజితకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తంగ లక్ష్మారెడ్డి, మదర్ తెరిసా వికలాంగుల సంఘం అధ్యక్షులు బీసు వెంకటేష్ గౌడ్ తో పాటు స్థానిక మహిళలు బుధవారం ఐడిపిఎల్‌లోని జలమండలి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సమస్య త్వరలోనే పరిష్కారం చేస్తానని ఆమె హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గడ్డం రమేష్, మహేశ్వరి, అనురాధ, చెన్నమ్మ, కవిత, సుశీల, విజయ, ప్రభాకర్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి సినీ ప్లానెట్‌లో 'బలగం' సినిమా వీక్షణ



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా, కుటుంబ బంధాలను తెలియజేస్తూ తీసిన బలగం సినిమాను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కొంపల్లిలోని సినీ ప్లానెట్ లో వీక్షించారు. టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు గుడాల భాస్కర్, బలగం సినిమా కొమురయ్య పాత్ర దారి సుధాకర్ రెడ్డి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, దుండిగల్ వైస్ చైర్మన్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, నిజాంపేట్ కార్పొరేటర్లు, కొంపల్లి చైర్మన్, కౌన్సిలర్లు, దుండిగల్ కౌన్సిలర్లు, పార్టీ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బాటసారుల దాహార్తి తీర్చడం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని రంగారెడ్డి నగర డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలో ఐడీపీఎల్ చౌరస్తా బస్టాప్ ప్రాంగణం వద్ద వారి సహకారంతో ఏర్పాటు చేసిన "ఉచిత చల్ల నీటి కేంద్రాన్ని" ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న వేసవి తాపానికి పాదాచారుల, వాహనదారుల దాహార్తి తీర్చడం కోసం దాతలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాలనీవాసుల సహకారంతో అభివృద్ధి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాలనీవాసుల సహాయ సహకారాలతో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తున్నానని ఆదర్శ నగర్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఆదర్శనగర్ కో-ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయనతోపాటు డైరెక్టర్లు, సంక్షేమ సంఘం సభ్యులు హాజరై కాలనీ వాసులకు గతేడాది నుంచి చేసిన అభివృద్ధి పనులు, పలు సమస్యల పరిష్కార వివరాలు వివరించారు. ఇప్పటివరకు సుమారుగా రు.78 లక్షల వరకు బ్యాంకులో నగదు జమ చేసి ఉన్నాయని స్పష్టం చేశారు. భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు, యువత కోసం జిమ్, మంచినీటి పైప్ లైన్, ఆడిటోరియంతోపాటు ఇతరత్రా పెండింగ్ పనులు దశలవారీగా పార్టీలకతీతంగా అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్ సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ఆదర్శనగర్ ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఏ సమస్య ఉన్న సొసైటీ కార్యాలయంలో సభ్యులను కలవాలని తెలిపారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసుల ప్రోత్సాహమే తమకు రెట్టింపు ఉత్సాహం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ఎం.దుర్గ, కార్యదర్శి వి.అంజనేయులు, కోశాధికారి కె.నాగభూషణం, డైరెక్టర్లు నాగదేశి రవికుమార్, పివిఎల్.నాంచారమ్మ, ఎస్.చంద్రశేఖర్, సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోటేశ్వరరావు, నారాయణ పాల్గొన్నారు.

శ్రీరామ నవమికి రావాలని ఆహ్వానం

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ రామనవమి సందర్భంగా తమ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించిన కార్పొరేటర్లు. ఈ కార్యక్రమంలో ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, విజయ లక్ష్మి సుబ్బారావు, కొలన్ వీరేందర్ రెడ్డి, రాజీవ్ గృహకల్ప శ్రీ రామనవమి ఉత్సవ కమిటీ సభ్యులు, కేఆర్ సిఆర్ హరితవనం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, హరితవనం కాలనీ వాసులు, శ్రీ హెూమ్స్ కాలనీ వాసులు, నందనవనం కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల ఆవశ్యకత, నీటి ప్రాధాన్యతపై అవగాహన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రపంచ నీటి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బుధవారం సూరారం కాలనీలో ఇంకుడు గుంతల ఆవశ్యకత, నీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి పాల్గొని నీటి ఆవశ్యకత గురించి, జలమండలి అధికారులతో కలిసి అందరికీ వివరించారు. స్కూల్ పిల్లలతో, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో ప్రమాణం చేయించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సృష్టిలో సకల జీవులకు నీరే అత్యంత ప్రధానమైనదన్నారు. నీటి వృథాను నివారించి పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. జలం లేనిదే మనుగడ లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. వర్షపు నీటిని నిల్ల చేసే విధంగా ఇంకుడు గుంతలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా ఇంకుడు గుంతలు నిర్మాణం చేస్తేనే నిర్మాణ అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా అధ్యక్షురాలు మంగ, 130 డివిజన్ యూత్ అధ్యక్షులు జాంగీర్, రాజీవ్ గృహకల్ప అధ్యక్షులు శివ గౌడ్, వరలక్ష్మి, అమత, విజయ్, తరసింగ్, ప్రధానోపాధ్యాయులు జావీద్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫతేనగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి పరుస్తాం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌ను దశలవారీగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే కార్పొరేటర్ సతీష్ గౌడ్‌తో కలిసి బుధవారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రధానంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ హెచ్‌బిజీ వద్ద, హెచ్‌పి రోడ్డు, ఫిష్ మార్కెట్ లో రూ.కోటీ 96 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బస్తీల అభివృద్ధికి ఎన్ని నిధులైనా వెచ్చిస్తాననీ, అభివృద్ధిలో భాగంగా ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకు వస్తే తక్షణమే అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కూతాడి రాములు, కంచి భిక్షపతి, సోమయ్య, సూర్యనారాయణ, సురేష్ నాయుడు, విజయ్ కుమార్, సాంబ శివా రెడ్డి, రవీందర్, జగదీష్, ఉమవతి గౌడ్, సూర్యకళ, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.





ఉప్పొంగిన ఉత్సాహం

కదిలొచ్చిన ఎర్రదండు

ఇందిరాపార్కు ఎరుపుమయం

- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన
- జనచైతన్య యాత్ర ముగింపు సభ సక్సెస్

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్



ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎర్ర దండు కదంతొక్కింది. జన చైతన్యమై ఉప్పొంగింది. "ఎవ్వడురా అన్నది కమ్యూనిజం ఇక లేదని... ఎవ్వడురా కూసింది ఎర్ర జెండా నేలకొరి గిందని... తూర్పున సూర్యుడు పొడిచి నంత కాలం..మనిషిలో రక్తం ఉన్నంత వరకు.. అజేయం విప్లవం - అజేయం సోషలిజం.. దానిని ఆపడం ఎవడబ్బతరం" అని కమ్యూనిజం గొప్పతనాన్ని చాటిచెప్పిన కవి వాక్కుల్ని నిజం చేస్తూ ధర్నాచౌక్ జన సంద్రమైంది. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన సీపీఐ(ఎం) కార్యకర్తలు అందుకు అను గుణంగా రెడ్‌టీషర్ట్సు, టోపీలు, ఎర్రజెం డాలతో సభాస్థలికి చేరుకున్నారు.

ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్‌కర్నూల్, కరీంగనర్, వన పర్తి వంటి సుదూర ప్రాంతాల నుంచి సద్ది మూటలతో తెల్లవారు జామున్నే చేరు కున్నారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ వ్యతిరేక విధానాలపై రాష్ట్రమంతటా ప్రచారం నిర్వహించిన మూడు జన చైతన్య యాత్ర బృందాలు.. మూడువైపుల నుంచి ర్యాలీగా హైదరాబాద్‌కు చేరుకున్నాయి.

వందలాది బైకులతో ర్యాలీగా సాగిన ఈ యాత్ర ఎంతో స్ఫూర్తిదాయకం. మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా మహిళలు, యువత, విద్యా ర్థులు, కష్టజీవులు భారీగా తరలొచ్చారు.

ఉక్కపోత ఉన్నప్పటికీ కార్యకర్తలు, ప్రజలు సభ ముగిసేదాక కూర్చోవడంతో సీపీఐ(ఎం) క్యాడర్ క్రమశిక్షణను ప్రతి ఒక్కరూ కొనియాడారు. జన చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ సక్సెస్ అయింది.

ఆకట్టుకున్న పీఎన్ఎమ్ కళారూపాలు.. రాకేశ్ మాష్టార్ చిందులు

జనచైతన్య యాత్ర ముగింపు సభలో ప్రజానాట్యమండలి కళారూపాలు సభికుల్ని ఆకట్టుకున్నాయి. బ్రిటీష్ సర్కారు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులను ఉరితీసే సన్నివేశాన్ని ప్రదర్శిస్తూ పాడిన పాట వారి పోరాట స్ఫూర్తిని గుర్తుచేసింది. వారిలోని నిజమైన దేశభక్తిని చాటిచెప్పింది. "ఏ చాయ్‌వాలా.. చాయ్‌వాలా..దేశానికి లూటీవాలా...", "ఇంకా ఏందిర చూసుడు..బంజెయ్‌రా చేతులు పిసుకుడు..." అంటూ పీఎన్ఎమ్ కళాకారులు పాడిన పాటలకు డ్యాన్స్ మాష్టర్ రాకేశ్ మాష్టార్ వేసిన చిందులు సభికుల్ని ఉత్తేజపరిచాయి. పీఎన్ఎమ్ రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ్మ, అధ్యక్షులు ఆనంద్ నేతృత్వంలో కళాకారులు తమ ఆటపాటల్ని ప్రదర్శించారు.

హైదరాబాద్‌లో ముగిసిన జన చైతన్య యాత్రలు
నగరంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీలు

నవతెలంగాణ–తుర్కయాంజల్

బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధా నాలకు వ్యతిరేకంగా, సంక్షేమం మతసా మరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో సీపీఐ(ఎం) ఈ నెల 17 నుంచి చేపట్టిన మూడు జనచైతన్య యాత్రలు బుధవారం హైదరాబాద్‌లో ముగిశాయి. యాత్రలకు పెద్దఎత్తున బైక్ ర్యాలీల స్వాగతంతో హైదరాబాద్‌లోకి ప్రవేశించాయి. ఇందిరాపార్క్ వద్ద జన చైతన్య యాత్ర ముగింపు సభ వద్దకు యాత్రలు చేరుకున్నాయి.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు నేతృత్వంలో సాగిన యాత్ర బుధవారం తుర్కయంజాల్ నుంచి సాగింది. రాగన్నగూడలోని రాజీవ్ గృహకల్పలో పార్టీ జెండాను సుదర్శన్‌రావు ఆవిష్క రించారు. అనంతరం తుర్కయంజాల్ చౌరస్తా వద్ద జరిగిన సభలో వారు మాట్లా డారు. నాగార్జునసాగర్ రహదారిపై వందలాది బైకులతో రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి పాలడుగు భాస్కర్ తదితరులు పాల్గొ న్నారు. అనంతరం యాత్ర అబ్దుల్లాపూర్ మెట్, హయత్‌నగర్, ఎల్బీనగర్, మలక్‌పేట్ మీదుగా కోఠి చేరుకుంది. కోఠి ఉమెన్స్ కళాశాల వద్ద సీపీఐ(ఎం) సౌత్ జిల్లా నాయకులు స్వాగతం పలికారు. ఆ తర్వాత యాత్ర ఇందిరా పార్క్ వద్ద సభాస్థలికి చేరుకుంది.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య నేతృత్వంలో సాగిన మరో జనచైతన్య యాత్ర ఈసీఐఎల్‌లో ప్రారంభమై లాలాపేటకు చేరుకుంది. అక్కడ ఈ యాత్రకు సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

అనంతరం తార్నాక, చిలకలగూడ, ముషీరాబాద్ మీదుగా ఇందిరాపార్క్ వద్దకు చేరుకుంది. జాన్‌వెస్లీ నేతృత్వంలో సాగిన మరో జనచైతన్య యాత్ర చాంద్రాయణగుట్టలో ప్రారంభమై చార్మినార్, అఫ్జల్ గంజ్, గాంధీభవన్ మీదుగా ఇందిరాపార్క్ వద్ద బహిరంగసభకు చేరుకుంది.

విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలా..?



ఆర్.నారాయణమూర్తి

ఆర్.నారాయణమూర్తి నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'యూనివర్సిటీ'. ప్రస్తుతం ఈ సినిమా సెన్సార్ జరుపుకుం టున్న సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, 'మన దేశంలో లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశావహ దృక్ప థంతో ఉన్నారు. ఎంతో కష్టపడి చదువుతూ, డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్ తీసుకుంటున్నారు. పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయంలో ఎగ్జామ్ పేపర్ లీకేజీలు అయిపోతూ ఉంటే, వాళ్ళు కన్న కలలు ఏమైపోవాలి?, ఎన్నికల్లో రిగ్గింగ్ చేసినట్టు ప్రశ్నాపత్రాలు లీకేజీ అవుతుంటే విద్యార్థుల భవిష్యత్ ఏమి కావాలి?, లంభకోణం చెప్పేవాడు కుంభకోణం చేసుకు పోతూ ఉంటే రెక్కలు తెగిన జ్ఞాన పావురాలు గిల గిల లాడి పోతుంటే ఈ విద్య వ్యవస్థకు అర్థం ఎక్కడుంది? ఇలాంటి జరగకుండా నిరుద్యోగులకు న్యాయం చేయాలి. అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలి అని చెప్పేదే ఈ సినిమా.

నవచిత్రం



కిరణ్ అబ్బవరం

వాటికి మించి మీటర్..

మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం 'మీటర్'. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ బుధవారం విడుదలైంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ,"మీటర్' మీరు ఊహించినదాని కంటే మాస్ డబుల్, ట్రిపుల్ ఉంటుంది. పాటలు, టీజర్, ట్రైలర్ చూసిన వారంతా కిరణ్‌కి చాలా పెద్ద సినిమా పడిందని అంటున్నారు. ఎన్ని అంచనాలతో థియేటర్‌లోకి వచ్చినా ఆ అంచనాలని అందు కునేలా ఈ సినిమా ఉంటుంది' అని తెలిపారు. 'దర్శకుడు రమేష్ చాలా అద్భుతంగా తెరకెక్కించారు. నాయిక అతుల్య రవి చక్కగా చేసింది. కిరణ్‌ని ఫస్ట్ టైం ఇంత మాస్ కమర్షియల్ స్టయిలీష్‌గా చూడబోతున్నారు' అని నిర్మాత చెర్రీ అన్నారు. దర్శకుడు రమేష్ కడూరి మాట్లాడుతూ, 'టీజర్, పాటలు, ట్రైలర్ అదిరిపోయాయి. సినిమా ఇంకా అదిరిపోతుంది. ఏప్రిల్ 7 నుంచి అసలైన సమ్మర్ స్టార్ట్ అవుతుంది' ని తెలిపారు.



ఆరతి, సుధాకర్ కోమాకుల

క్లీన్ కామెడీ

హీరో సుధాకర్ కోమాకుల నటించిన హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నారాయణ అండ్ కో'. చిన్న పాపిశెట్టి దర్శకత్వం వహిస్తుండగా, పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్‌లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కోమాకుల కూడా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ను దర్శకుడు శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సుధాకర్ ఈ సినిమాతో తను కోరుకునే స్థాయికి వెళ్తాడని భావిస్తున్నాను. టీజర్ చాలా ఫన్‌గా ఉంది. ఇలాంటి జోనర్ సినిమాలని ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఓ రెండు గంటలు మనల్ని మనం మర్చిపోయి చూసే సినిమాలివి. అలాంటి ఫ్లేవర్, ఎనర్జీ కనిపిస్తుంది. దర్శకుడు చిన్నా చాలా చక్కగా తీశారు. ఈ సినిమా ఘన విజయం సాధించాలి' అని తెలిపారు. సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ,'ఈ సినిమా కోట్లాది మందికి రీచ్ అవుతుంది. ఎందుకంటే క్రైమ్ కామెడీ, మిడిల్ క్లాస్ అనేది క్రేజీ కాంబినేషన్' అని చెప్పారు. 'ఇందులో క్లీన్ కామెడీ ఉంటుంది.

అందరూ గర్వపడేలా న్యూజెర్సీలో శతజయంతి ఉత్సవాలు



అలీ, అల్లు అరవింద్, జయసుధ, చంద్రబోస్ తదితరులు

'ప్రముఖ గాయకుడు ఘంటసాల, మా నాన్నగారు అల్లు రామలింగయ్య, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావుల శతజయంతి ఉత్సవాలను మే 26, 27, 28 తేదీల్లో న్యూజెర్సీలో అంతరూ గర్వపడేలా, ఎంతో ఘనంగా చేయటానికి నాట్స్ (ఉత్తర అమెరికా తెలుగు సమితి) రంగం సిద్ధం చేసింది' అని నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు.

దీని గురించినాట్స్ అధ్యక్షుడు బాపు నూతి మాట్లాడుతూ,'ఈ ఏడాది ఉత్తర అమెరికా తెలుగు సంబురాలలో భాగంగా మన తెలుగు పెద్దల శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవటానికి భారీఎత్తున ప్లాన్ చేశాం. తెలుగు సినిమా పరిశ్రమ నుండి అతిరథ మహారథులు ఎంతో మంది న్యూజెర్సీలో జరిగే వేడుకల్లో పాల్గొంటున్నారు' అని అన్నారు. జయసుధ, సాయికుమార్, అలీ, చంద్రబోస్ తదితరులు సైతం ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఇన్సూరెన్స్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఇన్సూరెన్స్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని అలిండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐఐపీఏ), ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఐసీఆర్‌ఈఏ)లు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ సైఫాబాద్‌లోని జోనల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫ్యామిలీ పెన్షన్ మెరుగుదల నోటిఫికేషన్‌ను తక్షణం విడుదల చేయాలని కోరారు. పెన్షన్‌ను అప్‌డేషన్ చేయాలనీ, నూతన పెన్షన్ పథకాన్ని (ఎన్‌పీఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫ్యామిలీ పెన్షన్‌ను 30 శాతం పెంచుతూ 2019లో కేంద్రం ప్రకటించి, జాతీయ బ్యాంకులు,ఇతర కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో అమలు చేస్తున్నదనీ, కేవలం ఇన్సూరెన్స్ సంస్థల్లోని రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రం వర్తింప చేయట్లేదని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇన్సూరెన్స్ రిటైర్డ్ ఉద్యోగుల ఇతర సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఐపీఏ హైదరాబాద్ జోనల్ సెక్రటరీ పీవీఎస్ఎస్ రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, ఐసీఆర్‌ఈఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ ఆదిష్‌రెడ్డి, గోవింద్ పటాంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ ఎందుకు క్షమాపణలు చెప్పాలి?

- బీజేపీ నాయకులకు వీహెచ్ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాహుల్ గాంధీ ఓబీసీలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు జేపీ నడ్డా, బండి సంజయ్ చేస్తున్న వాదనను కాంగ్రెస్‌పార్టీ మాజీఎంపీ వి.హనుమంతరావు కొట్టిపారేశారు. రాహుల్ గాంధీ ఓబీసీలను కించపరిచారంటూ ఆ నాయకులు చేస్తున్న వాదనపై ఏప్రిల్ ఒకటిన సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పార్లమెంటులో ఆదానీ అక్రమాలపై ప్రశ్నించినందుకు క్షమాపణ చెప్పాలా? అంటూ ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓబీసీలకు గత ప్రభుత్వాలు ఏమి చేశాయి? తొమ్మిదేండ్లుగా బీజేపీ ఏమి చేసిందనే దానిపై సమావేశం చర్చిస్తామని తెలిపారు. కేవలం ఆదానీ అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే బీజేపీ ఓబీసీ అంశాన్ని ఓటుబ్యాంకుగా వాడుకుంటున్నదని విమర్శించారు. సమావేశంలో ఓబీసీ మేధావులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వాయినాడ్ ఎన్నికలకు 30 రోజుల గడువును ఇస్తూ సీఈసి నిర్ణయం తీసుకుందనీ, సీఈసికి ఉన్న ఆలోచన పార్లమెంట్‌లో స్పీకర్ లేదని స్పష్టమైందన్నారు. స్పీకర్ బీజేపీ పార్టీకి తొత్తుగా పని చేస్తున్నారని విమర్శించారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు

శ్రీరామ నవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీతారామ కల్యాణం సందర్భంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో వేడుకల్లో పాల్గొని శ్రీరాముడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు.

ఏప్రిల్ 9 వరకు మహిళా జర్నలిస్టులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

- సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళా జర్నలిస్టులకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో ఏప్రిల్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయంలో మహిళా జర్నలిస్టుల ఆరోగ్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పరీక్షలతో మహిళా జర్నలిస్టులకు ఆర్థిక భారం లేకుండా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించే అవకాశం ఉందని చెప్పారు. సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన మహిళాజర్నలిస్టులతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన మహిళాజర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మాస్టర్ హెల్త్ చెకప్‌ల్లో భాగంగా రక్త పరీక్ష సీబీపీ, బ్లడ్ షుగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, విటమిన్ బీ12, డీ3, ఈసీజీ, ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మియర్ వంటి రోగనిర్ధారణ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. స్క్రీనింగ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, ఐ స్క్రీనింగ్, డెంటల్ పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు చేసి వాటి ఫలితాలను అదే రోజున అందజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ, ఆరోగ్య శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి. అదనపు డైరెక్టర్ ఎల్.ఎల్.ఆర్.కిషోర్ బాబు, జాయింట్ డైరెక్టర్లు కె.వెంకటరమణ, డీ.ఎస్.జగన్, డి.శ్రీనివాస్, ఎం.మధుసూదన్, డిప్యూటీ డైరెక్టర్లు వై.వెంకటేశ్వర్లు, హష్మీ, పాండు రంగారావు, ప్రసాద్ రావు, సి.రాజారెడ్డి, ఎం.యామినీ, ఎ.సత్యనారాయణరెడ్డి, వి.రాధాకిషన్, మల్లయ్య, పి.జైరాం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రధాన పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ ప్రధాన పరీక్షలు బుధవారం ముగిశాయి. ఈనెల 15న ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. వచ్చేనెల నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,82,677 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 4,65,022 మంది కలిపి మొత్తం 9,47,699 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈనెల 24వ తేదీ నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమైంది.

పంటనష్టం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆర్థికసాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. కరీంనగర్, సూర్యాపేట, ఖమ్మం,వరంగల్, మహబూబాబాద్‌తోపాటు ఇతర జిల్లాల కలెక్టర్లతో బుధవారంఈమేరకు బీఆర్‌కేఆర్ భవన్ నుంచి సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవెన్యూ (డీఎం) కార్యదర్శి రాహుల్‌బొజ్జా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు హాజరయ్యారు.

కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 9,79,327 పోస్టులు ఖాళీ

- అత్యధికంగా రైల్వేలో 2,93,943 ఖాళీలు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 2021 మార్చి 1 నాటికి 9,79,327 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. అత్యధికంగా రైల్వేలో 2,93,943 పోస్టులు ఖాళీగా ఉండగా, రక్షణ శాఖలో 2,84,706 పోస్టులు, కేంద్ర హోం శాఖలో 1,43,538 ఖాళీలున్నాయని మంత్రి పేర్కొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

- హాల్‌టికెట్ చూపించాలని మంత్రి సబిత విజ్ఞప్తి
- ఏప్రిల్ 3 నుంచి పది పరీక్షలు
- హాజరు కానున్న 4,94,620 మంది



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి వార్షిక పరీక్షలు వచ్చేనెల మూడో తేదీ నుంచి ప్రారంభమవుతాయని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారి హాల్ టికెట్‌ను చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే సౌకర్యం కల్పించామని వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో బుధవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు లోను కాకుండా సంసిద్ధం కావాలని కోరారు. విద్యార్థులకున్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి, వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత యాజమాన్యాలతోపాటు అధ్యాపకులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు హాజరవుతున్న పదో తరగతి పరీక్షలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,620 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. వారి కోసం 2,652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకమని మంత్రి అన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగే అవకాశమున్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతోపాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, తాగునీరు, ఓఆర్ఎస్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష లు సజావుగా జరిగేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యుత్‌కి ఆటంకం కలగకుండా నిరం తరం ఉండేలా చూడాలని ఆదేశించారు. హాల్ టికెట్లను సంబంధిత పాఠశాలలకు ఇప్పటికే పంపిం చామనీ, విద్యార్థులే స్వయంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశమూ కల్పించామనీ వివరించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి పేపర్లను 11 నుంచి ఆరుకు కుదించామని అన్నారు. సైన్స్ పరీక్ష రోజున భౌతిక శాస్త్రం, జీవశాస్త్రంకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలను విడివిడిగా అంది స్తామన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా వారు చదివిన పాఠశాలలకు సమీపంలోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాల వారీగా ప్రత్యేకంగా పరిశీల కులను నియమిస్తున్నామన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించడంతో పాటు ప్రత్యేక మెనూ అమలు చేశామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా శాఖ సంచాలకు రాలు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై మరో భారం

12 శాతం పెరగనున్న మందుల ధరలు

- ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి




న్యూఢిల్లీ : కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రజలపై ధరల భారం మోపేందుకు మోడీ సర్కారు సిద్ధమవుతున్నది. నిత్యవసర మందులపై ధరలను 12 శాతం పెంచేందుకు తయారైంది. ఏప్రిల్ 1 నుంచి ఈ ధరలు అమల్లోకి రానున్నాయి. ఇదే అత్యధిక వార్షిక ధరల పెరుగుదలగా విశ్లేషకులు తెలిపారు. నిత్యవసర మెడిసిన్లుగా ప్రభుత్వం గుర్తించిన 1000కి పైగా ఫార్ములేషన్లు, 384 మందుల ధరలు ఈ మేరకు పెరగనున్నాయి. ఇందులో గుండె జబ్బులు, బీపీ, చర్మ వ్యాధులు, జ్వరం, ఇన్ఫెక్షన్లు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతో పాటు పెయిన్ కిల్లర్లు, యాంటీ బయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్ వంటివి ఉన్నాయి.

టోకు ధర సూచిక (డబ్ల్యూపీఐ) గతేడాది జనవరి నుంచి ఈ ఏడాది వరకు 12.12 శాతంగా ఉన్నదని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ అధికారులు తెలిపారు.

డబ్ల్యూపీఐపై ఆధారపడే మందుల ధరలు ఉంటాయని తెలిపారు. అయితే, ఈ సంఖ్యపై అధికారికంగా తెలియాల్సి ఉన్నది. మందుల ధరల పెరుగుదలపై ఎప్పుడైనా సమాచారం వెలువడే అవకాశం కనిపిస్తున్నది. మందుల ధరలు 10శాతానికి పైగా పెరగడం ఇది వరుసగా రెండో ఏడాది కావడం గమనార్హం. గతేడాది ఈ పెరుగుదల 11 శాతంగా ఉన్నది.

ఈ పెరుగుదల ప్రభావం పేద, సామాన్య జనంపై తీవ్రంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఆరోగ్య రంగం ఆశించినంత మెరుగ్గా లేదనీ, ఇప్పుడు ఇలా ధరలు పెంచడం సరికాదని అన్నారు. పేద, సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ధరలను నియంత్రించాలని సామాజిక కార్యకర్తలు, ఆరోగ్య నిపుణులు తెలిపారు.

'దిశ' ఎన్‌కౌంటర్ కేసు విచారణ వాయిదా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శంషాబాద్ వద్ద 2019, డిసెంబర్ 6న 'దిశ' కేసు నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనలో పాల్గొన్న పోలీసులపై రెండో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న సుప్రీంకోర్టు కమిషన్ నివేదికను పోలీసులు వ్యతిరేకిస్తూ బుధవారం హైకోర్టులో వాదించారు. పోలీసులపైనే హత్య కేసు పెడితే పోలీసు అధికారి జీవించే హక్కుకు భంగం కలిగినట్టే అవుతుందన్నారు. ఆర్టికల్ 21 కింద నిర్దేశించిన జీవించే హక్కు ప్రమాదంలో ఉన్నప్పుడు పౌరులు హైకోర్టుకు వస్తారని.. కానీ, కమిషన్ నివేదిక ఆధారంగా కేసు నమోదుకు హైకోర్టు ఆదేశిస్తే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం తరపున వాదించేందుకు గడువు కావాలని ఏజీ బీఎస్ ప్రసాద్ కోరడంపై హైకోర్టు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. విచారణను ఏప్రిల్ 12కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీల డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సుమోటోగా స్వప్నలోక్ అగ్నిప్రమాదంపై కేసు

సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో ఈ ఏడాది మార్చి 16న జరిగిన అగ్నిప్రమాద ఘటనను హైకోర్టు ప్రజాహిత వ్యాజ్యంగా స్వీకరించింది. ఈ ఘటనలో ఆరుగురు వ్యక్తులు మృతి చెందారని పత్రికల్లో వచ్చిన వార్తను సుమోటో పిల్‌గా పరిగణించింది. 2011లో స్వప్నలోక్‌లో అగ్నిప్రమాదం జరిగిన తర్వాత కూడా స్వప్నలోక్ నిర్వాహకులు ఫైర్‌సేఫ్టీ మెజర్స్ తీసుకోలేదని, రెండోసారి జరిగిన ప్రమాదంలో ఆరుగురు మరణించారని పత్రికల్లో వచ్చిన వార్తను హైకోర్టు పిల్‌గా స్వీకరించింది.

మార్గదర్శిపై స్టేటస్‌కో

మార్గదర్శిపై ఏపీ పోలీసులు నమోదు చేసిన కేసుల్లో భాగంగా బ్రహ్మయ్య అండ్ కో దాఖలు చేసిన పిటిషన్‌లో హైకోర్టు స్టేటస్‌కో ఆర్డర్ జారీ చేసింది. ఏపీ పోలీసులు తమ సంస్థలో తనిఖీలు చేపట్టడం, ఉద్యోగులను, భాగస్వాములను నిర్బంధించడాన్ని సవాల్ చేస్తూ బ్రహ్మయ్య అండ్ కో., పెద్ది చంద్రమౌళి వేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు బుధవారం రాత్రి 8 గంటలకు విచారణ చేపట్టింది. స్టేటస్‌కో ఉత్తర్వులను న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి జారీ చేశారు. విచారణను 31కి వాయిదా వేశారు.

డ్రగ్స్ నిందితుల నిర్బంధం చెల్లదు

డ్రగ్స్ సరఫరా ఆరోపణల కేసులో గోవాకు చెందిన ఎడ్విన్ నూన్స్ విడుదలకు కింది కోర్టు ఉత్తర్వులు జారీ చేశాక, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఎన్‌డిపిఎస్ చట్టంలోని 37(బి) (2) నిబంధన ప్రకారం క్రింది కోర్టు తగిన ఆదేశాలు ఇచ్చాక వాళ్లను నిర్బంధంలో కొనసాగించడం సరికాదంది. పిటిషనర్లకు రెండు షరతులను విధించింది. సత్ప్రవర్తనకు భరోసాగా పోలీస్ కమిషనర్ పేరిట ఏడాది పాటు రూ. లక్ష డిపాజిట్ చేసి అందజేస్తూ, ఎలాంటి నేరాలకు పాల్పడబోమని హామీ ఇస్తూ రెండు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

వివేకా హత్య కేసు విచారణకు కొత్త సిట్

- డీఐజీ కె.ఆర్ చౌరాస్య నేతృత్వంలో ఐదుగురు సభ్యుల బృందం
- ప్రస్తుత విచారణాధికారి రాంసింగ్ తొలగింపు
- ఏప్రిల్ 30లోగా కుట్ర కోణంపై దర్యాప్తు ముగించండి
- సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వేగవంతం చేసేందుకు సీబీఐ డీఐజీ కె.ఆర్ చౌరాస్య పర్యవేక్షణలో కొత్త సిట్‌ను అత్యున్నత న్యాయస్థానం ఏర్పాటు చేసింది. ఈ కేసు ప్రస్తుత దర్యాప్తు అధికారి రాంసింగ్‌ను తొలగించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎం.ఆర్ షా, జస్టిస్ సి.టి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ దర్యాప్తు వేగంగా సాగటం లేదనీ, విచారణాధికారి (ఐఓ)ని మార్చాలని కోరుతూ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఆదేశాలు ఇచ్చింది. హత్య కేసు విస్తృత కుట్ర కోణాన్ని బయటపెట్టేందుకు ఏప్రిల్ 30లోగా దర్యాప్తును ముగించాలని స్పష్టం చేసింది. ఆరు నెలల్లోగా విచారణ మొదలుకాకపోతే ఈ కేసులో ఏ5 నిందితుడు శివశంకర్ రెడ్డి బెయిల్ కోసం దాఖలు చేసుకోవచ్చని తెలిపింది. సీబీఐ డీఐజీ కె.ఆర్ చౌరాస్య పర్యవేక్షణలో కొత్త సిట్‌లో సభ్యులుగా ఎస్పీ వికాస్ కుమార్, అడిషనల్ ఎస్పీ ముఖేష్ శర్మ, ఇన్‌స్పెక్టర్లు ఎస్.శ్రీమతి, నవీన్ పునియా, సబ్ ఇన్‌స్పెక్టర్ అంకిత్ యాదవ్ ఉన్నారు. అయితే సీబీఐ ప్రస్తుత దర్యాప్తు అధికారి రాంసింగ్‌ను తొలగించింది.

లోక్‌సభలో అటవీ సంరక్షణ సవరణ బిల్లు

- సభ్యుల ఆందోళన నడుమ ప్రవేశపెట్టిన కేంద్రం

న్యూఢిల్లీ : లోక్‌సభలో అటవీ సంరక్షణ సవరణ బిల్లు-2023ను కేంద్రం ప్రవేశపెట్టింది. రాహుల్ గాంధీ అనర్హత వేటును వ్యతిరేకిస్తూ, అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్లతో ప్రతిపక్షాల ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. నల్ల దుస్తుల ధరించి ప్రతిపక్ష నేతలు మోడీ ప్రభుత్వానికి నినాదాల హోరెత్తించారు. దీంతో ఉభయ సభల వాయిదాల పర్వం కొనసాగాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేయడంతో నిమిషాల్లోనే సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. అనంతరం ప్రారంభమైన సభలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అటవీ సంరక్షణ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. సభ ఆర్డర్‌లో లేదనీ, బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ, మొండిగా బిల్లును మూజువాణి ఓటుతో ప్రవేశపెట్టింది. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కాంపిటేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు. జాయింట్ కమిటీ నివేదించిన జీవవైవిధ్య (సవరణ) బిల్లును కూడా మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు. మరోవైపు, రాజ్యసభలో ప్రతిపక్షాల ఆందోళనతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో సభ ప్రారంభమైన వెంటనే మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే పరిస్థితి నెలకొంది. వెంటనే సభను సోమవారానికి వాయిదా వేశారు.

రెండో రోజు కూడా ఈడీ ముందుకు...

- హాజరైన కవిత న్యాయవాది సోమా భరత్

న్యూఢిల్లీ : ఎమ్మెల్సీ కవిత న్యాయవాది సోమా భరత్ బుధవారం కూడా ఈడీ ముందు హాజరయ్యారు. కవిత ఫోన్ల నుంచి ఈడీ అధికారులు సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడీ జాయింట్ డైరెక్టర్ తాజాగా లేఖ రాసిన విషయం విదితమే. తాము కవిత అందించిన మొబైల్ ఫోన్లను తెరిచేందుకు సిద్ధమయ్యామని లేఖలో తెలిపారు. ఫోన్లు ఓపెన్ చేసేటప్పుడు స్వయంగా హాజరుకావడం లేదా తన ప్రతినిధిని పంపాల్సిందిగా లేఖలో పేర్కొన్నారు. కవిత తరపున ఈడీ కార్యాలయానికి బిఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ వరుసగా రెండో రోజు కూడా వెళ్లారు. బుధవారం కూడా ఫోన్లలో సమాచారాన్ని సేకరిస్తుండటంతో భరత్ హాజరయ్యారు. మరోవైపు కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబును మరోసారి ఈడీ అధికారులు విచారణకు పిలిచారు. కొన్ని గంటల పాటు బుచ్చిబాబుపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించింది. ఎమ్మెల్సీ కవిత మొబైల్స్ డేటా, బ్యాంక్ లావాదేవీలు, వ్యాపార లావాదేవీల గురించి ఈడీ ఆరాతీసినట్టు తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో.. ఇద్దరు మృతి

- మరొకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ -పరకాల

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. జిల్లాలోని శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ఆటో ఉదయం 6:45 గంటలకు గ్రామం నుంచి 14 మంది వ్యవసాయ కూలీలతో పరకాల మీదుగా రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి మిర్చి ఏరటానికి రోజూ వెళ్తారు. అలా బుధవారం కూడా వెళ్తున్న క్రమంలో భూపాలపల్లి రోడ్ చలివాగు బ్రిడ్జి సమీపంలో మహారాష్ట్ర, సిరివంచ నుంచి వరంగల్‌కు వెళ్తున్న కారు.. అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న 14 మంది తీవ్ర గాయాలపాలై చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోయారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు వెనువెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ప్రశాంత బాబు.. గాయాలైన వ్యవసాయ కూలీలను తన వాహనం, మరో ప్రయివేటు వాహనంలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని 108 ద్వారా వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించగా కొంగరి చేరాలు (60) దుబాసి కోమల (58) పరిస్థితి విషమించి మృతిచెందారు. తీవ్ర గాయపడిన వారికి పరకాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇందులో చేతులు, కాళ్ళు, నడుము, తలకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న వారి రోదనలతో ఆస్పత్రి మిన్నంటింది. గతంలో సైతం ప్రతిపాక నుంచి మిర్చి ఏరడానికి కూలీలు వాహనం మాందారిపేట మూలమలుపు వద్ద ఢీకొట్టిన సంఘటన మరువకముందే మళ్లీ జరగడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల బంధువులు, ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాల, బాలికల ఇంగ్లీష్ మీడియం జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని మహాత్మా జ్యోతిభాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి మల్లయ్య భట్టు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తిరుపతికి రెండు ప్రత్యేక రైళ్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ నుంచి తిరుపతికి రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే బుధవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి (ట్రైన్ నెంబర్ 07489) కి ఏప్రిల్ 7, 14 తేదీల్లో (శుక్రవారాలు) రాత్రి 8 గంటల 10 నిముషాలకు బయల్దేరి, మరుసటిరోజు ఉదయం 9 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అలాగే తిరుపతి ఉనుంచి సికింద్రాబాద్ (ట్రైన్ నెంబర్ 07490)కి ఏప్రిల్ 9, 16 తేదీల్లో (ఆదివారాలు) అక్కడి నుంచి సాయంత్రం 6.35 గంటలకు బయల్దేరి సోమవారం ఉదయం 6.25కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, యెర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఈ రైళ్లు ఆగుతాయి. ఏపీ టూ టైర్, త్రీ టైర్, స్లీపర్‌తో పాటు జనరల్ సెకండ్‌క్లాస్ కోచ్‌లు ఈ రైళ్లలో ఉంటాయని తెలిపారు.

టోల్ పన్ను పెంచి వసూలు చేయడం న్యాయమా?

ఈ నెల 31న పది నిమిషాల పాటు వాహనాలు నిలిపివేసి నిరసన

దేశంలోని అన్ని రకాల వాహనాలు టోల్ ప్లాజా ద్వారా వెళుతూ టోల్ పన్ను చెల్లిస్తున్న విషయం మనందరికీ తెలిసినదే. రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా కాంట్రాక్టరు రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేస్తున్నట్లు మనము నమ్ముతున్నాము. ఇది నిజమేనా?

వాస్తవంగా రహదారుల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్ పై రూ.5లు, ప్రతి లీటరు డీజిల్ పై రూ.2లు అదనంగా వసూలు చేస్తున్నారు. 2017-18 బడ్జెట్ కాలం నుండి మోడీ ప్రభుత్వం దీన్ని "రోడ్డు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్"గా మార్చేసింది. దీని అర్థం ఏమంటే ఈ మొత్తాన్ని రోడ్డు నిర్మాణానికి, నిర్వహణకు ఉపయోగించాలి. పెట్రోలియం ప్రణాళిక, విశ్లేషణ శాఖ లెక్కల ప్రకారం (పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ) 2021-22 ఆర్థిక సంవత్సరంలో 30849000 మెట్రిక్ టన్నుల పెట్రోలు, 76659000 మెట్రిక్ టన్నుల డీజిల్ అమ్ముడుపోయింది. దానిపై ప్రభుత్వం రోడ్డు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ క్రింద 2,70,000 కోట్ల రూపాయలను వసూలు చేసింది. ఇదే ఆర్థిక సంవత్సరంలోనే సుమారు 1000 టోల్ ప్లాజాల ద్వారా 34,778 కోట్ల రూపాయలను కూడా వసూలు చేసింది. మౌలిక వసతుల అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా తిరిగి టోల్ పన్నును వసూలు చేయడం ఏ విధంగా న్యాయమవుతుంది? పన్ను ఎంత వసూలు చేసింది, ఎంత ఖర్చు చేసింది అనే విషయంలో పారదర్శకత లేదు. చివరకు ప్రభుత్వం టోల్ రేట్ నిర్ణయించే ముందు లేదా దానిని పెంచేముందు నోటీసు ఇచ్చి ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. కానీ అవేమీ చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం చేస్తున్నారు

ఇక రెండో విషయం ఏమంటే టోల్ చార్జీలు నిర్ణయించే ముందు రోడ్లపై ప్రతిరోజు ఎన్ని వాహనాలు తిరుగుతున్నాయి, ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి. అంచనా వేసి టోల్ చార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాల పరిమితి తర్వాత టోల్ పన్ను వసూలను నిలిపివేయాలి. అయితే



ఆశ్చర్యకరమైన విషయమేమంటే చాలా టోల్ ప్లాజాలు వారి నిర్ణీత గడువు కాలం దాటినా ఇంకా టోల్ పన్నును వసూలు చేస్తూనే ఉన్నాయి. అదేవిధంగా ప్రభుత్వం (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా-ఎన్‌హెచ్ఏఐ) టోల్ చార్జీలను ప్రతి సంవత్సరం పెంచుతూనే ఉన్నది. ఎన్‌హెచ్ఏఐ ఇప్పటికే 01.04.2023 నుండి టోల్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది ప్రజలను తప్పుదారి పట్టించి దోపిడీ చేయడమే. భారత ప్రభుత్వము ప్రజలపై ఈ విధంగా దాడి చేస్తున్నప్పుడు మనము మౌనంగా లేదా ప్రతిస్పందించకుండా లేదా ప్రశ్నించకుండా ఉండగలమా?.

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ వాహన యజమానులందరికీ, ప్రజలకు విజ్ఞప్తి చేసేదేమంటే 2023 మార్చి 31వ తేదీన మధ్యాహ్నం 12.00 గంటల నుండి 12.10 గంటల వరకు (పది నిమిషాల పాటు) ఎక్కడి వాహనాలను ఎక్కడికక్కడే నిలిపివేసి నిరసన తెలియజేయాలని పిలుపునిస్తున్నది.

బిబిఆర్. లక్ష్మయ్య (ప్రధాన కార్యదర్శి)
ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్
(ఏఐఆర్ టి డబ్ల్యు ఎఫ్)

బిజినెస్

గూగుల్‌కు ఎన్‌సిఎల్‌ఎటి భారీ షాక్

- రూ.1,137 కోట్ల జరిమానా చెల్లించాల్సిందే
- సిసిఐ కేసులో ఆదేశాలు



న్యూఢిల్లీ : దిగ్గజ సెర్చింజన్ గూగుల్‌కు నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌ఎటి) భారీ షాక్ ఇచ్చింది. ఆండ్రాయిడ్ మొబైల్ డివైజ్ ఎకో సిస్టమ్‌లో తన ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను గూగుల్‌కు గతంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) రూ.1,337 కోట్ల భారీ జరిమానా విధించింది. భారత్‌లో అనైతిక వ్యాపార పద్ధతులను మానుకోవాలని, తన ప్రవర్తనను మార్చుకోవాలని సూచించింది. దీన్ని ఎన్‌సిఎల్‌ఎటిలో గూగుల్ సవాల్ చేసింది. ఈ అంశంలో బుధవారం ఎన్‌సిఎల్‌ఎటి చైర్‌పర్సన్, జస్టిస్ అశోక్ భూషణ్, సభ్యుడు అలోక్ శ్రీవాస్తవతో కూడిన బెంచ్ తీర్పును వెలువరించింది. 30 రోజుల్లోపు సిసిఐ విధించిన జరిమానా రూ.1337.76 కోట్లను డిపాజిట్ చేయాల్సిందేనని బెంచ్ స్పష్టం చేసింది. సిసిఐ ఇచ్చిన ఉత్తర్వులు ఎలాంటి పక్షపాతంతో కూడుకుని లేవని ట్రిబ్యునల్ పేర్కొంది. అలాగే 11 అప్లికేషన్లతో కూడిన గూగుల్ సూట్‌ను ముందే ఇన్‌స్టాల్ చేయాలని ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులను (ఒఇఎం) గూగుల్ కోరడం అన్యాయమేనని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోర్క్‌లను అభివద్ధి చేయడం, పంపిణీ చేయడం నుంచి ఒఇఎం నిషేధించే యాంటీ ఫ్రాగ్మెంటేషన్ అగ్రిమెంట్ షరతులను తప్పుపట్టింది. కాగా.. సిసిఐ జారీ చేసిన నాలుగు కీలక ఆదేశాలను పక్కన పెట్టడం గూగుల్‌కు కొంత ఊరట. సిసిఐ ఆర్డర్‌లోని 617.3, 617.9, 617.10 617.7 పేరాల్లో జారీ చేసిన ఆదేశాలను కోర్టు పక్కన పెట్టింది. జరిమానాను 30 రోజుల్లో చెల్లించాలని గడువు పెట్టింది. ట్రిబ్యునల్ తీర్పునపై గూగుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

రెండు అదాని కంపెనీల్లో పాలనా లోపాలు

- ఫిచ్ రేటింగ్స్ రిపోర్ట్

న్యూఢిల్లీ : అదాని గ్రూపులోని రెండు కంపెనీల్లో పాలనాపరమైన లోపాలు ఉన్నాయని ఫిచ్ రేటింగ్స్ పేర్కొంది. అదాని ట్రాన్స్‌మిషన్, అదాని పోర్ట్స్ అండ్ సెజ్‌ల్లో ఆర్థిక సౌలభ్యానికి ముప్పు పొంచి ఉందని ఒక రిపోర్టులో పేర్కొంది. ఈ కంపెనీల రేటింగ్స్ బిబిబి-లో ఎలాంటి మార్పు చేయలేదని పేర్కొంది. అలాగని.. ఈ రేటింగ్‌ను ఇక్కడే పరిమితం చేయబోమని స్పష్టం చేసింది. ప్రస్తుతం అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ క్రెడిట్ ప్రొఫైల్ బలంగా ఉందని తెలిపింది. అదనపు అప్పులపై పరిమితులు, నిర్దిష్ట నిధుల ప్రవాహ వనరుల వల్లే ఇది సాధ్యమైందని పేర్కొంది. హిండెన్‌బర్గ్ దెబ్బకు ప్రపంచ కుబేరుల లిస్ట్‌లో ఒక దశలో రెండో స్థానంలో ఉన్న ఆయన తర్వాత 35 స్థానం దాటి వెళ్లారు. మరోవైపు ది కెన్ కూడా అదానిపై సంచలన నివేదిక విడుదల చేసింది. షేర్లను తనఖా పెట్టి తీసుకున్న రుణాలను అదానీ గ్రూప్ చెల్లించిందా..? అనేదానిపై అనుమానం వ్యక్తం చేసింది. మార్చి 31 వరకు గడువు ఉంటే అంతకుముందే 2.1 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.17వేల కోట్లు) రుణాలను తిరిగి చెల్లించినట్లు అదానీ గ్రూప్ ఈ నెల ప్రారంభంలో తెలిపింది. దీనిపై కెన్ ఆరోపణలు అదాని గ్రూపునపై మరిన్ని అనుమానాలు రేకెత్తించేలా చేస్తున్నాయి.

రియల్‌మీ నుంచి సి55 బడ్జెట్ ఫోన్

- 64 ఎంపి కెమెరాతో విడుదల




హైదరాబాద్: రియల్‌మి బడ్జెట్ ధరలో సి 55 ఆకర్షణీయమైన స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. రూ.9,999 నుంచి ప్రారంభమయ్యే ఈ ఫోన్‌ను 64 ఎంపి కెమెరాతో అందుబాటులోకి తెచ్చింది. బుధవారం ఈ ఫోన్‌ను హైదరాబాద్‌లో రియల్ మి గ్లోబల్ ప్రొడక్ట్ మేనేజర్ శ్రీ హరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4జిబి, 64జిబి వేరియంట్ ధరను రూ.10,999గా నిర్ణయించామన్నారు. 6జిబి, 64జిబి ధరను రూ.11,999గా, 8జిబి, 128 జిబి ధరను రూ.13,999గా పేర్కొన్నారు. మార్చి 31 వరకు ఆఫర్‌లో రూ.1,000 తక్షణ తగ్గింపును పొందవచ్చన్నారు. తెలంగాణలో ప్రస్తుతం తమకు 15 సర్వీసు సెంటర్లు ఉన్నాయని.. 2023 చివరి నాటికి మరో 12 సెంటర్లను అందుబాటులోకి తేనున్నామన్నారు. దేశంలోని అత్యధిక మంది యువత తమ ఫోన్లను వాడటానికి ఆసక్తి చూపేలా పలు క్యాంపెయిన్‌లు నిర్వహిస్తున్నామన్నారు.

గెలాక్సీ ఎ54, ఎ34 5జి ఆవిష్కరణ



హైదరాబాద్: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా గెలాక్సీ ఎ54, ఎ34 5జి మోడళ్లను విడుదల చేసింది. బుధవారం హైదరాబాద్‌లో వీటిని సామ్‌సంగ్ ఇండియా మొబైల్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ రావు తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్లను సిగ్నేచర్ గెలాక్సీ డిజైన్, నైట్‌గ్రఫీ వంటి కీలక ఫీచర్లతో అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎ54లో 50 ఎంపి కెమెరా, ఎ 34లో 48 ఎంపి ఒఐఎస్ ప్రాథమిక కెమెరాలను అమర్చామన్నారు. ఇవి తక్కువ వెలుతురులోనూ మంచి చిత్రాలను అందిస్తాయన్నారు. ఎ54లో 8జిబి, 128జిబి వేరియంట్ ధరను రూ. 38,999గా. ఎ34 ధరను రూ.30,999గా నిర్ణయించామన్నారు.

నౌరిష్ యులో సమంత పెట్టుబడులు



హైదరాబాద్: సూపర్‌ఫుడ్ బ్రాండ్ స్టార్టప్ నౌరిష్ యులో ప్రము ఖ నటీ సమంత రూత్ ప్రభు పెట్టు బడులు పెట్టారు. ఈ సంస్థలో జెరో ధాకు చెందిన నిఖిల్ కామత్, డార్విన్ బాక్స్ రోహిత్ చెన్నమనేనిలు పెట్టుబడులు పెట్టిన వారిలో ఉన్నారు. ఈ పెట్టుబడులు నౌరిష్ యు యొక్క సీడ్ ఫండింగ్ రౌండ్‌లో భాగంగా వచ్చాయని ఆసంస్థ తెలిపింది. గతంలో ట్రైయంప్ గ్రూప్‌నకు చెందిన వై జనార్ధన రావు, డార్విన్ బాక్స్ కో-ఫౌండర్ రోహిత్ చెన్నమనేని, కిమ్స్ హాస్పిటల్స్ సిఇఒ అభినయ్ బొల్లినేని వంటి వారు దీనిలో పెట్టుబడులు పెట్టారు. "క్వినోవా, చియా సీడ్స్ వంటి సూపర్ ఫుడ్స్‌ను ఇండియాకు తీసుకురావడంలో నౌరిష్ యు వారు పోషించిన పాత్ర, స్థానికంగా వారు ఎదిగిన తీరు, తృణధాన్యాల ఆధారిత క్లీన్ లేబుల్ వీగన్ సూపర్‌ఫుడ్స్ కోసం వారి ప్రొడక్ట్ రోడ్‌మ్యాప్ నన్ను ఎంతో ఆకట్టుకుంది. వ్యాపారం పట్ల వారి వినూత్నమైన, స్థిరమైన విధానంలో భాగం కావడం పట్ల నాకు ఎంతో సంతోషంగా ఉంది." అని సమంత పేర్కొన్నారు.



ఆందోళనలతో అట్టుడుకుతున్న ఫ్రాన్స్ !

పెన్షన్ సంస్కరణలపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం

- దిక్కుతోచని స్థితిలో మాక్రాన్



పారిస్ : పెన్షన్ సంస్కరణలపై ఫ్రాన్స్ అంతటా వరుసగా పదకొండవ రోజున నిరసనలు హోరెత్తాయి.. పదవీ విరమణ వయస్సును 62 నుండి 64కి పెంచుతూ అధ్యక్షుడు మాక్రాన్ ఏకపక్షంగా అమలు చేయబూనుకున్న పింఛను సంస్కరణలను 85 శాతానికిపైగా ఫ్రెంచి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. అప్రతిష్టాకరమైన ఈ సంస్కరణలను వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి. మంగళవారం నాలుగు లక్షలమంది నిరసనల్లో పాల్గొనగా, బుధవారం నాటికొచ్చేసరికి రెట్టింపు సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చారు. మాక్రాన్ ప్రభుత్వం నిర్బంధాన్ని ఎంతగా ప్రయోగించినా లెక్క చేయకుండా జనం పెద్దయెత్తున కదులుతున్నారు. దీంతో కొన్ని చోట్ల ప్రదర్శకులకు, పోలీసుల మధ్య హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. పార్లమెంటు సభ్యుల ఓటింగ్‌తో నిమిత్తం లేకుండా సంస్కరణలను దూకుడుగా తీసుకురావడానికి అధ్యక్షుడు మాక్రాన్ ఈ నెల ప్రారంభంలో తన ప్రత్యేక రాజ్యాంగాధికారాన్ని ఉపయోగించారు. ఈ నిరంకుశ చర్యపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి దిగడంతో పారిస్ వీధుల్లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయింది. రైల్వే ట్రాకులన్నీ ఆందోళన జరుపుతున్న కార్మికులతో కిక్కిరిసిపోయాయి. విధులను బహిష్కరించి, వీధుల్లోకి రావాలనికార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పారిస్, ఇతర ప్రధాన నగరాల్లో జరుగుతున్న ఆందోళనలపై ప్రధానంగా అందరూ దృష్టి కేంద్రీకరిస్తున్నా, దేశవ్యాప్తంగా చిన్న పట్టణాలు, నగరాల్లో ప్రజల ప్రాతినిధ్యం కూడా చాలా ఎక్కువగానే వుంది. లోయిరే రీజియన్‌లోని మోంటార్గిస్‌లో దాదాపు 2వేల మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ నిరసన తెలియచేశారు. మొత్తం జనాభాలో ఐదవ వంతు మంది రోడ్లపైనే వున్నారు. తనకు గుర్తున్నంతవరకు ఇదే అతిపెద్ద నిరసన ప్రదర్శన అని పాట్రిక్ అనే ఆందోళనకారుడు వ్యాఖ్యానించారు.

చర్చలు జరుపుతాం

వచ్చే మూడు వారాల్లో పార్లమెంట్ సభ్యులతోను, కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు జరుపుతామని ప్రధాని ఎలిజబెత్ బార్నె ప్రతిపాదించారు. దీనిపై సిజిటి ప్రధాన కార్యదర్శి ఫిలిప్ మార్టినెజ్ స్పందిస్తూ, సంక్షోభాన్ని పరిష్కరించడానికి ముందుగా సంస్కరణలను రద్దు చేసి, ఆ తర్వాత మధ్యవర్తిని నియమించాలని అన్నారు. ఫ్రెంచ్ పింఛను సంస్కరణల అమలుకు జారీ చేసిన ఉత్తర్వులను పక్కన పెడితేనే చర్చలకు అంగీకరిస్తామని యూనియన్లు తేల్చి చెప్పాయి. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఫాబియెన్ రౌజెల్ మాట్లాడుతూ, కార్మిక సంఘాలతో చర్చలకు తలుపులు తెరిచే వున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సంస్కరణలను నిలుపుచేసి, సంక్షోభం నుండి బయటపడేందుకు ఒక మార్గాన్ని కనుగొనేందుకు కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని ఆయన అధ్యక్షుడు మాక్రాన్‌ను కోరారు.

"కర్రలతో ఫ్రాన్స్‌ను పాలించలేరు. ఇదంతా పిచ్చితనం" అని సెనెటర్, వామపక్ష సంస్థ అన్‌సబ్మిస్సివ్ ఫ్రాన్స్ నేత అయిన జేన్ లక్ మెలెంకన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌ను, ఫ్రెంచి ప్రజలను దెబ్బతీయాలని మాక్రాన్ చూస్తున్నారని, కానీ, మేం ఆయనకు దీటైన జవాబిస్తామని ఆయన అన్నారు.

పోలవరానికి రూ.10 వేల కోట్లు ఇవ్వండి

అమిత్ షాతో ఏపీ సీఎం జగన్ భేటీ



న్యూఢిల్లీ : పోలవరం ప్రాజెక్టును మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహక్‌గా రూ.10 వేల కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం రాత్రి 10:45 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాసంలో ఆయనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన ఈ ఏకాంత భేటీలో రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. అకాల వరదల కారణంగా పోలవరం డయాఫ్రంవాల్ దెబ్బతిందని, డయాఫ్రంవాల్ ప్రాంతంలో చేయాల్సిన మరమ్మతులకు దాదాపు రూ.2,020 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని డిడిఆర్‌ఎంపి అంచనా వేసిందని, ఈ డబ్బును వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఖజానా నుంచి ఖర్చు చేసిన రూ.2,600.74 కోట్లు రెండేళ్లగా పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందని, ఈ మొత్తానికి వెంటనే ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి సరఫరా అంశాన్ని కూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలని, ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారీ నిబంధనలను సడలించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలని, ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) పద్ధతిలో ముంపు బాధితులకు ఈ సహాయం అదిస్తే జాప్యాన్ని నివారించవచ్చని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నిధులను వెంటనే విడుదలయ్యేలా చూడాలని కోరారు. 2021-22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారని, ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరారు. తెలంగాణ డిస్కంల నుంచి ఏపి జెన్‌కోకు, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందని, వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతు బద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. పిఎంజికెఎవై కార్యక్రమం కిందకు రాని రూ.56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇవ్వడంవల్ల దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందని తెలిపారు. ప్రత్యేక హోదా ఇవ్వాలని, మెడికల్ కాలేజీలను మంజూరు చేయాలని కోరారు.

ముగ్గురు ఎల్‌ఈటీ ఉగ్రవాదులపై ఎన్‌ఐఏ చార్జీషీట్

- హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లకు కుట్రపన్నిన కేసులో చర్యలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లకు కుట్రపన్నిన లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులపై ఎన్ఐఏ అధికారులు చార్జీషీట్‌ను దాఖలు చేశారు. 2002లో నాగ్‌పూర్ జాతీయ రహదారి సమీపంలోని మనోహరాబాద్ వద్ద నాలుగు హ్యాండ్ గ్రెనేడ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఆధారంగా చేసుకొని దర్యాప్తును ముందుకు సాగించిన పోలీసు అధికారులు వాటిని అక్కడ పెట్టింది వాజీద్ అనే వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేశారు. తర్వాత ఈ కేసు దర్యాప్తును చేపట్టిన ఎన్ఐఏ అధికారులు మరో ఇద్దరు వాజీద్ అనుచరులు షమీ, మాస్ లను అరెస్టు చేశారు. వీరిని విచారించగా పాకిస్థాన్‌లో ఉన్న ఫరకుల్లా ఘోరీ ద్వారా వీరికి హైదరాబాద్‌లో బాంబులు పేల్చడానికి తగిన డబ్బులు అందాయని తేలింది.

అంతేగాక, ఎల్‌ఈటీకి చెందిన ఫరకూల్లా ఘోరీ ద్వారా ప్రేరేపితులైన ఈ ముగ్గురు ఉగ్రవాదులు దేశంలో విధ్వంస రచనకు కుట్ర పన్నినట్టు తేలింది. అలాగే, 2002లో హైదరాబాద్‌లో జన సమ్మర్ధమైన ప్రాంతాల్లో హ్యాండ్ గ్రెనేడ్లను పేల్చడం ద్వారా భారీ ఎత్తున మత కలహాలకు కుట్ర పన్నినట్టు కూడా తేలింది. ఈ కేసులో విచారణను పూర్తి చేసిన అధికారులు ఈ ముగ్గురు ఉగ్రవాదులపై చార్జీషీటును దాఖలు చేశాం

రాష్ట్రంలో నమోదవుతున్న కేసుల్లో 60 శాతం సైబర్ నేరాలే

- డీజీపీ అంజనీకుమార్



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో నమోదవుతున్న కేసులలో 60 శాతం సైబర్ నేరాలకు సంబంధించినవే ఉంటున్నాయనీ, వీటి తీవ్రత భవిష్యత్తులో మరింతగా పెరిగే ప్రమాదమున్నదని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అన్నారు. సీఐడీ ఆధ్వర్యంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సైబర్ చట్టాలు, నేరాలపై న్యాయాధికారులకు జరుగుతున్న మూడ్రోజుల శిక్షణా శిబిరం ముగింపు సభకు డీజీపీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు వంటి సాంప్రదాయక నేరాలు తగ్గుముఖం పడుతున్నప్పటికీ.. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సైబర్ నేరాలు, చట్టాల పట్ల ప్రజలలో తగిన అవగాహన లేకపోవడం, సైబర్ సెక్యూరిటీ పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం కారణాలుగా ఆయన విశ్లేషించారు. ఈ నేరాలపై సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు సమాజంలోని అన్ని వర్గాలలో చైతన్యాన్ని తీసుకురావాల్సినవసరం ఉన్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు వంద మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు సీఐడీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, చట్టాలపై తగిన అవగాహనను కలిగిస్తూ శిక్షణనివ్వడం జరిగిందని ఆయన చెప్పారు. తాజాగా 33 మంది జూనియర్ సివిల్ జడ్జిలకు ఇందులో శిక్షణనివ్వడం జరిగిందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో దర్యాప్తు అధికారులు, న్యాయాధికారులు సమన్వయంతో పని చేయాల్సినవసరం ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐడీ అదనపు డీజీ మహేశ్ భగవత్‌తో పాటు పలువురు ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

విజయవంతంగా సారెక్స్-2023



కాకినాడ : కాకినాడ సముద్రపు ఒడ్డు నుంచి 20 కిలో మీటర్ల దూరంలో నిర్వహించిన ఇండియన్ కోస్టుగార్డ్-రీజనల్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఎక్సర్‌సైజ్ (సారెక్స్-2023) విజయవంతమైనట్టు కాకినాడ కోస్టుగార్డ్ స్టేషన్ కమాండెంట్ టిఆర్‌కె రావు తెలిపారు. ఇండియన్ కోస్టుగార్డ్-కాకినాడ స్టేషన్ ఆధ్వర్యాన సముద్రంలో విపత్తు స్పందన, నిర్వహణపై బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. చమురు నౌకలో అగ్ని ప్రమాదం సంభవించగా మంటలను అదుపులోకి తెచ్చి నౌక సిబ్బందిని, ప్రయాణికులను రక్షించేందుకు కోస్టుగార్డ్ చూపిన ధైర్యసాహసాలు, శక్తిసామర్థ్యాలకు ఈ మాక్ డ్రిల్ ప్రతిబింబంగా నిలిచింది. సముద్రంలో పడిపోయిన వారిని స్పీడ్ బోట్లతో రక్షించడం, చేతక్ హెలికాప్టర్‌తో గజ ఈతగాళ్లను సముద్రంలోకి దింపడం, ప్రమాదంలో ఉన్న వారిని రక్షించి, మెడికల్ నౌకలోకి చేర్చడం వంటి వాటిని ప్రదర్శించారు. మాక్ డ్రిల్‌లో రిమోట్‌తో పని చేసే లైఫ్ బోట్లు ఆకట్టుకున్నాయి. కమాండెంట్ టిఆర్‌కె.రావు మాట్లాడుతూ భారత తీరప్రాంత గస్తీ దళం ప్రపంచంలో అత్యుత్తమ తీరప్రాంత రక్షణ దళాల్లో ఒకటిగా కొనసాగుతోందన్నారు. సహజ విపత్తులు లేదా ప్రమాదవశాత్తు నౌకల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చూసేందుకు కోస్టుగార్డ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అనుమతించం

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగుల పోరాట కమిటీ నేతలు

- కేంద్ర మంత్రితో సహా వివిధ రాజకీయ పార్టీల నేతలకు వినతి

న్యూఢిల్లీ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అనుమతించబోమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తేతోపాటు వివిధ రాజకీయ పార్టీల నేతలను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు తదితరులు కలిశారు. ఎలమరం కరీం (సిపిఎం), పి.సంతోష్ కుమార్ (సిపిఐ), అధిర్ రంజన్ చౌదరి (కాంగ్రెస్), వి విజయసాయి రెడ్డి, భీశెట్టి సత్యవతి (వైసిపి), కె రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్ (టిడిపి), సందీప్ పాఠక్ (ఆప్), సిఎం రమేష్ (బిజెపి), తిరుమవలయన్ (విసికె)తో పాటు 14 మంది వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు కలిశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే తమ పోరాటనికి సహకరించాలని, మద్దతు ఇవ్వాలని నేతలు ఆయా పార్టీల ఎంపిలను కోరారు. తెలుగు ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకుందని విమర్శించారు. 32 మంది బలిదానంతో, వేలాది మంది రైతులు ఇచ్చిన భూములతో ఈ స్టీల్‌ప్లాంట్ ఏర్పడిందని గుర్తు చేశారు. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు 23 వేల ఎకరాలు ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నరోజు నుండి కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నాయని, రాష్ట్రంలోని అన్ని పార్టీలూ మద్దతు ఇచ్చాయని తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన లావాదేవీలు, లీగల్ సలహాదారులను తాము అనుమతించలేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.5,000 కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టిందని, కానీ డివిడెండ్లు, పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రూ.50 వేల కోట్లకుపైగా ఇచ్చిందని తెలిపారు. దేశంలోని ఈ స్టీల్‌ప్లాంట్‌కే సొంత గనులు కేటాయించడం లేదని, అయినప్పటికీ స్టీల్‌ప్లాంట్ పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ముడి సరుకు మద్దతు ఇవ్వటం లేదని విమర్శించారు. తాము కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే, ఉక్కు శాఖ కార్యదర్శి నాగేంద్రనాథ్ సిన్హాను కలిశామని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేంద్ర మంత్రి, రాజకీయ పార్టీల నేతలను కలిసిన వారిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె అయోధ్య రాము, కెఎస్ఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు, వై మస్తానప్ప, కారు రమణ, విల్లా రామ్మోహన్ కుమార్, జి. గణపతి రెడ్డి, ఎస్ వెంకన్న, కె శ్రీనివాస నాయుడు, డి సువర్ణ రత్నం తదితరులు ఉన్నారు.

